ఓం శ్రీ అరుణగిరి నాథాయ నమః

శ్రీ అరుణగిరి

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి అవతార నిజగాథామృతము

పది అధ్యాయములు



రచయిత

డా॥ వేలుకూరి దైవశిఖామణి (రిటైర్డు ఉపాధ్యాయులు)

భాకరాపేట, చిత్తూరు జిల్లా.

విషయసూచిక

ఓం తత్సత్ ఓమ్.

ఓం నమో పరబ్రహ్మణే నమః

ఓం శ్రీగణేశాయ నమః

దైవస్తుతి

శ్లో : ఓమ్, ఓమ్, ఓఙ్కారరూపం త్ర్యహమితిచరపరంయత్స్వరూపం తురీయం
త్రైగుణ్యాతీతనీలంకలయతి మనసస్తేజ సింధూర మూర్తిమ్
యోగీంద్రాబ్రహ్మరంధ్రే సకల గుణమయం శ్రీ హరేన్ద్రేణ సం, గం, గం, గం, గం,
గణేశం, గజముఖ మభితోవ్యాపకం చింతయంతే ॥

ఓం నమోశ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమః

శ్లో : కనక కుండల మండిత షణ్ముఖం । వనజ రాజ విరాజిత విగ్రహం ।
నిఖల శస్త్ర శరాసనధారిణం । శరవణోద్భవమీసుతం భజే॥
శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణ దృష్ట్యా । కామాది రోగ కలుషీకృత దుష్ట చిత్తం।
సిక్త్వాతుమామవ కళోదధికాంత కాన్త్యా । వల్లీ సనాధ మమదేహి కరావలంబమ్ ॥

ఓం నమో శ్రీ సరస్వతియే నమః

శ్లో : యాకుందేందు తుషారహార ధవళా। యా శుభ్ర వస్త్రావృతా।
యావీణావరదండ మండితకరా! యాశ్వేత పద్మాసనా!
యా బ్రహ్మచ్యుత శంకర ప్రభృతిభి। ర్దేవైస్సదాపూజితా।
సామాంపాతు సరస్వతీ భగవతీ। నిశ్చేష జాడ్యాప హా॥

ఓం శ్రీ శివాయ పరమాత్మనే నమః

శ్లో : చంద్రో ద్భాసిత శేఖరేస్మరహరే గంగాధరే శంకరే
సర్పైర్భూషిత కంఠకర్ణ వివరే నేత్రోత్థ వైశ్వానరే।
దంతి త్వక్కృత సుందరాంబరధరే త్రైలోక్య సారేహరే
మోక్షార్థంకురు చిత్తవృత్తిమఖిలా మన్యైస్తుకిం కర్మభి॥

S. Sesha Sesha Reddy.

ఓం

ఓం శ్రీ అరుణగిరి నాథాయ నమః

శ్రీ అరుణగిరి

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి అవతార నిజగాథామృతము

పది అధ్యాయములు

ముడుపు కుంట్ల



అంకితము శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి పాద పద్మములకు

రచయిత

డా॥ వేలుకూరి దైవశిఖామణి

(రిటైర్డు ఉపాధ్యాయులు)

భాకరాపేట (P.O.) 517194, చిన్నగొట్టిగల్లు మండలం,

చిత్తూరు జిల్లా (ఆ.ప్ర.)

కాపీలకు సంప్రదించగలరు :
డా॥ వేలుకూరి దైవశిఖామణి
(రిటైర్డ్ ఉపాధ్యాయులు)
భాకరాపేట (P.O.) 517194, చిన్నగొట్టిగల్లు మండలం,
చిత్తూరు జిల్లా (ఆ.ప్ర.)
ఫోన్ : (08584) 43081

ఓం

ఓం శ్రీ అరుణగిరి నాథాయ నమః

శ్రీ అరుణగిరి

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి అవతార నిజగాథామృతము

ముడుపు కుంట్ల

చిన్నగొట్టిగల్లు మండలం, చిత్తూరు జిల్లా.



రచయిత, గ్రంథకర్త
డా॥ వేలుకూరి దైవ శిఖామణి-శ్రీమతి సరోజమ్మ

ప్రకాశకులు
డా॥ వేలుకూరి దైవశిఖామణి
(రిటైర్డ్ ఉపాధ్యాయులు)
భాకరాపేట (P.O.) 517194, చిన్నగొట్టిగల్లు మండలం
చిత్తూరు జిల్లా (ఆంధ్ర ప్రదేశ్).

2002వ సంవత్సరము First Edition 2002

ప్రతులు 1000 Copies Published 1000

వెల రూ. Price Rs.

ముద్రణకర్త

శ్రీమతి కుమారి హేమలతామణి

Printed by

Srimathi V.K. Hemlatha Mani

ప్రతులకు :

డా॥ శ్రీ వేలుకూరి దైవశిఖామణి

(రిటైర్డు ఉపాధ్యాయులు)

భాకరాపేట (P.O.),

చిన్నగొట్టిగల్లు మండలం,

చిత్తూరు జిల్లా (A.P.)

Publisher & Author

Dr. Sri Velukuri Daivasikhamani

(Retd. Teacher)

Bhakarapet P.O.

Chinnagottigollu Mandal

Chittoor Dist (A.P.)

ముద్రణ : **Printed : Majestic Printers, Chennai - 14.**

ఓం

ఓం శ్రీ అరుణగిరి నాథాయ నమః

శ్రీ అరుణగిరి

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి అవతార నిజగాథామృతము

ముడుపు కుంట్ల



ముద్రణ కర్త

శ్రీ యం.ఆర్.మణి శ్రీమతి కుమారి హేమలత మణి

శ్రీమతి కుమారి హేమలత మణి

జూనియర్ అసిస్టెంటు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల

పీలేరు, చిత్తూరు జిల్లా (ఆంధ్ర ప్రదేశ్).

ఓం నమో శ్రీ వెంకటేశాయ నమః

శ్లో : శ్రీ శ్రీనివాస కృపాపూర్ణ భక్తిపోషణ దీక్షిత ।
సంసారారణ్యపతితం దయయానేక్షసే కుతః ॥
అజ్ఞానసాగర సముత్తరణే ప్రశస్త । సుజ్ఞానసేతురచనే నిపుణంబు ధేద్యమ్।
లక్ష్మీపతిం శ్రీ యత శ్రీయుత వెంకటేశం । దారిద్ర్య పూర్వదురితాఘనిశా చరఘ్నమ్॥

ఓం నమో పరబ్రహ్మణే నమః

శ్లో : శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే ।
శివస్యహృదయం విష్ణు ర్విష్ణోశ్చహృదయం శివః ॥
మద్భక్తశ్శంకరద్వేషీ మద్వేషీ శంకరప్రియః ।
తావు బౌనరకం యాతోయావచ్చంద్ర దివాకరమ్ ॥

ఓం నమోగురు పరబ్రహ్మణే నమః

శ్లో : గురుర్బ్రహ్మాగురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః ॥
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురువే నమః ॥

ఓం అహింసా పరమో ధర్మః

శ్రుతి : ఓం శన్నో మిత్రః శం వరుణః । శన్నో భరత్వర్యమా।
శన్న ఇంద్రో బృహస్పతిః । శంనో విష్ణురురుక్రమః ॥
నమో బ్రహ్మణే, నమస్తే వాయు । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి ।
త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి । ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి ।
తన్మామవతు తద్వక్తారమవతు । అవతుమాం అవతువక్తారం ॥

ఓం శాంతి శాంతి శాంతి

ఓమ్ తత్ సత్

విన్నపము

భక్తపాతక మహాశయులకు నమః సుమాంజలులు. శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామి నిజగాథామృతమును వ్రాయుటకు ఆ శ్రీ అరుణగిరి స్వామియే నా అంతరంగమున నిలచి నా హృదయమును, ఆత్మను, మనస్సును బావా వేశ పూరిత మొనర్చి నా బాల్యము నుండి చూచినది, విన్నది, కన్నది యదార్థ విషయములనే క్రోడీకరించి నాచే వ్రాయించుకొన్న శ్రీ అరుణగిరి స్వామి పాదసేవా భాగ్యము లభించినందులకు నా జీవితము ధన్యమైనది. ఇట్టి జగద్రక్షకుడైన శ్రీ అరునగిరీశ్వరుని దయతో ఈ ప్రాంతమంతయు గాక రాష్ట్రము దేశమంతయు గల మానవ హృదయముల భక్తి భావముల నింపి ముక్తి బొందునట్లు కాలక్రమమున జరుగగలదు. తదను గుణముగా భక్తాదులును శ్రీ అరుణగిరిస్వామి సేవా భాగ్యముతో జన్మ తరింపజేసి కొందురు గాక.

ఈ గ్రంథములోని తప్పొప్పులను సవరించి శ్రీ స్వామివారి మేలుకొలుపు శ్రీ వారి స్తవములను దయతో వ్రాసి యిచ్చిన దామల్ చేర్వు పదిపుట్ల బైలు నివాసులు శ్రీ యుతులు మధురాంతకం దొరస్వామి, విద్వాన్‌గారికి నా హృదయ పూర్వక నమస్కారములు. అట్లే శ్రీ వారి గ్రంథమును ఆమూలాగ్రము పరిశీలించి తదను గుణముగా శ్రీ స్వామివారి సుప్రభాత సేవను, ప్రార్థన, మంగళాశాసన, ఆముఖములను సహృదయముతో రచించి యిచ్చిన మదన పల్లి వాస్తవ్యులు, రచయితల సంఘ కార్యదర్శులు అయిన శ్రీ కరణంబాల సుబ్రమణ్యం పిళ్ళె బాషా ప్రవీణగారికిని, దామల్ చెరువు నివాసులు చరయితలు, అయిన శ్రీ మధురాంతకం రాజారాంగారు ఈ పురాణమును సంపూర్ణముగ పరిశీలించి ఈ రచనకు ఆముఖప్రాయముగ శ్రీ స్వామివారి సంకీర్తనాన్ని వ్రాసి యిచ్చి యందు పొందుపరచునట్లు చేసిరి. వారికిని నా హృదయ పూర్వక ధన్యవాదములర్పించుకొనుచున్నాను. అట్లే ఈ గ్రంథమును పరిశీలించి పరిచయ వాక్యములు వ్రాయమని కోరగనే సహృదయముతో అంగీకరించి పరిచయ వాక్యముల నందించిన శ్రీ యం.ఆర్.మణి, లెక్చెరరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చిత్తూరు వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఇట్టి మహిమాన్వితమైన గ్రంథమును పఠించినవారును, వినినవారును ఆయురా రోగ్యములతోను, అష్టైశ్వర్యములతోను తులతూగునట్లు ఆ శ్రీ అరుణగిరి నాధుడే

కాపాడును. ఇది నిత్య సత్యము, తత్వము. ఇటులనే నాచే రచింపచేయబడిన శ్రీ చిదంబరం జ్యోతి రామలింగస్వామి మహాద్భుత గాథామృతము, విశ్వసృష్టి రహస్య గీతామృతమును చదివి జీవిత రహస్య గూడార్థములను తెలుసుకొని జన్మతరింప జేసుకొను మార్గమును కనుగొనండి.

రచయిత
డా॥ వేలుకూరి దైవశిఖామణి
భాకరాపేట.

సర్వేజనాసుఖినోభవంతు
సమస్త సన్మంగళానిభవంతు
ఓం శాంతి శాంతి శాంతి

అనుగ్రహము

ఆ దినము ఆడి కృత్తిక 1996వ సంవత్సరము ఆగస్టు నెల 7వ తేది బుధవారము శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి శ్రీవల్లీ, దేవసేన సమేత అభిషేకమున్ను, కళ్యాణ మహోత్సవమును, అన్నదాన సమారాధన జరుగునట్లు ఆలయ ధర్మకర్తగారి ఆహ్వాన పత్రిక అందినది. నేనును మా శ్రీమతియు శ్రీ అరుణగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి పూజాది వేడుకలు దర్శించి తరించుటకు బయలు దేరితిమి, మేము ఆలయ ప్రాంగణము చేరగనే ధర్మకర్త గార్రైన శ్రీ గుమ్మడి క్రిష్ణమూర్తిగారి ధర్మపత్ని శ్రీమతి ప్రభావతమ్మగారు, వారి తల్లిగారు మమ్ములను చూచి ఆదర పూర్వకముగా ఆహ్వానించిరి. వారి ఆహ్వానము మాకెంతో ముదావహమైనది. వారిని ధర్మ కర్తగారి విషయమై ప్రస్తావించగా వారు ఉద్యోగ భాద్యతలతో సతమతమౌతున్నట్లును, సదరు కార్యమునకు తను వచ్చినను, లేకున్నను దైవ కార్యక్రమమును నిర్విఘ్నముగా జరుపవలసినదిగా తెలిపిరని తెలియజేసిరి. నా బాల్య మిత్రులైన శ్రీ తలపోల చెంగల్ రాయప్ప నాయుని వారును, ఆ గ్రామ V.A.O. గార్రైన మా అన్న కుమారుడైన వేలుకూరి జగన్‌మోహన్‌గారును అచటి కార్యక్రమములో నిమగ్నులై యుండిరి. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి జరుగువలసిన అభిషేకోత్సవమున కును, కళ్యాణ మహోత్సవమునకును, అన్నదాన కార్యక్రమమునకును శ్రీమతి ప్రభావతమ్మగారు క్షణము తీరికలేక ఉత్సాహముతో జరుగవలసిన కార్యములను చూచుచుండియు తనపతి అచ్చట లేమిచే పతి రాకకై పలు పర్యాయములు ఆలయ ప్రహరీ ద్వారము వద్దకు వెళ్ళి యెదురు చూచుచుండిన ఆమె యొక్క హృదయ తాపము, పతి భక్తియు అవగతమైనది ఇంతటి ఓర్పు, కార్య దక్షత యున్నందు వలన నేకదా యింతటి మహత్ భాగ్యము వీరికి దక్కినదని తలంచి ఆ శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని మనము నందే ప్రార్థించుచూ ఆలయములోనికి వెళ్ళితిని. మంటపము లోపల యున్న స్వామివారికి కళ్యాణ మంటపము నందు ఉత్తరాభిముఖుడనై కూర్చొని శ్రీ స్వామివారిని మనమున నిల్పి అచట జరుగుచున్న పూజా విధాన కార్యక్రమములను తిలకించు చుంటిని. ఇంతలో నా యందు యెప్పటి నుండియో బాధించుచుండిన విషయము నా మనస్సును కలచివేసెను. ఇది నా స్వగ్రామమై యుండియు, అందరూ నా మిత్రులైయుండియు కూడా నేను ఆలయ నిర్మాణములో పాల్గొనలేక పోయినందుకు విచారించెడివాడను. ఆ అదృష్టము నా మిత్రులు శ్రీ చెంగల్ రాయప్ప నాయుని వారికి, నా అన్నగార్రైన శ్రీ రామచంద్ర పిళ్లె గారికి కలిగినందులకు సంతోషించెడివాడను. ఇట్లు తలపోయుచూ శ్రీ స్వామివారినే నా హృదయమున తలంచుచున్న సమయములో నా కన్నులు అరమోడ్పులైనవి. శరీరముగగుర్పొడిచి తన్మయత్వము చెందినది. శ్రీ స్వామివారు

నా హృదయమందు నిలచిరి. నా ఆత్మ సాక్షాత్కరించి జ్ఞానము శ్రీ స్వామివారి మూల విగ్రహమువైపు మళ్ళినది. శ్రీ వళ్ళీ, దేవసేన సమేతులైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి విశ్వరూపమును, శ్రీ స్వామివారి పై భాగమున శ్రీ విఘ్నేశ్వర స్వామియు, ఆపైన శ్రీ వెంకటేశ్వరస్వామియు అభయ హస్తములతో నన్నాశీర్వదించినట్లు ఆత్మాను భూతిక కలిగి చలించిన వాడనై భక్తితో ఆత్మార్పణము గావించుకొంటిని. అప్పుడే నా యందు శ్రీ వెంకటేశ్వరస్వామియు, శ్రీ విఘ్నేశ్వరస్వామియు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామియు శ్రీ పరమేశ్వర ప్రీతితో ప్రసన్నులైన మరుక్షణమే శ్రీ పద్మావతీ, లక్ష్మీ సమేతముగా శ్రీ వెంకటేశ్వర స్వామియే యిచట శ్రీవళ్ళీ, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి అవతారముగ అవతరించినట్లు నా ఆత్మకు గోచరమైనది. ఇది శ్రీ శివ, కేశవుల యొక్క లీలయేయనియు వారి అభీష్టము మేరకే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి యిచట అవతరించెనని నా మదికి అవగతమైనది. ఇంతలో శ్రీ స్వామివారి అభిషేక పూజలు పూర్తియై మంగళ వాయిద్యములతో మంగళ హారతులిచ్చిరి. శ్రీ స్వామివారిని ఆత్మ ప్రదక్షణ నమస్కారములతో తనివి తీర దర్శించితిని. కళ్యాణ మహోత్సవమును, అన్నదాన కార్యక్రమమును తిలికించి పరవశించితిని. మిత్రులు శ్రీ చెంగల్ రాయప్ప నాయనివారితోను V.A.O. శ్రీ జగన్‌మోహన్ గారితోను యింకనూ అచట గల మిత్రులతోను అచ్చటి విశేషములను కొంతసేపు ముచ్చటించి తిరిగి మా స్వగృహము చేరితిమి. అప్పటి నుండియు శ్రీ స్వామివారి ఆత్మాను భూతియే తలంపునకు వచ్చు చుండెడిది. ఇందుకు కారణమేమై యుండునని తలపోయగా తలపోయగా లీలగా స్థలమహాత్యము, శ్రీ స్వామివారి అవతారము నా మదిలో మెదలసాగెను. అప్పుడు నాకు శ్రీ స్వామివారి అవతార మహిమను వ్రాయుటకు సంకల్పము కలిగినది. అటువంటి సమయమున అంతటి భాషా పరిజ్ఞానము లేకున్నను భగవద్దాదేశాను సారము శ్రీ అరుణగిరి అవతార దేవ దేవుడైన పరమేశ్వర శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారిపై భారమువైచి ఈ దివ్య చరితమును వ్రాయసంకల్పించితిని. పాఠకులు, భక్తులు భాషా శైలిని మన్నించి భావామృతమును గ్రహించి గ్రోలి తరింతురు గాక.

డా|| వేలుకూరి దైవశిఖామణి
భాకరాపేట.

లోకా సమస్తా సుఖినోభవంతు
ఓమ్ తత్ సత్

ఉపోద్ఘాతము

పాఠక మహాశయులకు కృతజ్ఞతాభి వందనములతో తెలియజేయునది. ఆంధ్రావని యందు, చిత్తూరు జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, యగవూరు గ్రామములో ఉలసల వాండ్లపల్లి అను కుగ్రామము కలదు. అందు అందరూ బలిజ కులమునకు చెందిన వారును, ఒక కరుణీక కుటుంబమునకు జెందినవారును, ఒక కాపు కులస్తులు, రెండు చాకలి కుటుంభమునకు చెందిన వారును, కొన్ని హరిజన కుటుంభములును కలసి అన్ని గ్రామముల వారికి మార్గ దర్శికముగా యిప్పటికిని యెప్పచున్నది. అది పూర్వమందు త్రాగునీటికై చాల యిబ్బంది పడెడివారు. ఈ ఊరికి పడమర దిశయందు వడ్డెవాని కుంట అనుచిన్న కుంటయు అందులో చిన్న కోనేరును ఉన్నది. అందు ఆ పూరి ఆడ పడుచులు నీటికై వెళ్ళునపుడు హరిజన స్త్రీలు కాచుకొని యుండి వారితో వెళ్ళి వారు పోయు నీరు తెచ్చుకొనెడివారు. ఈ కోనేటి నీటిని వీరే గాక నగరి, మాదిగ వాడయు కలసి మూడు పల్లెలలోని వారికిని ఆధారముగా యుండెడిది. ఆ మూడు పల్లెలలోని మహిళలతో ఉదయం సాయంకాలం వెల్లి విరిసిన అలంకరణవలె అలరారు చుండెడిది ఆ కోనేరు. నగరిలోని స్త్రీలు మాదిగ వాడ స్త్రీలకు, ఉలసల వాండ్ల పల్లెలోని హరిజన స్త్రీలకు ఆ పూరిలోని ఆడ పడచులు విసుగులేక వారికి కావలసిన నీటిని వారికి పోసెడివారు. ఇటు వంటి సమయములలోనే వారు చేయు చిలిపి అల్లరులు, చిలిపి చేష్టలు యిక యెన్నటికిని కానరావు. ఉదయం కోడికూతలతో లేచి సజ్జలు దంచే శబ్దములతోను, పక్షుల కలకలా రావములతోను, కరణంగారి యింటి యందున్న నెమళ్ళ అరుపులతోను, నాట్యములతోను, బొప్పాయి చెట్లపై రాత్రంతయు నిదురించి అప్పుడే లేచిన పిచ్చుకల కోలాహలములతోను, వీటితో లయించుచున్నట్లు తోచెడి పడచుల యొక్క అరపులతోను ఇండ్ల ముంగిట పచ్చని కళ్ళాపు పై తెల్లని ముగ్గులతో తెల్లవారు సరికి చుట్టూ పచ్చని పొలములతో కనువిందు కన్పించేది. పంట పొలములకు అరకలతో యెడ్లను తోలుకొని యువకులు, నెత్తిన భోజన పాత్రలతో నింపిన తట్టల నుంచుకొని వెంట వెళ్ళే పడతులు కనువిందు చేసెడివారు. వయసు మళ్ళినవారు నీ రెండలో వీధి బండలపై చేరి పిచ్చాపాటి మాట్లాడుకొనేవారు. పొలములకు వెళ్ళినవారు తిరిగి సాయంత్రమునకు గాని గూడు చేరని కష్ట జీవులు. అయినను సాయం సమయము లందును, వెన్నెల రాత్రులందును అందరూ యేకమై జాతి భేదము లేక గుమిగూడి ఆట పాటలతో ఆనందముగా ప్రొద్దుపుచ్చెడివారు. ఆనాటి పల్లె సీమల శోభలు యీనాడు మచ్చునకైనను కానరావు.

ఇంతటి సోయగములతో అలరారు ఆ పల్లె సీమలో యుండు కరుణీగ కుటుంభమునకు చెందినవారు పూజా పునస్కారములతో నియమనిష్టలు గలిగి ఆ

పూరిలోని వారికి అదర్శ ప్రాయులుగా యుండిరి. అదియగుపూరు, దిగవూరు అనె రెండు గ్రామముల యొక్క కరణముగారి కుటుంభము. వీరి పేరు వేలుకూరి వెంకట్రాయ పిళ్ళెగారు. వారి ధర్మ పత్ని శ్రీమతి మునెమ్మగారు. ఈ దంపతులకు శ్రీ విశ్వనాధ పిళ్ళె, శ్రీ రామచంద్ర పిళ్ళె, శ్రీ దైవశిఖామణి పిళ్ళెయను ముఫ్వురు పుత్రులు, చి॥ శకుంతలమ్మ, చి॥ సంపూర్ణమ్మ అను యిరువురు పుత్రికలు ఐదుమంది సంతానము. రెండు గ్రామములందును అందరికి ఆదర్శ పూర్వకముగా తలలో నాలుకయై మెలగుచుండిరి. వారి తరువాత వారి స్థానములో ప్రథమ పుత్రుడు పరమ పదించినందువల్ల రెండవ కుమారుడు శ్రీ రామచంద్ర పిళ్ళె గారు గ్రామధికారియై వారి ధర్మ పత్ని శ్రీమతి సరస్వతమ్మగారి సహచర్యముతో గ్రామ పాలన చేయుచుండిరి. వీరికి జగన్‌మోహన్, నాగరాజి, కోటీశ్వర్ అను పుత్రులు చంద్రకాంత, ఉషారాణి యను పుత్రికలతో ఐదు మంది సంతానము. మూడవ కుమారుడైన శ్రీ దైవ శిఖామణి పిళ్ళె గారైన నేను ఉపాధ్యాయ వృత్తి స్వీకరించి నా ధర్మ పత్నియైన శ్రీమతి సరోజమ్మగారితో వృత్తి రీత్యా భాకరాపేట యందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేయుచు కాలానంతరమున భాకరాపేటలోనే స్థిరపడితిమి. నాకు కుమారి హేమలత, సుధాకర గిరిప్రసాద్ అను యిద్దరు సంతానము. ఆ పాఠశాల అభివృద్ధికై అహర్ని శలుపాటుపడి 1960 సంవత్సరములో ఉన్నత పాఠశాలగా ప్రారంభించినది మొదలు నేను 1992 సంవత్సరము వరకు అనగా పదవీ విరమణ చెందువరకు నా విధ్యుక్త ధర్మమును నెరవేర్చితిని. పదవీ విరమణా నంతరము శ్రీ విఘ్నేశ్వరస్వామి యొక్కయు, శ్రీ వెంకటేశ్వరస్వామి యొక్కయు, శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి యొక్కయు కృపాకటాక్ష వీక్షణములచే కలిగిన ఆత్మ ప్రేరణ చేతను, ఆత్మ ప్రభోధానుసారము శ్రీ శ్రీ శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామివారి యదార్ధ అవతార గాధామృతమును వ్రాయ సంకల్పించితిని. ఇందుకు తగిన శక్తిని ఆ పరబ్రహ్మ స్వరూపుడైన దేవసేనాధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్య స్వామియే నాకు ప్రసాదించుగాక.

ఈ కరుణీక కుటుంభము నియమ నిష్టలకు ఆలవాలమని తెలుపుటకుని దర్శనముగ వీరి వంశ కుటుంభమును గూర్చి కొంత టూకీగా వివరించదలచితిని. ఇందుకు పాఠకులు సహకరించి సహృదయముతో శ్వీకరింతురని తలంచుచున్నాను. "సౌరగాఢ" యను సంస్కృత గ్రంథములోని వాక్యములను బట్టి చూడ వేద వాక్యములను బోలియున్నదని, గనుక ఇది అధర్వణ వేదములో నొక భాగమై యున్నదని యూహింపవలసినదిగా "శ్రీర్కరుణీక పురాణము" తెలియజేయుచున్నది. వంవాను గతముగ పంచ లక్షణములతో కూడి యున్నదే పురాణమనబడు చున్నది. ఈ వంశము పరం పరానుగతముగ పూర్వ ఋషుల శిష్యపరంపరగను, పుత్ర పౌత్ర పారంపర్యముగ

వచ్చుచున్నది. "కరుణీక" పురాణము వారి వంశోత్పత్తిని వివరించు చున్నది. ఈ వంశమునకు మూల పురుషుడు సూర్య భగవానుడని, సూర్యుని కుమారుడు చిత్ర గుప్తుడని, చిత్ర గుప్తుని వంశమే "కరుణీకు" లని సంస్కృత గాథయైన "సౌరగాథ" తెలుపుచున్నది. కరుణీక వంశీయులు సౌరులని (సౌరబ్రహ్మణులు), అధర్వణ వేదములో సూర్య శాఖవారనియు (సూర్యోపాసకులని) అందులో అరువది నాల్గుగోత్రములు, ఆరు సూత్రములు గలవారిని "శీర్కరుణీక" రని సంస్కృతమున వివరించినట్లు "కరుణీక" పురాణము పేర్కొని యున్నది. కరుణీకులు పూర్వతరములవారు "అధర్వణ వేదము" లోని మంత్ర తంత్రములలో ప్రవీణులై యుండి ఉత్తర హింధూ స్థానము నుండి దక్షిణ దేశపు రాజుల చేత ఆహ్వానింపబడి ఈ ప్రాంతములకు వచ్చినటుల "శీర్కరుణీక పురాణము" లో వివరింపబడి యున్నది. గ్రంథముల ద్వారా కరుణీకులు "సౌరమతస్తు" లని తెలియుచున్నది. వీరు యదార్థమునకు "సౌర బ్రాహ్మణులు", శ్రీ ఆది శంకరా చార్యులు ద్వైతము, అద్వైతము, విశిష్టాద్వైతము, శాక్తేయము, గణపత్యము, సౌరమతము అను ఆరు మతములను స్థాపించి అంగీకరించి యున్నారు. ఈ ఆరు మతములలో సౌర మతమువారు (సూర్యోపాసకులు) ఉత్తర దేశము నుండి దక్షిణ దేశమునకు వచ్చినటుల చారిత్రకధారములతో "శీర్కరుణీక హవ్యకవ్యవిధి" యను గ్రంథము వలన తెలియుచున్నది.

శ్రీ మహావిష్ణు నాభికమల సంభవుడైన బ్రహ్మ దూర్వాసుని శాపము వలన సూర్య భగవానునికి నీలా దేవికి చిత్ర గుప్తుడై పుట్టి యముని వద్ద "గణకు" (జీవిత కాల నిర్ణయముల గణించు) డై యుండెను. చిత్ర గుప్తునకు మయ, మను, విశ్వబ్రహ్మల కుమార్తెలు ప్రభా, నీల, కర్ణికలను వారు ముఫ్వురు భార్యలైరి. ప్రభావతికిద్దరు, నీలకు నలువురు, కర్ణికాదేవికి వరుసగా పదునెనిమిది మంది పుత్రులుదయించిరి. ఈ కార్ణికేయుల సంతతి వారే "కరుణీకులు". వీరిలో యన మండ్రుగురు వీర శేఖరయాజుల దౌహితు లెనిమిది మందిని వివాహ మాడిరి. ఈ యెనిమిది మందికి ఒక్కొక్కరికి యెనిమిదిమంది చొప్పున అరువది నాలుగు మంది పుత్రులుదయించిరి. ఉత్తర దేశమున పాంచాల రాజ్యమునకు రాజధాని 'కాపిల్యము' కాపిల్య నగర సమీప చేంబల్ నదీ తీరమున ఓదనాపురాగ్రహారము గలదు. నైమిశారణ్య మునులైన అరువది నాలుగు మంది ఋషులవద్ద కార్ణికాదేవి మనమలు అరువది నాలుగు మంది వేదాధ్యయనము చేసి పై ఓదనా పురాగ్రహారమున నివాసము లేర్పరచుకొనిరి. వారివారి గురువుల పేర్లే వీరికి గోత్రనామములుగా స్థిరపడినవి. వీరుగాక యేబది యారుమంది కణక కుటుంబీకులు కూడ అందు నివసించుచండిరి.

క్రీ.శ. 150 ప్రాంతమున కాంచీనగరాధిపతియైన భోజరాజు అదర్వణ వేద మంత్రోక్తులైన ఈ సౌర బ్రాహ్మణులను రప్పించి దేవతలను, ఋషులను, ప్రత్యక్షముగ చూడవలయునని కోరెను. వారు యిది దక్షిణాయనము, హోమ, యాగాది, కర్మలు జరుపుట యుక్తము కాదనిరి. ఉత్తరాయణమున మీ కోర్కెలు తీర్తుమనిరి. రాజు వినలేదు. రాజాజ్ఞ మీరలేక యజ్ఞ, హోమాదికములచే అథర్వణ వేద మంత్రోచ్చారణలతో విధ్యుక్తముగ క్రతుహోమాదులు వర్థిల్లగ, మంత్రాధిదేవతలు సమాది యోగమున నుండిన దూర్వాస మహర్షిని యజ్ఞ మండపమునకు వచ్చునట్లు ప్రేరేపించిరి. ఆ మహర్షి కోపోద్దీపితుడై వచ్చెను. శ్రీ భోజరాజు తగిన విధమున ఉపచారాది పూజలందించి మహర్షిని దర్శించెను.

కోప మూర్తియైన దుర్వాసులు వేదమంత్ర వేత్తలారా! తగని కాలమున మీరీ క్రతువును జరిపి నా యోగ భంగమునకు కారకులైతిరి. మీకిది మొదలు మంత్ర బలము చెడి దురాచార పరులగుదురు గాక యని శపించెను. సౌర బ్రాహ్మణులు భయమంది మమ్ము క్షమించి శాప నిష్కృతి చేయుడన కృపాళుడై ఇప్పుడు శా.శ.69. క్రీ.శ. 146 కలియుము 3248 జరుగుచున్నది. కలియుగము 5000 సంవత్సరములు గతించిన తరువాత మీకు శాప విమోచమగునని ఆ పైన ఆచారపరులై ఐశ్వర్య సంపన్నులై సుఖింతురని వాక్రుచ్చెను. ఇందుకు నిదర్శనముగ "కరుణీక" వంశమున 5-10-1823 సం॥లో శ్రీ చిదంబరం జ్యోతి రామలింగస్వామి అవతరించి జ్యోతిస్వరూపుడై లోక ప్రసిద్ధిగాంచి యున్నారు. వీరి జీవిత చరిత్రను కూడ దైవ కృపచే నా శక్తికొలది వ్రాయబడి చిత్తూరు కరుణీక సంఘంచే ముద్రింపబడి యున్నది. ఇప్పుడు కలియుగము 5000 సం॥లు జరిగి సుమారు 100 సం॥లకు పైబడుచున్నది. అప్పటి నుండి గణక వంశస్తులైన సౌర బ్రాహ్మణులు క్రమ క్రమముగ అభ్యుదయ స్థితిని తిరిగి పొందుచున్నారు.

ఇట్లు శాపగ్రస్తులైన సౌర బ్రాహ్మణులు ఖిన్నులై ఓ భోజరాజ మహీజా! మీ వలన మాకు యిట్టి కష్టము లేర్పడినవి. జీవ యాత్రకు మాకేదైన సౌకర్యము కలిగించమని విన్నవించుకొనిరి. శ్రీ భోజరాజు వారిలో "కనక రాయర్"ను తన మంత్రిగా నియమించుకొనునె. మిగతా వారికి మాన్యములు, మేరలు, మిర్యాసులు మొదలగు వరుమానములతో జీవించుచు రాజ కార్యములు చూచుకొనుచు మీ వంశ పరంపరగ అనుభవించుకోవలసినదిగా మంత్రి కనక రాయర్ ద్వారా తామ్రశాసనము వ్రాయించి కంచి శ్రీ కామాక్షీశ్వర సన్నిధిలో భద్రపరచి యుంచెను. శాప కాల సమయమున రామేశ్వర యాత్రకు వెళ్ళిన ఐదు గోత్రముల వారికి ఈ శాపము కలుగులేదు. వీరే చిత్ర గుప్తాల యార్చకులై సౌర బ్రాహ్మణులకు గురువులై యున్నారు. ఇట్లు 64 గోత్రముల వారికి 64 గ్రామములు (ఉపగ్రామములు 4837) మాన్యములుగా వదలిరి. వీరు శా.శ. 69 మొదలు

కాంచీపురమున కాపురములు స్థిరపరచుకొని వారి వారికి వదలిన గ్రామ వరుమానములతో గడుపుచుండిరి. అప్పటిలో వీరికి నామము చివర "రాయర్" గా వ్యవహరించుచుండిరి. ఓ దనాపురాగ్రహారములో మిగిలి యున్న 56 కుటుంభముల వారు కూడ కాంచీపురమునకు రాగ భోజరాజు వారికి 48 మందికి 48 గ్రామములనిచ్చి 8 మందికి ఉద్యోగములనిచ్చెను.

క్రీ.శ.458 లో పల్లవ రాజైన త్రిలోచనుని జయించి కావేరి పట్టణము రాజధానిగ పరిపాలించిన కరికాళ చోళుడు రాజకార్యములకై గణకు లెల్లరను రప్పించి కాంచీపురమున విచారణ చేయు సమయమున గణక స్త్రీలు నీటికై యావీధిని బోవుచుండిరి. అది గాంచిన చోళభూపతి వీరే దేశము నుండి వచ్చిన గణిక (వేశ్య) స్త్రీలని ప్రశ్నించెను. అందులకు వీరు గణక స్త్రీలుగాని గణిక స్త్రీలు కాదనిరి. తదుపరి భూపతి మాటలకు వారికి మనోవికల్పము గలిగి నాటి రాత్రి గణకులెల్లరు చేరి చెర్చించి ఇక మనమీ యూరనుండతగదు. వారి వారి యినాం గ్రామములకు పోయి జీవించ వలసినదిగా తీర్మానించుకొని వారికిచ్చిన యినాం గ్రామముల కెళ్ళి కాపురములు స్థిరపరచుకొనిరి.

ఈ విధముగ యినాం గ్రామములకు వెళ్ళినవారిలో బోదాయన సూత్రము, విశ్వా మిత్ర మహర్షి గోత్రోద్భవులైన తిరుమలరాయర్‌కు ఉత్తర మేయూరు గ్రామము యినాంగా యివ్వబడినది. ఇది 64 ఉపగ్రామములతో కూడి యుండెను. ఇందులో వేల్కూరు ఉపగ్రామము ప్రధానముగ నుండి ఇందు కలిజవేరు, గంగాదర నెల్లూరు, మటుకూరు, ముక్కళతూరు, ఆముదాల, పాతపాళెం, తూంగుండ్రం ఉపగ్రామములుగ యివ్వబడినవారికి వారి యింటి పేరు వేల్కూరు వారుగ స్థిరపడినది. ఈ యినాం గ్రామములు బ్రిటిష్‌వారి కాలములో హరించి పోయినట్లుగా తెలియుచున్నది. ఇది "శిర్కరునీక" పురాణము చదివినవారికి విశదము కాగలదు. సౌరమతస్తులైన సౌరబ్రాహ్మణులు గణకులుగా కాలాంతరమున శిర్కరుణీకులుగను కణకరుగను రూపొంది యున్నారు. ఈ శిర్కరుణీక వారిని గూర్చి తమిళరామాయణ, మహాభారతములలో విరివిగా కనందగును.

ఇట్లు వేల్కూరు గ్రామమున యుండిన గణకులు యినాం గ్రామములను కోల్పోయి తిరిగి గ్రామకరణములుగా కొంతమంది నియమితులై జీవించు చుండిరి. అట్లు జీవనోపాదికై విడిపోయినవారిలో మా కుటుంబీకులొకరు చంద్రగిరి తాలూకా పళ్ళివేడు వద్ద గల తెల్ల గుండ్ల పళ్ళెలో గ్రామ కరణముగా నియుక్తులైరి. అట్లు మా పూర్వ కుటుంభము రెండు కుటుంభములై పెద్దింటివారని, చిన్నింటివారని వాడుకలోనికి వచ్చినది. చిన్నింటి కుటుంభములో మా తాతగారైన మార్గ సహాయ పిళ్ళైగారికి

ఆరవ కుమారుడు మా తండ్రి వేల్కూరు వెంకట్రాయ పిళ్ళెగారు మార్గ సహాయ పిళ్ళె తండ్రి పెరుమాళ్ళ పిళ్ళె, వారి తండ్రి సుబ్బరాయపిళ్ళె. వీరు సౌరమతస్తులు, సూర్యోపాసకులైన సౌర బ్రాహ్మణులు, గణకులు గణకు లెల్లరు విఘ్నేశ్వర భక్తులగుట వల్ల వీరు కాలాంతరమున "రాయర్" అను చివరి పదమును వదలి పిళ్ళెయార్, పిళ్ళెయను పేరు చివర చేర్చుకొని యున్నారు. ప్రస్తుతము ఈ "పిళ్ళె" యను దానిని కూడ వదిలి వేయుచున్నారు. అట్లుగాక తిరిగి "రాయర్" అను పదము తిరిగి చివరచేర్చినచో పూర్వ వైభవము రాగలదేమో.

ఇట్లు సౌర బ్రాహ్మణ వంశమునకు చెందిన గణక కులస్తులైన శ్రీ వేల్కూరు వెంకట్రాయ పిళ్ళెగారి కుటుంబము వాయల్పాడు తాలూకా, దిగువూరు, ఎగవూరు రెండు గ్రామములకు కరణముగా నియమితులై నందున తెల్ల గుండ్ల పల్లెను వీడి యగువూరు గ్రామం ఉలసల వాండ్ల పల్లె యందు స్థిరపడెను. ఇట్లు నియమనిష్ఠలకు ఆలవాలమై యున్నటు వంటి పూజ్య దంపతులకు జననమందుట చేతనే ఆ శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి నా చేత తన అవతార నిజగాథామృతమును వ్రాయించుకొన్నారని తోచుచున్నది. "శిరాగత్తవంసెయిదు శీర్పట్టవర్ శిర్క రుణీకర్" అనగా పరిశుద్ధముగా త్రికరణ శుద్ధితో తపస్సు చేసిన ఆచారము గల వారని తాత్పర్యము.

ఓమ్ తత్ సత్

డా॥ వేలుకూరి దైవశిఖామణి
భాకరాపేట.

పరిచయం

ఈ పుస్తక రచయిత శ్రీ వేలూకూరి దైవశిఖామణి పిళ్ళెగారు నాకు సమీప బంధువైన కారణంగా వీరిని నేను గత నలుబది సంవత్సరములుగా బాగా ఎరిగివున్నాను. వీరు నిష్ఠా గరిష్టులు. బహు ముఖ ప్రజ్ఞాశాలి. తన చిన్న తనంలో ఉన్నత విద్యనభ్యసించడానికి వసతి లేకపోవడంతో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. వ్యవసాయ పనులన్ని చేయడంతో పాటు వైవిధ్యాన్ని కోరుకొనేవారు కావడం వల్ల డ్రాయింగ్, పెయింటింగ్ నందు ఆసక్తి కనబరచి, చివరకు ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టరయ్యారు.

వీరికి కుశాగ్రబుద్ధి, విషయ పరిజ్ఞానము ఎక్కువ. పరిశీలనాశక్తి పట్టుదలతో తన యింట వడ్రంగులు పని చేయునపుడు వారి పనిముట్లతో తనే సొంతముగా కొన్ని కొయ్య బొమ్మలు చెక్కడం, మడతకుర్చీలు చేయడం జరిగింది.

వీరు సేవానిరతులు, తను పని చేస్తున్న భాకరాపేట గ్రామానికి చుట్టు ప్రక్కల ఏ దిశలోను ఏడెనిమిది కిలోమీటర్ల లోపు వైద్య సౌకర్యము లేకుండుటచే బాధపడి తన మనస్సును ఈ రంగంపై లగ్నం చేశారు. అతి త్వరలో R.M.P. అయ్యారు. చుట్టు ప్రక్క గ్రామ ప్రజలకు తన వైద్య సేవలందించారు. సుమారు పది హేను సంవత్సరముల పాటు ఈ చుట్టు ప్రక్కల వెనుక బడిన గ్రామ ప్రజలకు ఎనలేని సేవ చేశారు. ఉపాధ్యాయ వృతితోపాటు, వైద్య వృత్తిని చేపట్టడం ధన సంపాదన ధ్యేయంతో కాదు. కాబట్టి ఇరువది సంవత్సరముల క్రితమే తన విద్యార్థులలో ఒకరు MBBS పట్ట భద్రుడై భాకరాపేటలో ప్రాక్టీసు మొదలు పెట్టడంతో తను వైద్య వృత్తిని కొనసాగించడానికి అవకాశమున్నా అత్యవసరం మాత్రం కాదని తలచి వైద్య వృత్తిని స్వచ్ఛందంగా విరమించుకొన్నారు.

వీరు బహుసౌమ్యులు. గ్రామంలో ముఖ్యులలో ఒకరైన కరణంగారి కుమారుడు కావడం, పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దుతారని అప్పట్లో బాగా గౌరవింపబడే ఉపాధ్యాయ వృత్తిలో ఉండటం, వైద్య వసతి లేని చుట్టు ప్రక్కల పలు గ్రామాలలో దూరంగా పోయి ధన వ్యయాన్ని భరించలేని నిరుపేద ప్రజలకు సేవలందించటం - వీటన్నిటి కారణంగా తనకు ఎనలేని ప్రత్యేకత సంపాదించుకొన్నారు. కాని ఇవి వీరిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించినాయే తప్ప అహంకారాన్ని, కోపాన్ని, అధికార దర్పాన్ని దరిజేరనీయలేదు. వీరి నిరాడంబరత, సౌమ్యము, ప్రజల హృదయాన్ని దోచుకొన్నవి. కావుననే వీరు 20 సంవత్సరముల క్రితమే వైద్య వృత్తిని మాని వేసినా ఈనాటికి చుట్టు ప్రక్కల గ్రామస్తులకు వీరిపై అభిమానంతరగ లేదు.

వీరికి చిన్న తనము నుంచి దైవ భక్తి ఎక్కువ ఎన్నో కార్యక్రమాలు నెత్తిన వేసుకొన్నా వీలు దొరకినపుడు తీర్థ స్థలాల నెన్నో వీరు దర్శించారు. విగ్రహారాధనతో సంతృప్తి నొందక ఆ దేవుని ఆస్థలం యొక్క పురాణాలను, మహాత్మ్యాలను విచారించి తెలుసుకొనెడి వారు. దేవుడు సర్వాతర్యామి అయినప్పటికి ఒక దేవాలయానికి ప్రత్యేక ప్రాశస్త్యం రావడానికి ఆ స్థల పురాణము ప్రత్యేక కారణం అనేది వీరి భావన. ఉద్యోగ విరమణ తరువాత వీరి చింతన ఆధ్యాత్మిక విషయాలపై కేంద్రీకృతమవడంలో వింత లేదు.

ఆధ్యాత్మిక తత్వచింతనలో మనసు లగ్నం చేస్తున్న వీరు అనుకోకుండా "శ్రీ అరుణగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి అవతార నిజగాథామృతము వ్రాయడం జరిగింది. ఈ కథా వస్తువుకు సరిపోయే నైజం వీరికున్నది. ఈ ప్రాంతాన్ని, ఈ చుట్టు ప్రక్కల ప్రజల మనః ప్రవృత్తులను, వారి ఈతి బాధలను, వారి బీదరికాన్ని, ధార్మిక గుణాలను, వారి సాంఘిక కట్టుబాట్లను, సమైక్య సంఘ జీవనాన్ని గత 50 సంవత్సరములుగా పరిశీలించి, క్షుణ్ణంగా ఎరిగి వున్నారు. కాబట్టి ఈ స్థల పురాణాన్ని వ్రాయడానికి వీరికన్నా అన్ని విధాల అర్హులైనవారు ఇంకొకరు లేరని నేను బావిస్తున్నాను.

సాధారణంగా ఒక పుణ్యస్థలం ప్రసిద్ధికెక్కిన ఎంతో కాలం తరువాత, ఆ స్థలం యొక్క పురాణాన్ని వ్రాయడానికి యత్నం జరుగుతుంది. అటువంటప్పుడు కొన్ని వాస్తవాలు కను మరుగై కల్పనకు ఆస్కారముంటుంది. కాని శ్రీ వేలుకూరి దైవశిఖామణి పిళ్ళెగారు తన చిన్న తనం నుంచి ఈ స్థలాన్ని బాగా ఎరిగి వున్నందున, తన తండ్రిగారు గ్రామ కరణంకావడం వల్ల తన బాల్యం నుంచి ఆ స్థలంలో గుడికట్టడానికి తన యింట జరగే చర్చలు వినడం వల్ల వారు వాస్తవాలను మాత్రమే మనకు అందించారు. భవిష్యత్తులో వంద, రెండు వందల సంవత్సరాలలో ఈ గుడి తిరుమల శ్రీ వెంకటేవ్వరాలయం లాగ పేరు ప్రక్యాతులు సంపాదించుకొన్న నాడు (అలా ఈ డుగికి పేరు ప్రక్యాతులు రావాలని ఈ రచయిత ఆకాంక్ష) ఈ గుడి ప్రారంభాన్ని గురించి క్రొత్తగా పరిశోధనలు చేసి, వాస్తవ, అభూత కల్పినల సమ్మేళన జరగకుండా ఈనాడు వీరందిస్తున్న పుస్తకం విలువ అనన్యమై తీరు తుందనటం అతిశయోక్తి కాదు.

ఈ పుస్తకాన్ని పది బాగాలుగా విభజించడం, ప్రతిభాగానికి ఒక పేరివ్వడం వల్ల కొన్ని విషయాలను కొన్ని కొన్ని భాగాలలో మరల వివరించడం తప్పని సరయ్యింది. ఈ చర్విత చర్వణం అనేది ఒక్కొక్క భాగాన్ని ప్రత్యేకించి చదువదలచిన వారి సౌలభ్యం కోసమే చేయబడిందని పాఠకులు గమనించాలి.

ఈ పుస్తక రచన స్తల పురాణ మహాత్మ్యము, ఆలయ నిర్మాణము పూజా విదానాల వివరణలతో ఆగిపోలేదు. ఆధ్యాత్మిక, తత్వ శాస్త్ర విషయ చర్చతో పాటు ప్రజలకు

జీవన సాఫల్యాన్ని, ముక్తి మార్గాన్ని గూర్చి శ్రీ కృష్ణ పరమాత్ముని బోదన సారాంశాన్ని, వివిధ ఋషి పుంగవుల బోధనామృతాలను, పామరులకు కూడ అర్థమయ్యే సులభ శైలిలో వ్రాయడం ఈ పుస్తక రచనలోని ప్రత్యేకత.

ఈ పుస్తక రచనలో ఛాందసవాదం కాక, అధునిక, సాంఘిక సమానత్వ ధోరణి ప్రస్ఫుటంగా కనుపిస్తున్నది. అనుమల బండపై గుడిని నిర్వహించాలనే ఆరాటాన్ని మొదట ప్రస్ఫుటం చేసినవారు కరణం శ్రీ వెంకట్రాయ పిళ్లెగారు గ్రామ పెద్దలు చర్చల తరువాత ఈ గురుతర బాధ్యతను చాకలియైన శ్రీ వెంకట మునిపై పెట్టారు. కొంత కాలం అతనే ఈ గుడిని నిర్వహించాడని రచయిత రెండవ భాగంలో స్పష్టం చేశారు. ఈ నిర్మాణ కార్యక్రమంలో ఏ ఒక్కరి పాత్రను అతిశయోక్తితో వర్ణించడం కాని ఒకరి ప్రధాన్యతను తక్కువ చేయడం కాని జరుగలేదు. ధనిక, పేద అనే తారతమ్యమునకుగాని, అగ్ర వర్ణాలు, తక్కువ జాతి అనే సంకుచిత భావాలకు గాని రచయిత ఆస్కారమివ్వకుండా వ్రాయడం జరిగింది. దైవం దృష్టిలో అన్ని కులాలు సమానమే, దైవ కార్యానికి, దైవ పూజకు, ఆర్థిక, కుల, మత భేదాలు లేవు అనే సాంఘిక సమానత్వాన్ని పాటించిన ఆ గ్రామ పెద్దలు, ప్రజలు నిజంగా అభినందనీయులు. ఊరి పెద్దలలో ముఖ్యడైన తన తండ్రి, గ్రామ కరణం శ్రీ వేలుకూరి వెంకట్రాయ పిళ్ళె ఈ గుడి ప్రారంభానికి పాటు బడిన ముఖ్యడు. అనే అభూత కల్పన చేయకుండా ఆ ఘనత చాకలి వెంకటమునికి అపాదించడంలోనే రచయిత నిజాయితి ప్రస్ఫుట మౌతున్నది. అదే విధంగా చుట్టు ప్రక్కల 18 గ్రామాలల్లో ఆచాకలి వెంకటముని కొక్కనికే ఆ రోజులలో ఇస్త్రీ పెట్టి (Iron Box) వున్నది అనే చిన్న వివరణతో (detail) రచయిత ప్రతి చిన్న విషయాన్ని గుర్తుంచుకొని వాస్తవాలను మాత్రమే మనకందించినట్లు ధృవీకృత మౌతున్నది. ఆలయ నిర్మాణ కర్త శ్రీ గుమ్మడి పాపయ్య, వారి కుమారుడు శ్రీ కృష్ణమూర్తులకు ఈ పుస్తకంలో సముచిత ప్రధాన్యత యివ్వబడింది.

ఈ పుస్తకములో శైలిని చూచిన నేను సంభ్రమాశ్చర్యాలు పొందాను. శ్రీ వేలుకూరి దైవ శిఖామణి పిళ్ళెగారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని నాచిన్న తనం నుంచి ఎరిగి వున్నప్పటికి యితనికి నైపుణ్యము చేతి కళలోనే ఎక్కువగా ఉన్నదని భావించే వాడిని. వృత్తి రీత్యా ఇతను డ్రాయింగ్ మాస్టరు. కాబట్టి భాషపై వీరికి పటుత్వము సంపాదించే అవకాశం లేదని భావించాను. కానీ ఈ పుస్తకం నా ఊహకు అతీతమైన భాషా సరళిలో వ్రాయడం జరిగింది. వీరికి రచనా శైలికి కావలసిన భాషా పటిమ, భావసరళి యింత చక్కగా తన మొదటి రచనా వ్యాసంగంలోనే అబ్బడానికి వీరు తన ఉపోద్ఘాతములో చెప్పినట్లు శ్రీ అరునగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి యొక్క కృపాకటాక్ష వీక్షణములచే కలిగిన అత్మ ప్రేరణ తప్ప మరొకటి కావడానికి వీలులేదని నేను గట్టిగా నమ్ముతున్నాను.

ఈ పుస్తకానికి పరిచయ వాక్యాలు వ్రాయడం నా అదృష్టంగా బావిస్తూ, దీనిని చదివిన వారెల్లరు శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి వారి అనుగ్రహ పాత్రులవ్వాలని కోరుకొంటూ, రచయిత గారి ఈ అభినంద నీయమైన ప్రయత్నానికి దైవ కృపతోడై ఈ పుస్తకం చిరకాలం ప్రజామన్నన పొందాలని మనసార కోరుకుంటున్నాను.

ఇట్లు
M.R. Mani, M.A., M.Phil.
Lecturer in English
PVKN Govt. College,
Chittoor

చిత్తూరు.
15-5-97.

ఆముఖము

పరమాత్మను ఉపాసించడానికి రెండు విధానాలు ఉన్నాయి. ఒకటి నిరాకారోపాసన, రెండు సాకారోపాసన. అందులో మొదటిది జ్ఞాన యోగులు అవలంబించేది. రెండవది భక్తి యోగులు అవలంబించేది. భక్తులకు దేవుడనే ఒక రూపం కావాలి. భక్తులు ఆ రూపంపైన చిత్తం ఏకాగ్రంగా నిలుపుతారు. ఆ రూపానికి ఒక చరిత్ర కల్పించి ఆ చరిత్రలోని మధుర ఘట్టాలను మనసారా స్మరిస్తారు. ఆ రూపాన్ని పూజిస్తూ, పండుగలు వేడుకలూ చేస్తూ జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలను దుష్కర్మలవైపు మరలకుండా నియంత్రిస్తారు. ఆ దేవుని రూపం ఏదైనా ఫరవాలేదు. వెంకటేశ్వరుడైనా సరే, అంజనేయుడైనా సరే, ఈశ్వరుడైనా సరే, సుబ్రహ్మణ్య స్వామి అయినా సరే, గంగమ్మో, పోలేరమ్మో అయినా సరే. ఆ రూపాలు నిమిత్త మాత్రాలే. పని అంతా భక్తుల మనస్సులలోనూ, శరీరంలోను ఉంటుంది.

ఏ దేవునికి గాని, దేవతకు గాని కాళ్ళు చేతులు, ముక్కు ముఖం వుండవలసిన పని లేదు. ఒక బండ, ఒక గుండ్రాయి, ఒక కోల రాయి ఏదైనా సరే నామాలు దిద్దితే విష్ణు సంబంధి, విబూది దిద్దితే శివసంబంధి. పసుపు కుంకుమలు అద్దితే అమ్మవారి సంబంధి. నరసింహస్వామి మొదలు ఆంజనేయులు వరకు నామాల శిలలు. ఈశ్వరుని మొదలు వీరభద్రుని వరకు విబూది శిలలు. లక్ష్మీదేవి మొదలు పోలేరమ్మవరకు పసుపు కుంకుమల శిలలు. అంటే దేవుడు విగ్రహాలలో లేడనీ, భావించే భక్తుల మనస్సులలోనే ఉన్నాడని అర్థం కాదా?

చిత్తూరు జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, ఎగవూరులోని "అరుణగిరి" పైన, వైకుంఠ ఏకాదశీ ఒక్క ప్రొద్దు సేవలందుకొన్న వెంకటేశ్వరుడూ, తరువాత శివరాత్రి ఒక్కప్రొద్దు జాగారముల సేవలందుకొన్న శివుడూ, తరువాత తిరుకావడుల సేవలందుకొన్న సుబ్రహ్మణ్యస్వామి. అందరూ ఈ శిలారూపాలే ముఖంలోని బొట్లు మాత్రమే మారుతూ వచ్చాయి. ఏ బొట్లు పెట్టి ఏ పేరుతో కొలిచినా భక్తుల కోరికలు తీరుతూ వచ్చాయి.

"యే యథామాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహం"

"నన్ను ఎవరు ఏలాగున ఆరాధింతురో నేను వారలను ఆలాగుననే అనుగ్రహించుచున్నాను" అన్న గీతావాక్యం ఈ అరుణగిరిలో తుచ తప్పకుండా నెరవేరుతూ ఉంది.

ఇప్పుడు అక్కడ శ్రీ వళ్ళీ దేవసేనాసహిత సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలు ప్రతిష్ఠింపబడి అలయం పరిపూర్ణతను సంతరించుకొన్నది. కానీ ఆ క్షేత్రానికి ఇదివరకు ఉండిన

సర్వవ్యాపకత్వం, సర్వరూపకత్వం, సర్వజన సమ్మత్వం ఏకమై ఏక దేవతామూర్తి ప్రథాన్యం ఏర్పడినది. అరునగిరిలో పూర్వం ఉండిన స్థితి తత్ప్రాంత భక్తుల భావాభివృద్ధికి దోహదం చేయగా ప్రస్తుతం ఉన్నస్థితి తక్షేత్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నది.

ప్రయాణసాధనాలైన బస్సులు, రైళ్ళు, కార్లు ఎక్కువైపోయాయి పర్వదినాలలో ముఖ్య క్షేత్రాలైన తిరుత్తణి, పళని, వళ్ళిమల వంటి క్షేత్రాలకు కావళ్ళు చెల్లించే జనస్తోమం అశేషం కావడంతో స్థానికంగా సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాలు అనేకం వెలుస్తున్నాయి. పాకాల, చిత్తూరు అలాగే ఈ అరుణగిరి.

ఈ దేవాలయ నిర్మాణానికి పూనుకొన్న గ్రామ కరణంగారి కుటుంబం, గ్రామ మునసబువారి కుటుంబం, మడివేలు కుటుంబం ఆ భగవంతుని కృపాకటాక్షాలకు పాత్రమైనవి. విశేషించి గుమ్మడి వారి కుటుంబం ఆలయ నిర్మాణమునకు పూనుకొని ఆలయ నిర్మాణము గావించడము భగవంతుని సంకల్పమే గాని వేరుకాదు. భద్రాచలానికి కంచెర్ల గోపన్న, తిరుమల దేవాలయానికి ఆకాశ రాజు యెట్లా కారణ భూతులో అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ నిర్మాణానికి గుమ్మడి పాపయ్యగారు కూడ అలా కారణ భూతులయ్యారు. తత్ఫలితంగా ఆలయ దర్మకర్తలైనారు.

ఈ గ్రంథ రచయిత శ్రీ దైవశిఖామణి పిళ్ళెగారు ఈ క్షేత్ర నిర్మాణ చరిత్రనే గాక పారమార్థిక విషయాలను కూడ పండిత పామరులకు సైతం అర్థమయ్యే లాగున వ్రాసి ఉభయత్రా సఫలీ కృతులయ్యారు. వేదాంత విద్యను చిలక పలుకులుగా వల్లె వేయడం కాక అనుభవ పూర్వకంగా వివరించి ఇతరులకు కూడ అనుభవానికి తేవడం వీరి రచనలోని ప్రత్యేకత. వీరు వేదాంతావగాహులు. కావున వీరి గ్రంథం మిక్కిలి ప్రాచర్యం పొందాలని నా అకాంక్ష.

ఇట్లు
సుధీ విధేయుడు
భాషా ప్రవీణ
కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళె
రిటైర్డ్ తెలుగు పండితులు.
కార్య దర్శి, రచయితల సంగం
మదన పల్లె, చిత్తూరు జిల్లా

మదనపల్లె
ఫిబ్రవరి'98.

భాషా ప్రవీణ
కరణం బాల సుబ్రమణ్యం పిళ్ళె,
కార్యదర్శి, రచయితల సంగం,
మదనపల్లె.

శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి సుప్రభాతం

శరవణ వృతము :

1. శ్రీ సంపన్నోపురారేః ప్రియతమ పుత్రో క్రౌంచభేదీ షడాస్యః
షణ్మాతృణాం సనా నామ సులభదుగ్ధాస్వాద నాత్త ప్రభావంః
దైత్య వ్యాపార హారీ శరవణ జన్మేత్యర్థిభిః కీర్తి తస్త్వం
శ్రీ వళ్ళీ దేవసేనారుణగిరి సుబ్రహ్మణ్యతే సుప్రభాతం ॥

2. ఏకాగ్రైకోగ్ర భల్లం దితకుల నాశం దుర్నివార్యం ప్రచండం
బిభ్రన్ హస్తే పురస్తాన్నత జనరక్షా దీక్షతో వర్త సేత్వం
శేషాద్రేరంశ భూమా వరుణగిరీంద్రే శాశ్వతా వాసవాసిన్
శ్రీ వళ్ళీ దేవసేనారుణగిరి సుబ్రహ్మణ్యతే సుప్రభాతం ॥

3. సర్వైశ్వర్య ప్రదాతా సులభతరస్త్వం భక్తలోకావనస్త్వం
నానా పుష్పోపహారై శ్శబలిత పాదోభూతి నీ పాప హారైః
సర్వాంగోల్లిప్త గంధోపరిణత భక్త శ్రేణి పుణ్యైక పాకః
శ్రీ వళ్ళీ దేవసే నారుణగిరి సుబ్రహ్మణ్యతే సుప్రభాతం ॥

4. శ్రీ వళ్ళీ దేవసేనా పరిణయ వేళా మంగళస్నానపూతో
భవ్యై స్స్వర్ణాంబరైస్త్వం పరివృత దేహో భానుకోటి ప్రభాసః
కర్కాటాఖ్యేచమూసేప్రకటిత పర్వోకృత్రికా తారకాయాం
శ్రీ వళ్ళీ దేవసేనారుణగిరి సుబ్రహ్మణ్యతే సుప్రభాతం ॥

5. సర్వాంగోల్లి ప్తభస్మాః శరవణ త్రాహీత్యాత్మనా ప్రార్థయన్తః
పుష్పైః కర్పూర ఖండై ర్విలసిత పేటీ ద్వంద్వ సంభార భావం
భక్త్యా మూర్ధ్నావహన్తీః పరశివ భక్తాః ప్రాంగణే సన్నివిష్టాః
శ్రీవళ్ళీ దేవసే నారుణగిరి సుబ్రహ్మణ్యతే సుప్రభాతం॥

6. నానా లోహాఢ్యఘంటా ముఖరిత కాష్ఠాః ఓంహరే త్యాలపన్తః
భక్త్యా వేశాద్భ్రమన్తః ప్రకటిత వేషాః తాండవోద్వృత్వపాదాః
సౌభాగ్యా కీర్ణ దేశే అరుణగిరీంద్రే సేవితుంత్వాంప్రపన్నాః
శ్రీ వల్లీ దేవసేనారుణగిరి సుబ్రహ్మణ్యతే సుప్రభాతం॥

శ్రీ సుబ్రహ్మణ్యస్తోత్రం

1. సదా బాలాకారం ప్రణత వరదం క్రౌంచదమనం
సురస్కంధాధీశం నిహతదనుజం దీప్తవ పుషం
గిరీ శాత్మానందం హుతవహనిభం పావనతనుం
సదా సుబ్రహ్మణ్యం అరుణగిరి నాథం హృదిభజే ॥

2. ఉమాపుత్రం దేవం పళని శిఖరే ప్రప్తాసదనం
త్రిపుండ్రాలంకారం నిటల పటలే చంద్రవిశదే
కరేశూలం ఘోరం పరివహసి లోకావనమతిః
సదా సుబ్రహ్మణ్యం అరుణగిరి నాథం హృది భజే ॥

3. శివాపుత్రం దేవం శివతనుబవం సర్వదమనం
తటిద్రమ్యాకారం శిఖివిహగ పక్షోపరిచరం
సితైః పుష్పైః పుండ్రైః భరిత పుటకై రర్చిత పదం
సదా సుబ్రహ్మణ్యం అరుణగిరి నాథం హృది భజే ॥

4. మహాక్రౌంచారాతిం బలరిపు బలచ్ఛేదన పరం
ముదా శంభోర్వీర్యాత్ హుతవహనిభాత్ ప్రాప్త వపుషం
మునీనాం పత్నీనాం సుభగ విభవోద్ధారణ చణం
సదా సుబ్రహ్మణ్యం అరుణగిరి నాథం హృదిభజే ॥

శ్రీ సుబ్రహ్మణ్య మంగళాశాసనం

1. షణ్ముఖో మురుగశ్చేతి కుమారశ్వర జన్మచ
ఇతి భక్తైః కీర్తితాయ సుబ్రహ్మణ్యాయ మంగళం ।

శ్రీ వల్లీ హృదయానంద దాయినే వరదాయినే
అరుణాద్రి నివాసాయ సుబ్రహ్మణ్యాయ మంగళం!

3. దేవసేనా హృదం భోజ బ్రమరాయ మహాత్మనే
షాణ్మాతురాయ స్కంధాయ సుబ్రహ్మణ్యాయ మంగళం ।

4. తారకాసుర నాశాయ క్రౌంచాచల విదారిణే
అరుణాద్రి నివాసాయ సుబ్రహ్మణ్యాయ మంగళం ।

5. ఇదంతు కధితంబాల సుబ్రహ్మణ్యేన ధీమతా
అరుణాద్రి సుబ్రహ్మణ్య సుప్రభాతాదికం శివం ॥

కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై
బాషా ప్రవీణ
మదనపల్లి.

శ్రీ మధురాంతకం దొరస్వామి,
విద్వాన్, పదిపుట్ల బైలు,
దామల్ చెఱువు P.O. చిత్తూరుజిల్లా

మేలు కొలుపు

అరుణాద్రి శిఖరాన । అదెబాల భానుండు ।
ఉదయించె నోస్వామి ।
అరుణగిరి సర్వేశమేలుకో! మేలుకొని మమ్మేలుకో !! 1

ఆరుమోముల స్వామి । అదె బాల భానుండు ।
రాగ రంజితమైన కిరణాల । మీ పాదముల పారణిబెట్టెను ।
అరుణగిరి సర్వేశ మేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 2

కాణిపాకునస్వామి ! సిద్ధి బుద్ధుల తోడ ।
ఎలుకవాహనమెక్కి । ఏ తెంచెనినుజూడ ।
విఘ్నముల పోద్రోలి । జ్ఞాన దీప్తులు నింపె ।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 3

నంది వాహన మెక్కి । నట రాజునిను జూడ ।
అమ్మ పార్వతి తోడ । గంగా భవానితో ।
వీర భద్రుని గూడి । అరుదెంచెనినుజూడ ।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 4

ఏడుకొండలవాడు । అల శ్రీనివాసుండు ।
గరుడ గమనుండగుచు । నినుజూడనే తెంచె ।
అమ్మ పద్మావతి । ఆది లక్ష్ముల తోడ ।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 5

దిక్పాలకులు । తమ వాహనంబులనెక్కి ।
అనుగమించుచు రాగ । దేవేంద్రుడే తెంచె ।
ఐరావతము నెక్కి । అంజులుల్ ఘటియించి ।
దేవసేనాపతీ మేలుకో । మేలు కొని మమ్మేలుకో ॥ 6

...చి కామాక్షియు । మధురమినాక్షియు ।
నినుజూడ వేగంబ । వేంచేసి రటజూడు ।
పుత్ర వాత్సల్యాన । పుణ్యమూర్తులు వారు ।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 7

వళ్ళి సేనానుల । వలపుకాడవు స్వామి ।
అమ్మ వారలతోడ । మేలుకొనుమో స్వామి ।
మేలుకొని మాసేవ । అందుకొనుమో స్వామి।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 8

నారాయణ నారాయణ ! అంచును నారదుడేతెంచె స్వామి ।
హరిహరు లొకటేయని । అద్వైతంబే సరియని ।
కనుల నానందాశ్రులు చిందగ । హర్షజలధిలో లోకములే తేలగ।
అరుణగిరి సర్వేశ మేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 9

పింఛమ్ము విప్పుచు । ప్రిదిలి నెమళులు ఆడె ।
శుక పికంబులు నీదు । స్తోత్ర పాఠంబుల ।
కుహు కుహూరవళుల । గళమెత్తి గానంబు ।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 10

బంగారు కుండలను । అమర తీర్థము దెచ్చి ।
అభిషేక మొనరించి । పూల హారాలతో ।
కర్పూర హారతులు గైసేయ । పూజారియే తెంచె ।
అరుణగిరి సర్వేశమేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 11

అదె మంద మారుతము । అరుణగిరిపై వీచె ।
అళి బృందములు । మకరందమును ।
అర విందముల గ్రోలి । మధుర మధురమ్ముగా ।
మధురాంతకుని పాటలా । ఝుంకార మొనరించె ।
అరుణగిరి సర్వేశ మేలుకో । మేలుకొని మమ్మేలుకో ॥ 12

శ్రీ అరుణగిరి నాథ స్థవము :

శ్రీల జెలంగగా నిచట చింతలు వాయ జనావళి వైళమే ।
బాలల భాసురాంగనల ప్రాభవయుక్తి ప్రజాళిబ్రోచుచున్ ।
కాలము లీలగా దనుపు కాంచన గర్భసముండు జూడమా ।
పాలిటి సుబ్రమణ్యడిటు పాలన జేయును మమ్ము వేడుకన్ ॥ 1

అరుణగిరీశు నాత్మనిడి అంచితరీతిని భక్తి భావముల్ ।
సరసన జేసి వేడెదను స్వాంతము రంజిల భావసంపదల్ ।
పరమగురుండు తానగుచు ప్రాపిత మోక్షపదంబు నీయగా ।
కరుణను నేలు నీ ప్రజల కాంచన దీప్తుల వారిగా ధృతిన్ ॥ 2

మోక్షపదంబు తానొసగు మోహన వృత్తుల జేసి వేడుకన్ ।
అక్షయమైన సంపదలు ఆదటగల్గును స్వామి చూపులన్ ।
కక్షలు మాను మానవుల కాంక్షలు దీరును కామితంబులున్ ।
రక్షణ సేయు గావుతను రంజిల భక్తుల బ్రోచుగావుతన్ ॥ 3

దేవా రక్ష యొనర్పవే కరుణతో దీనున్ ననున్ బ్రోవవే ।
మా వారెవ్వరు నీ కటాక్షమున నీ మాయా ప్రపంచంబునన్ ।
నీవే నాథుడ వేదనో శివసుతా నీ పాద పద్మంబులన్ ।
భావా తీతపు ప్రార్థనల్ సలుపగన్ ప్రాపింతు విశ్వేశ్వరా ॥ 4

ఓం కారం బగుదీవు మంత్రములతో ఓంకారమేసారగా !
శంకాతంకము లేక యర్థమును నీ స్వాంతంబు రంజల్లిగా ।
ఓంకారంబున కర్థమేమనుచు నీ ఓజస్వంతమౌ రీతినిన్ ।
సంకాశంబుగ బ్రహ్మనీవడుగ సంశ్లేషతాధుర్యతన్ ॥ 5

చెప్పగ లేక నా తడును చెల్మిని చెప్పుము నీవని వేడనంతయున్ ।
చెప్పితి నీవు బ్రహ్మకును చేకొననర్థము బోధ యొనటుల్ ।
చెప్పితి వీవు నీ జనకు చెంతకు జేరియు దాని యర్థమున్ ।
చెప్పి గురుండవైతివట చెల్మిని బ్రహ్మకు తండ్రికిన్ వెసన్ ॥ 6

...చల్వంబుల బ్రోచి కొందువొ దొరా ఏ రీతి భక్తాళినిన్ ।
మా చేతల్ తలపోయబోవకుము నీ మార్గంబుగా చూపులన్ ।
మా చేష్టల్ తగు భక్తి భావములతో మారెందు లేకుండగా !
నీచే బంగరు జీవనాల్ గలుగగా నీ నేర్పులంబ్రోవవే ॥ 7

తారకాసుర సంహార తరళనయన ।
శూర పద్మాసురుంజంపి శూలమునను ।
ధరణి రక్షించి తలనాడు ధార్మికతను ।
నేడు మమ్మేలు మేలుగ నీరజాక్ష ॥ 8

శ్రీ మధురాంతకం దొరస్వామి
విధ్వాన్, పదిపుట్లబైలు

శ్రీ మధురాంతకం రాజారాం
దామల్ చెఱువు, చిత్తూరుజిల్లా

అరుణగిరి

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిస్తవము

ముడుపుగుంట్ల గ్రామంలో అరుణగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని గురించి మా బంధు వర్గంలో ముఖ్యులైన శ్రీ దేవ శిఖామణి పిళ్ళెగారు రచించిన స్థల పురాణం ఇప్పుడు మీ చేతుల్లో వుంది. చెరువు కొద్ది తామర అన్నట్లుగా భక్తి కొద్దీ రచన. ఇలాంటి రచనల విషయంలో పాండిత్యం కన్నా చిత్త శుద్ధితో కూడిన భక్తి శ్రద్ధలకే ప్రాధ్యాన్యం. జిజ్ఞాసువులకు ఆశక్తి కరంగా, భక్తులకు ఆనంద ప్రదంగా రూపొందివున్నది. జన్మ సాపల్యం కోసం శ్రీ దేవ శిఖామణిగారు ఎన్నుకొన్న మార్గం విశిష్టమైనది. మీ కృషి సార్థకమైనది. ఈ రచనకు ఆముఖ ప్రాయంగా నేను వ్రాసిన స్వామివారి సుకీర్తనాన్ని యిక్కడ పొందు పరుస్తున్నాను.

1. క్రూర రాక్షసకోటి కుచ్చు బిగించి
ఈ రేడు లోకాల శాంతి వెలిగించి
అరుణగిరిపై కొలువు తీర్చిన దొరవు
దీనజనాలాప మెందుకు వినవు ?
  దేవ సేనాపతీ ! దయజూడ వయ్య !
  దిక్కు నీవని నిన్ను నమ్మినా నయ్య!

2. కంటికి కనరాని లోక కంటకుల
ఖండించి నావన్న కథలను వింటి,
కనరాని శత్రువుల గాసి వడలేక
షణ్ముఖా! మొరలిడితి నీ పదములంటి
  నమ్మిన వారల ముంగొంగు పసిడి !
  నన్ను కాపాడవా అభయమ్ము లొసగి!

3. ఇది చాల దదిచాలదా మేరు నగము
నింటికి తెచ్చినా సంతృప్తిపడడు

సర్వభక్షకుడవో ఈ మహోదరుడు
స్వామి! వీడేన మా కాముడను వాడు
  కామ దహనుని పట్టి! వీనిని పట్టి
  కాలరాచిననాడె నాకు విముక్తి.

4. రుస రుసల వెలిగ్రక్కి రోసములమెక్కి
బుస బుసలతో పగలుసెగలు రగిలించి
కసిపెంచి చిత్తాన చిచ్చుడు వాడు
క్షం తవ్యడా కాడు, క్రోధుడు వీడు
  నెమలి తేరసామి ! పోకార్చి వీని
  పోద్రోలవా ప్రభూ! నా మనోగ్లాని!

5. సిరులు తనకే, సర్వసుఖములు తనకే
యశము తనకే, బరాబరులన్ని తనకే
బరులకుంటే లోభుడోర్చు కోలేడు
దరిజేరెనా బ్రతుకు పెనువల్ల కాడు
  శూరపద్మాంతకా! వీని వధించు!
  జ్యోతి ర్మయాకార! మమ్ము పాలించు!

6. క్షణములో కన్నులకు పొరలను గప్పి
మనసులో పశువాంఛలను రెచ్చ గొల్పి
తీరని దాహమై పీల్చి పీడించి
తీండ్రించి యున్నదీ మోహపిశాచి
  దేవ నీదగు దయా లేశమునగానీ
  పోవునాననువీడి మోహ విభ్రాంతి !

7. అహము పొంగినవార అంతరంగాన
అంధకారము విడిదిచేసిన వేళ
మదమను భూతమ్ము మేలుకొంటుంది
సద సద్వివేకమ్ము చెరిపివేస్తుంది

స్వామీ! నీవే మమ్ము కరుణించకున్న
ఈ మిత్తి చేతిలో మాపనిసున్న!

8. కూర్చుండగా నీదు! నిల్వగా నీదు
కునుకు రానీయదీ మాయలమల్లి
కుమ్మరావము వంటి మాత్సర్య మిద్ది
కుటిలవర్తని దీనికూల్చు తెరవేది?
పావన కైలాస గృహరత్నదీప!
పరిమార్చవాదీని మమ్ముద్ధరింప!

9. వేలాయుధా! నీకు వదనమ్ములారు
నాలోన శత్రువు లార్గులున్నారు
దేవసేనాంబికా వల్లీసమేతా!
దివ్యతేజోవిధీ! హేకృపాజలధి!
శరణు శార్వార్ణవా! అరి వర్గదళన !
శరణమ్ము అరుణాచలేంద్ర శ్రీ సదన!
మధురాంతకం రాజారాం, దామల్ చెర్వు

డా॥ వేలుకూరి దైవశిఖామణి,
భాకరాపేట.

శ్రీ అరుణగిరి దేవ ఆలాపనామృతము

(కీర్తనలు)

1. తలుపులు తీయుము గజవదనా! అరుణగిరినాథుని !
దర్శనము పొందగ! తలుపులు తీయుము గజ వదనా ॥ త ॥
ఓంకారపు గుడి! పంజర తోయము !
ఒకొక్కతావున । వెలిగే దీపము ॥ త ॥
పంచభూతముల । ఆలయమునకు ।
అజ్ఞానమనే । అడ్డుతలపులను ॥ త ॥
మామదినీ । తలపులు నిండగ ।
మాపై నీ దయ । పట్టించు విఘ్నరాజ ॥ త ॥

2. పిలచినవారిని । కొలిచినవారిని।
మముగాచే । అరుణగిరివాస ॥ పి ॥
ముద్దుల తనయుడు । శివసుతుడు ।
యితడే । అరుణగిరివాస ॥ పి ॥
పిలిచిన పిలుపుకే । పలుకునో ।
మయూరవాహన । అరుణగిరివాస ॥ పి ॥
తలచిన తలపులో । జీవమే తానుగ ।
పలుకునో । అరుణగిరివాస ॥ పి ॥

3. యగవూరు దిగవూరు । రెండు గ్రామములోన ।
పదు నెనిమిది పల్లెలకు । శిరమునైయలరారు ॥ య ॥
యగవూరు గ్రామమున । నెలకొని వెలసిన ।
అనుమలబండ । అరుణగియై వెలసే ॥ య ॥
యం దలరారు దేవతల । అమర తీర్థము తోడ ।
సుబ్రమణ్యస్వామి । కరుణతో వెలసెను ॥ య ॥
యలమల్లి నాథుని । సుతుపావనుండ ।
మముబ్రోచి కావుమా । అరుణగిరి నేలెడి శివసుబ్రమణ్య ॥ య ॥

4. శివ భక్త కోటికి । సిరులిచ్చి బ్రోవగ ॥ శి ॥

మల్లి నాథుని సతియు । నిను గాంచి ప్రేమతో

అరుణగిరిపై నీవు । వెలయునట్లనుమతించె ॥ శి ॥

పార్వతీ దేవియు । అక్క దేవతలతోడ ।

నిను జేరి లాలించె । నీ తల్లి కరుణతోడ ॥ శి ॥

మమ్మేలు కరుణతో । అరుణగిరి నివాస ।

ఆది దంపతులతోడ । అమరి యుందువు నీవు ॥ శి ॥

యగ పూరు గ్రామమున । అరుణగిరి నివాసియై ।

అలరించు ధరణిపై । అలనిజగిరిసుతా ॥ శి ॥

5. పిల్లల్లారా రారండి ! అల్లరి పనులను మానండి!

ఆటల పాటల । వేడుకతోనే ॥ పి ॥

బుద్ధిగ స్వామికి । పాటలు పాడి । పూజలు చేయండి ।

గిరిసుతునకు । కర్పూర । హారతులివ్వండి ॥ పి ॥

శివ శివమూర్తివి । శివుని కుమారడవు ।

చరణకు రావయ్య । మా వేడ్కనీవయ్య ॥ పి ॥

అరుణగిరి నాథుని । అనుంగుతనయుడ ।

ముల్లోకముల నేలు । ముదుపుగుంట్ల దేవ ॥ పి ॥

6. జయ జయ । మహేశ

శ్రీ వళ్ళినాథ । వరుదుడై వెలసితివి । అరునగిరి నిలయ ॥ జ ॥

గజముఖ సోదరా । శ్రీ దేవ సేనాపతీ ।

మా మ్రొక్కులందుకొని । మమ్మేలు స్వామి ॥ అరు ॥ జ ॥

కానగరావయ్యా । మురుగయ్యా ।

మా మొరలాలించి । మము కడ తేర్చగ ॥ అరు ॥ జ ॥

మము బ్రోవగ రావ । హిమగిరి తనుజ సుతా ।

నీ భక్తుల బ్రోవగ । మమ్మాదుకొని ॥ అరు ॥ జ ॥

అరుమోములవాడ । అరుణగిరినాథ ।

అమర తీర్థమునిచ్చి । ఆదరింపుము మమ్ము ॥ ఆ ॥

మమ్మేలు వాడవని । మదిని నమ్మితిమి ।

మమ్ము వదలకే నీవు । కరుణింపుము దేవ ॥ ఆ ॥

నీవే నిరతము । మముబ్రోచువాడవు ।

నీ కృపయే మాకు । తోడు నీడగాను ॥ ఆ ॥

ఆది మద్యాంతరహిత । అరుణగిరి నివాస ।

కరుణించి మమ్మేలు । పావని పార్వతీ సుత ॥ ఆ ॥

8. అమర తీర్థ వాసియై । అలరారు స్వామి ।

ఆదుకొని మమ్మలరించు । దేవ దేవుడవు నీవు ॥ అ ॥

అమరేశ్వరనిలయ । ఆది సుబ్రహ్మణ్య ।

కరుణించి మమ్మేలు । కనక దుర్గసుతా ॥ అ ॥

అక్కగారి దేవతలు । ఆది దంపతుల తోడ ।

మహిమల నందుకొను । దేవదేవుడవు నీవు ॥ అ ॥

అరుణగిరి మహేశ । మా కోర్కెలను దీర్చి ।

మమ్మాదరించి । మమ్మేలువాడవు ॥ అ ॥

9. ఆపద మ్రొక్కులవాడ । అరుణగిరినాథ ।

మా ఆపదలు బాపుమా । ఉమా మహేశ్వరపుత్ర ॥ ఆ ॥

దక్షణమున వెలసిన । మొలగంగల మల్లినాథు ।

ప్రేమ పాత్రుడవైన । పరమ శివపుత్రా ॥ ఆ ॥

అక్క దేవతల ఆదరముతోడ । అమరియుండుట గాంచి ।

ఆశీర్వధించిరి । ఆది దంపతులు ॥ ఆ ॥

అరుణగిరి శిఖరాన । అరుణకాంతులతోడ ।

అలరించు నినుగాంచి । గజముఖుడు నిను గొల్వ ॥ ఆ ॥

10. శ్రీమాత పుత్రా । త్రిలోక సుందరా !

త్రిమూర్తి రూపా । త్రిగునా తీత ॥ శ్రీ ॥

అరుణగిరి నివాస । మము బ్రోవగరావా!

అంతయును వింత । తెలియగనేనెంత ॥ శ్రీ ॥

బ్రహ్మజ్ఞాన రూపా । మహేశ్వర పుత్రా ।

జ్ఞాన పరంజ్యోతి । గురు పరబ్రహ్మ ।

అరుణగిరి నివాస । మముబ్రోవగరావా ॥ అంత ॥ శ్రీ ॥

అమరపురీశ । అరుణగిరిదేవ ।

ఆపద మ్రొక్కులవాడ । ఆరుమోములవాడ ।

అరుణగిరివాస । మముబ్రోవగ రావా ॥ అంత ॥ శ్రీ ॥

కావడి మొక్రుల్కవాడ । కరుణించి మమ్మేలు ।

అవనిపై వెలిగెడి । కమల లోచనుడా ।

అరుణగిరి వాస । మము బ్రోవగరావ ॥ అంత ॥ శ్రీ ॥

11. హరో హర హరో హర । అరుణగిరి నిలయా ।

మా కావడులందుకొని । మమ్మా శీర్వదింపుమా ॥ హరో ॥

మా ప్రాణ వాయువులు । నీ ప్రాంగణము నిండ ।

ఆనంద బాష్పములు । అభిషేకములు జేయ ॥ హరో ॥

కనుదోయి నీ గుడి । అఖండ దీపాలుగా ।

అగు పించవామురుగా । జ్ఞాన ప్రసూనాంబికా సుతా ॥ హరో ॥

అఖిలాండకోటి । బ్రహ్మాండ మంతయు ।

నీదు జ్ఞానామృతమిడి । మమ్ముదరిజేర్పుమా ॥ హరో ॥

12. జయ జయ జయ మురుగేశ్వరా । పూలకావడులు గొను మురుగేశ్వరా ॥ జ ॥ మ ॥

మనిషి చరింజీవి కావాలని । ఆత్మలోని లో వెలుగు చూడాలని ।

కరుణించి వెలిశావు గిరిజేశ్వరా । అరుణగిరి శిఖరాన గిరిజేశ్వరా ॥ జ ॥ మ ॥

భక్తుడు నిలిపిన నీ సుందర తేజము । గైకొను తొలిపూజలను ।

నీ దరి వెలసిన రూపము । గై కొనగామలి పూజలను ॥ జ ॥ మ ॥

మోహము మాని దేహముపైని । బావనలో నీరూపము నిలిపిన ॥

ప్రమిదా వెలుగును దీపము నిలుచును । మట్టి ప్రమిదలు మట్టి పాలగును ॥జ॥మ॥

దేహము వలెనే ప్రమిదలున్నవను । తెలివిమాకునిమ్ము ।

ఈ దేహము నిలుపగరమ్ము । మాలో దీపము వెలుగగనిమ్ము ॥ జ ॥ మ ॥

1. స్థల పురాణ మహత్యము

ఆంధ్ర దేశమున చిత్తూరు జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం యగవూరు గ్రామము నందు దక్షణ దిశ యందు హిమగిరి పర్వతమువలె తెల్లని కాంతితోను, సూర్యోదయ కాంతి కిరణముల అరుణకాంతితో ప్రకాశించునదియే అరుణగిరి. ఇది పీలేరు, తిరుపతి తిరుమల రహదారిపై గల భాకరాపేటకు దక్షణపు వైపున నాలుగు కిలో మీటర్ల దూరమున శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామివారి పుణ్యక్షేత్రమై వెలయుచున్నది. దీని పూర్వనామము అనుమలబండ అదియే శ్రీ వెంకటేశ్వరస్వామి వెలసియున్నపుడు అనుమగిరిగాను శ్రీ సుబ్రహ్మణ్యస్వామిగా అవతరించినపుడు శ్రీ అరుణగిరిగా నామాంతరము జెందినది. పూర్వనామముతో అనుమల బండగా వ్యవహరించునపుడు యీ బండకు దక్షణపువైపున పూర్వ మందుండిన పురాతన పురమునకు మడుపుగుంట్లయను పురాతన నామమున్నట్లు ప్రతీతి. ఇందుకు నిదర్శనముగా ఈ ఊరు మూడు కుంటల మధ్యనున్నందుననే ముడుపు కుంట్ల యను పేరు వచ్చినట్లు పెద్దల ద్వారా తెలియుచున్నది. ఈ మూడు కుంటలపేర్లు మాదిగవానికుంట పుట్టారెడ్డికుంట, గాజులవాని కుంటగా యున్నవి. ఈ మూడు కుంటల మధ్య వున్నందు వల్లనే ఈ ఊరికి ముడుపు కుంట్లయను నామము స్థిరపడినట్లు తెలియుచున్నది. ఇదియునుంగాక ఈ ప్రాంతము కనుచూపుమేర పర్యంతము కనుపించు భూభాగము నంతటికంటే యెత్తైన ప్రదేశమైనందున, అందుగల పల్లెలన్నిటితోసహా యగవూరు గ్రామమనియు, దీనికి ఉత్తరపు వైపున పల్లపు ప్రదేశమైనందున అందు కనుపించు పల్లెలన్నిటితో కలపి దిగవూరుగ్రామ మనియు యిప్పటి వ్యవహార నామములై యున్నవి. ఈ నామములు బ్రిటిష్ పరిపాలనా కాలమున సర్వేసెటల్‌మెంటు జరిపినపుడు వారు నిర్ణయించిన నామములుగా రికార్డుల ద్వారా తెలియు చున్నది. అంతకు పూర్వము ఈ రెండు గ్రామములను కలిపి ముడుపు కుంట్ల యను పేరుననే పిలిచెడు ఆచారమై యుండెడిది. ఈ రెండు గ్రామములకు కూడలియైనదియు, అనుమలబండకు దక్షిణమున పూర్వముండిన ఊరి యొక్క నామమే ముడుపుకుంట్ల. ఈ నామముతోనే రెండు గ్రామములకు వ్యవహారనామమై ప్రసిద్ధి జెందినట్లు ఆదారముల ద్వారా తెలియుచునే యున్నది. ఈ రెండు గ్రామములకు చేరి ముడుపుకుంట్ల ఆదారముల ద్వారా తెలియుచునే యున్నది. ఈ రెండు గ్రామములకు చేరి ముడుపుకుంట్లయను ఊరునానుకొని ఉత్తరపు వైపున అనుమలబండయు, పడమర వైపున రెండు గుట్టలమధ్య సందుపాళెం అను ఊరు కూడ యుండెడిదట. ఆ చోటును యిప్పటికిని సంధుపాళెం అనియే పిలుచుచున్నారు. అనుమల బండకు నైరుతిమూలగా మిట్టపల్లి అను ఊరు కూడా యుండెడిది.

అనుమలబండకు దక్షిణపు వైపున ఉన్న ముడుపుకు [illegible] స్వామి గ్రామములకు కూడలిగా నుండి జనబాహుళ్యముచే సందడిగా నుండెడిది. ఇది వ్యాపార కూడలిగా యుండినట్లుగా కూడా కొన్ని నిదర్శనములు కలవు. ఇచ్చట నిధులు యుండినట్లు, అవి కొందరు వెలికి తీయుటకు ప్రయత్నించినట్లు, దొరికినట్లు చెప్పుటకు కూడా అచట కొన్ని ఆధారములున్నవి. ఇట్టి పురమున అయ్యా వారు, బాలిశెట్టి, పిండి, గాజుల, పోకల, మేండ్రి, బొడ్డు మొదలగు యింటి పేర్లు గల బలిజ కులమునకు జెందినవారు ఇచటి నుండియే ఉలసల వాండ్లపల్లి, గాజులవాండ్లపల్లి, అయ్యావాండ్లపల్లి, ఈదల్ చెర్వు పల్లెలుగా వలస వచ్చి స్థిరపడినట్లు తెలియుచున్నది. ఇది చుట్టు అడవి ప్రాంతముగా యుండి సరకుల రవాణాకు గాను, తిరుపతి, భీమవరము, రాయలేలిన చంద్రగిరికి కనుమల ద్వారా జరిగినట్లు వూహించవచ్చును. ఇచ్చటినుండి నాగపట్ల కనుమగుండా తిరుపతికిని, బీరకనుమ ద్వారా భీమవరమునకును, తుమ్మానుకోన కనుమ ద్వారా చంద్రగిరికిని ప్రయాణించెడివారు. ఈ కనుమల యందు రాళ్ళతో నిర్మించిన దారులు యిప్పటికిని ఉపయోగపడుతున్నవి. పూర్వము యిచట వెలసి యుండిన ముడుపుకుంట్ల నుండియే బలిజకులస్తులైన అయ్యా వారు శ్రీ గురప్పస్వామివారికి, పార్వతమ్మవారికి పూజాకైంకర్యములకు వీరే కార్యకర్తలుగా యుండినట్లు ఇప్పుడు జరుగుతున్న మొలగంగలే దీనికి తార్కాణము ముడుపుకుంట్లయందు కాపు, బలిజ, కుమ్మర, వడ్డి గొల్ల, యానాది, మాల, మాదిగ అన్ని కులములకు సంబంధించినవారు యుండినట్లు యిచ్చటి పరిసర విషయములను బట్టి సూచాయగా తెలియుచున్నది. ఇచ్చట అనుమల బండకు దక్షణమున అనుకొని వెలిసి యున్న శ్రీ గురప్పస్వామియు, శ్రీ పార్వతమ్మ వారు గల పవిత్ర స్థలములో యుండిన ఆ ముడుపు కుంట్ల మహాత్యములు కానరానివి యెన్నియో యున్నవి.

ఈ పవిత్ర అరుణగిరిపై పడు నీరు చిన్న పిల్ల కాలువల ద్వారా కుంటలలోనికి, కుంటలలోని నీరు చెరువులలోనికి వాటిగుండా వంకలలో కలిసి తర్వాత మూడు పవిత్రపుణ్య నదులలో కలియుచున్నవి 1. ఈగిరిపై తూర్పు వైపున పడు నీరు పుట్టా రెడ్డి కుంట ద్వారా కొండల నడుమగా ప్రవహించి కళ్యాణి నదిలో కలసి అటు పిమ్మట స్వర్ణముఖిలో కలియుచున్నది. ముక్కోటి అగస్తీశ్వరస్వామి పాదాల వద్ద ప్రవహించి దక్షణకాశియైన శ్రీ కాళ హస్తీశ్వరస్వామి వారి పవిత్ర పుణ్యక్షేత్రము గుండా ప్రవహించు చున్నది. 2. దక్షణపు వైపు పడు నీరు చిన్నకాలువల ద్వారా గాజుల వాని కుంట చేరి అటు యర్రబోయని చెరువు ద్వారా రెడ్డి కుంటజేరి, అట నుండి కానుగల వంక ద్వారా మంగళం పేటకు తూర్పుగాను అచట వెలసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి తూర్పు దక్షిణముగా ప్రవహించి దామల్ చెర్వు శ్రీ కోదండరామస్వామి ఆలయమునకు

[illegible] పవిత్ర పుణ్యస్థలమైన కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయము నానుకొని ప్రవహించు పుణ్య బాహుదానదిలో కలసి అటనుండి పూతల పట్టు సిద్దేశ్వరస్వామి అలయము గుండా ప్రవహించు పుణ్య నీవా నదిలో కలియుచున్నది. 3. పడమర, ఉత్తర వైపుల పడునీరు చిన్న వంకల ద్వారా మాదిగవాని కుంట జేరి అట నుండి చిన్న చెరువుల ద్వారా అయ్యావారి చెరువుగుండా భాకరాపేట నెమలిగుండ్ల వద్ద వెలసియున్న శ్రీ సిద్దేశ్వర ఆలయము, శ్రీ బాల వెంకటేవ్వర స్వామి ఆలయముల ప్రక్కగా ప్రవహించి పొడమాలమ్మ చెరువుగుండా చిన్నగొట్టిగల్లు చెరువుజేరి అటనుండి బడబడల వంక గుండా పించానదిలో కలిసి పురాతన పుణ్యక్షేత్రమైన పుష్పగిరి తీర్థమై ప్రవహించు పెన్నానదిలో కలియుచున్నది. ఈ విధముగా మూడు పవిత్ర నదులలో కలసిన నీరు ఈ అరుణగిరిపై వెలసి యున్న శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి వారి పాదారవింద అభిషేక జలములతో పవిత్ర జలములై ప్రవహించి ఈ ఆంధ్రావనిని అందలి భక్తులను పునీతులనుగా జేయుచున్నది. సృష్టికే మూల పురుషులైన భవాని శంకరుల యొక్క పాద ధూళితో పవిత్రమైన ముడుపుకుంట్ల పవిత్ర పుణ్యక్షేత్రమైనది.

ఈ అరుణగిరి యగవూరు గ్రామమునందలి కుగ్రామములవద్య వెలసియున్నది. దీని నానుకొని ఉత్తరపువైపున దిగువూరు గ్రామము అందు చిన్న పల్లెలు కలవు. ఈ రెండు గ్రామములకు కలసి ప్రస్తుతము పదమూడు పల్లెలు కలవు. ఈ అనుమల బండ చూచుటకు చాల యెత్తై, విశాలమై పై భాగమున పెద్ద మైదానము కలిగియున్నది. ఈ మైదానమందు మద్య సుమారు పది అడుగుల వెడల్పు పది అడుగుల పొడవుతో వట్టి రాళ్ళచే గోడవలె పేర్చిన గోడ సుమారు మూడు అడుగుల ఎత్తు గలిగి తూర్పు వైపున దారి కలిగి పై మూతలేని గుడి ఆకారములో యుండినది. ఇందులోనే మూడు రాతి శిలలు యుండినవి. శిల, శల, సెల= రూపమేర్పడని నల్లని కోలయైన రాతిని ఈ పేర్లతో పిలిచెడివారు. ఈ శిల ఏ దేవతా మూర్తికైనను ప్రతీకయే. విభూదితో అలంక రించినచో శివ సంబంధము, నామములుంచినచో విష్ణు సంబంధము, పసుపు కుంకుమ లుంచినచో అమ్మవారు. అట్లు ఆ శిలలను నామములతో అలంకరించి శ్రీ వెంకటేశ్వర స్వామివారి శిలలుగా పూజించెడివారు. ఈ శలలను వెంకటేశ్వర స్వామిగా చెప్పుటకు పూజించుటకు కొంత నిదర్శనము, ఆధారము కూడ కలదు. ఎట్లన ఇప్పుడు గుడిని నిర్మించిన స్థలమునందే శ్రీ వెంకటేవ్వర స్వామి పాదములుండినవి. వాటిని భక్తులు పూజించెడివారు. ఈ ప్రాంతమంతయు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులే యెక్కువ. తిరుమల శనివారముల యందు యెచ్చట చూచినను తిరునామములే యెక్కువగా కనుపించును. తూర్పు వైపున తిరుమల తిరుపతియు, ఉత్తరమున కనుచూపు మేరలో శ్రీ బాల వెంకటేశ్వరస్వామి ఆలయమున్నందున యియ్యది కూడ శ్రీ వారికి సంబంధించినదే

యని తప్పక తలంచవలెను. ఇచట ఆలయము [illegible] పురాతనము నుండియు యిలాగే యుండి ఇచట గల స్వామివార పాదము[illegible] స్వామివారిని పూజించెడివారు. ఇదియు గాక తూర్పువైపు స్వర్ణముఖినదియు, ముక్కోటి, దక్షిణ కాశియైన శ్రీ కాళహస్తి, తిరుపతి, తిరుమల పుణ్యక్షేత్రములు గలిగి కలియుగ వైకుంఠము వలె ప్రకాశించు చున్నవి. ఉత్తరపు వైపున నెమలి గుండ్ల వద్ద గల సిద్దేశ్వర స్వామియు, శ్రీ బాల వెంకటేశ్వర స్వామియు కను చూపు మేరలోనే యుండి హృదయమందు దైవభక్తిని పెంపొందింపజేయు చున్నది. ఇచ్చట వెలసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామిని చుట్టు వున్న పల్లెలోని వారు కొందరు శనివారముల ఒక్క ప్రొద్దులకు, ధూప, దీప, నైవేద్యములతోను, పిండితళిగలతోను, అర్చించి కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులిచ్చి తరించెడివారు. ఆ దేవునకు మ్రొక్కుకొని మ్రొక్కు బడులు కూడా తీర్చుకొనెడివారు. చుట్టు పొలములలో పశువులను మేపుకొంటూ పిల్లలు, పెద్దలు కూడా యిదే రీతి కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కుకొనేవారు. అందులో నేను కూడా ఒకడినని సత్యముగాను, ధృఢముగాను విన్నవించు కొంటున్నాను. ఎట్లన మా పొలములు ఈ గిరికి దక్షిణపు వైపునను, ఉత్తరపు వైపున మాదిగవాని కుంట క్రిందనను యున్నందున నేను ఎక్కువగా ఈ అరుణగిరిపైననే యుండెడివాడను. ఇప్పటి కార్య కర్తయు, అప్పటి నా బాల్య మిత్రులు అయిన శ్రీ చెంగల్‌రాయప్ప నాయునివారును, నేనును కలసి యెన్నియో పర్యాయములు ఈ అరుణగిరిపై కూర్చొని ప్రకృతి దృశ్యములను తిలకించుచు స్వామి యొక్కయు, ఆలయ విషయములు కూడా మాట్లాడుకొనేవారము. వీరి పొలములు కూడ తూర్పు వైపున పుట్టా రెడ్డికుంట క్రింద యున్నవి. మా వూరిలోని వారు కూడా అనగా రాశెట్టి వెంకటస్వామి, చెంచు చెంచయ్య, మేంద్రి శిద్దయ్య, పోకల పెద్దబ్బ, పోకల యర్రయ్య ముక్కు శిద్దయ్య, మన్నారి వెంకటస్వామి, పోకల వెంకటప్ప (బోడెబ్బ) యింకనూ ఊరిలోని పెద్దలు పిన్నలు మొదలగువారు శనివార ఉపవాసము లకు అనుమల బండకు వెళ్ళి పూజలు చేసుకొనెడివారు. మా తండ్రిగారు ఇంకనూ ఉన్నవారిని, ప్రక్క గ్రామములలోని వారిని అనుమల బండకు వెళ్ళమని ప్రోత్సహించెడి వారు. బొగ్గులవాండ్ల పల్లి నుండి కామాటపు కొండారెడ్డిగారు, ఉత్తారెడ్డిగారు, ఇంకనూ ఊరిలోని వారందరు శనివార వక్క ప్రొద్దులు అనుమల బండపైననే జరుపు కొనెడివారు. ఇంకను గొల్ల పల్లిలోని గొల్లలు, యానాదులు కూడా యిలాగే మొక్కుబడులు తీర్చుకొనెడివారు. ఇట్లు యిందు వెంకటేశ్వర స్వామి వెలసి యుండుట చేత అనుమల బండ అనుమగిరిగా ప్రసిద్దికెక్కెను.

ఇట్లు పుణ్యస్థలమైన అనుమగిరి దక్షణపువైపు బండనానుకొని బండపేటు క్రింద శ్రీ పార్వతీ గురప్ప స్వాముల శలలు కలవు. ఇచట పార్వతీ పరమేశ్వరులకు యిరువురికి ప్రత్యేక పూజలు చేయుదురు. ఇచ్చటి వీరి మహత్మ్యము చెప్పుట కలివిగాని వింత

[illegible] "మొలగంగల" యనుపేరుతో గొప్ప ఉత్సవము జరుగుచుండుట యొక విశేషము. రెండు గ్రామములవారును పంట పొలములకు వర్షము లేక బాధపడు సమయమున ఈ "మొలగంగల" ముఖ్యముగా చేయుదురు. ఈ గంగల జరుపుటకు పూజాద్రవ్యములు ఈదల్ చెర్వుపల్లెలో యుండు అయ్యావార్ల ఇంటి నుండి తీసుకొని వెళ్ళి పూజలు జరుపు ఆచారము యిప్పటికిని యున్నది. వారే పూజా ద్రవ్యములు గంపలలో నుంచుకొని దేవర వద్దకు తీసుకొని రావలెను. అట్లు వర్షము లేని సమయమున ఈ జాతర చేయుదురు. ఆ రోజు యెంత ఎండలు కాయుచున్నను. పూజలు ముగించుకొని తిరిగి వచ్చు సమయమునకు అందరూ వర్షముచే తడిసి ముద్దయై వచ్చెడివారు. అందులకే గంగలకు వచ్చు ప్రతివారును గొడుగులు తెచ్చుకొనెడివారు. ఈ వింతను నేను యెన్నయో పర్యాములు చవిచూచి అనుభవించి యున్నాను. ఇది రెండు గ్రామ ప్రజలందరూ అనుభవించి యెరిగియున్న విషయమే.

ఈ గంగలకు మొట్ట మొదట గ్రామధికారులైన వేలుకూరి వెంకట్రాయ పిళ్ళెగారు, శ్రీతలపోల తిమ్మానాయుని వారును గ్రామ పెద్దల సంప్రతింపులతో చందా పట్టీలను వారి వారి తాహతుకు తగిన రీతిగా నిర్ణయించి రెండు గ్రామములు అనగా పదమూడుకు గ్రామములు కలసి వసూలైన ద్రవ్య, ధాన్యములతోను, పూజా ద్రవ్యములతోను ఈదల్ చెర్వు పల్లె యందుండు అయ్యావార్ల ఇంటి నుండి మేళతాళ వాయిద్యములతోను, బాకాలు, తప్పెటలతోను నిర్ణయించుకొన్న దినమున పెద్దలందరూ అనుసరించగ అనుమల బండకు దక్షిణపు వైపున కొలువుతీరి యున్న శ్రీ పార్వతీ పరమేశ్వరుల వద్ద చేరెడివారు. అనుమల బండపై నున్న గుడికి ఉత్తరపు వైపున పల్లపు ప్రదేశములో గల కోనేరులోని జలముతో శ్రీ పార్వతీ గురప్పస్వాములకు అభిషేకము చేయవలెను. ఈ తీర్థమే యిప్పుడు అమరతీర్థమై యొప్పారుచున్నది. ఈ గంగలలో జంతు బలులు కూడా యిచ్చెడివారు. అచటికి రెండు గ్రామములలో ఇంటికి ఒకరు లేక ఇద్దరు వంతున వచ్చిన జనసమూహమునకు సరిపోవు భోజన సదుపాయములకు కావలసిన సామగ్రితో సహా చేరెడివారు. అందరూ ఆరోజు చుచియై డప్పులు, బాకాలతో, మేళ తాళాలతో ఊరేగింపుగా గ్రామాధికారులు, పెద్దలు, ప్రజలందరు అనుమల బండ చేరెడివారు. అట్లు చేరిన తరువాత స్వాములకు అభిషేకము చేయుటకై వివాహముకాని, నిర్మలమైన, భక్తి గలిగిన యువకులు అనగా పండ్రెండు సంవత్సరముకు పైబడిన యిరువది సంవత్సరములకు లోబడి యున్నవారు అమరతీర్థమునకు పూజగావించి తదుపరి కోనేరులో స్నానమాచరించి, ఐదుమందికాని, ఏడుమందికాని, తొమ్మిది మందికాని బేసి సంఖ్యలో యుండి బిందెలతోగాని, కడవలతోగాని నూట ఒక్క బిందెల జలముతో

పార్వతీ పరమేశ్వరులను బండ పేటుపై నుంచి అభి... [illegible] ...న్న యున్న పూజారులు మంగళ వాయిద్యములతో పూజా విధానమును నిర్వర్తించిన తరువాత దేవ దేవేరులకు నైవేద్యములను, జంతు బలులను యిచ్చెడివారు. తదుపరి భోజనాధులన్నియు సిద్ధమగుటకు రాత్రి యేడు, ఎనిమిది గంటల టయమగును. వంటలు, దివిటీలు, లాంపులు వెలుతురులో అందరూ సహ పంక్తి భోజనము చేయుదురు. భోజనము చేయుటకు మునుపే ఆకాశములో మేఘములు క్రమ్ముకొని వర్షసూచనలు కనుపించును. కొన్ని సమయములలో వర్షములోనే భోజనాధులు చేయవలసి వచ్చును. ఇచ్చటికి వచ్చు వారందరూ గొడుగులు, లైట్లు తెచ్చుకొందురు. భోజనాధులు పూర్తి కాకముందే వర్షము ప్రారంభించును. ఆ నిశిరాత్రిలో, వర్షములో దారి తెలియక లాంపులతోను, గొరివి కట్టెల దివిటీలతోను తడుస్తూ యెలాగో తంటాలుపడి వారి వారి గృహములు చేరెడివారు. ఉదయమున నిదురలేచినది మొదలు వారి వారి అనుభవములు పగలంతియు చెప్పుకొని ఆనందించెడివారు. నేనును నా మిత్రులు అందరూ ప్రత్యక్షముగ అనుభవించిన విషయమేయిది. ఈ వింత విషయములు అనుభవించిననే గాని వివరించుటకు అలవికాదు.

ఇట్టి పుణ్యస్థలములో ఆణిముత్యమువలె ప్రకాశించు అరుణగిరికి పశ్చిమమున క్రింద రెండు పెద్ద పెద్ద బూరుగ వృక్షములుండెడివి. ఇవిగాక బండ క్రింద వైపు లక్షల విలువజేసెడి బూరుగ వృక్షములుండెడివి. ఇప్పుడివి అదృశ్యమైనవి. పశ్చిమ వైపున నున్న ఒక పెద్ద బూరుగ వృక్షము క్రింద అక్కదేవతలు, సప్త కన్నికలు ఉన్నారు. అచ్చట యిప్పటికిని అక్కగారి దేవతల విగ్రహములు ప్రత్యక్షముగా నున్నవి. ఈ వృక్షము క్రింద ఉన్న దేవతల వద్దకు పోవుటకు యిప్పుడు కూడా అందరూ భీతి జెందుదురు. ఇచ్చటి ఈ దేవతలు చాల మహిమగలవారనియు, ఈ దేవతలకు కూడ అరుణగిరిలో యున్న అమర తీర్థములోని జలముతోనే అభిషేకించి పూజలు జరిపెడివారు. ఈ అక్క దేవతలు ఈ అరుణగిరి అమర తీర్థములో జలక్రీడలాడుదురని ప్రతీతి. కోనేటిలో జలక్రీడలాడునపుడు సేద దీర్చుకొనుటకు అందు ఒక శిలకూడా యున్నది. ఆ శిలపైనే సేద తీర్చుకొంటూ ఒకరి నొకరు కవ్వించుకొంటు ఆనందించెడివారని కొందరు తెలియజేయుచున్నారు. ఈ అక్క దేవతలకు పూజలు ప్రజలందరూ చేసికొనెడివారు కారు. వీరిని పూజించెడి సంప్రదాయముకలవారు మాత్రమే పూజలు చేసి తమ కోర్కెలు తీర్చుకొని తరించెడివారు. ఆ సంప్రదాయము కలవారు దేవతలకు పూజలు చేయురోజు ఇతరులెవ్వరు వారి ఇండ్లకు పోవుటకు బయపడుదురు. ఆ ఆదిశక్తి అవతారములైన ఈ దేవతల యొక్క మహిమలు అందరికి తెలిసినవే కదా!

...ల్లో [illegible] యున్న అమర తీర్థము చాల మహిమాన్వితమైనదని చెప్పకనే తెలియజేయున్నది. ఎట్లన అన్ని పుణ్యక్షేత్రములలో యే యొక్క దేవునకుగాని, దేవతకుగాని కొన్నిగాని, యెన్నియోగాని తీర్థములుండును. శివాలయములందుగాని, విష్ణు ఆలయములందు గాని కొన్ని పేర్లతో కొన్ని తీర్థములున్నవి. ఉదాహరణకు శ్రీ వెంకటేశ్వరస్వామికి మూడు వందలా అరవై ఆరు తీర్థములున్నట్లు పురాణములు తెలుపుచున్నవి. కాని యిచ్చట అందుకు విరుద్ధముగా ముగ్గురు దేవతలకు చేరి ఒకే తీర్థమై వెలుగొందుచున్నది. ముగ్గురు దేవతల యొక్క మహిమతో ఉద్భవించిన ఈ కోనేటి తీర్థము పరమ పవిత్రజలమై పంచగంగ తీర్థములతో సమానమైనందున భక్తులయొక్క పాపములను పారద్రోలి పుణ్య ఫలమును సంక్రమింప జేయుచున్నది.

ఇంతటి మహత్తు గలిగిన అనుమగిరి అరుణగిరిగా ముగ్గురు దేవతల యొక్క గొప్ప దివ్యశక్తి చేతను, అమర తీర్థము యొక్క మహిమ చేతను దివ్య పుణ్యక్షేత్రమై వెలుగొందు చున్నది. "ఓమ్" కారమునందు అనగా "ఓమ్" కారశబ్దము త్రిమూర్తులవలె మూడు అక్షరములతో కూడిన వేద వేదాంత సార దివ్య శబ్దము. అట్టి సృష్టి, స్థితి, లయలతో కూడిన అనగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో కూడుకొన్న అనంత శక్తివంతమైన "ఓమ్" కారములో మొదటి అక్షరము "అ" కారము. రెండవది 'ఓ' కారము. మూడువది "మ్" మకారము. త్రిమూర్తి స్వరూపమైన, ప్రణవ మంత్రమైన "ఓమ్" కారమునందు మొదటి అక్షరము "అ" కారముగా యున్నది. ఇట్టి అకారములు మూడు చేరిన ఈ దివ్య పుణ్యక్షేత్రమే నేడు అరుణగిరియై అలరారుచున్నది. ఒక్క అకారమునకే యింత దివ్యశక్తియున్న, ఇక మూడు "అ" కారములు కలయికకు గల దివ్యశక్తి అనంతము. ఇందుకు నిదర్శనముగా మొదటి "అ కారము అనుమలబండ, రెండవ "అ" కారము అక్కగారి దేవతలు, మూడవ "అ" కారము అమర తీర్థము. అమర తీర్థము అనగా అమరులకు (దేవతలకు) ప్రీతికరమైన తీర్థము అని, మరియు ఈ తీర్థము సేవించిన మరణము లేదనియు, అనగా ఈ శరీరమునకే గాని ఈ ఆత్మకు చావు పుట్టుకలు లేవనియు అర్థము. ఇటువంటి మూడు అకారముల చేత యొప్పుచున్న అనుమగిరి, అరుణగిరిగా అవతరించి అందుగల అమర తీర్థము సేవించిన మరుజన్మ లేక ముక్తి పొందగలరని భావము. ఇట్టి అరుణగిరిపై వెలసిన మయూర వాహనుడైన శ్రీ ఆరు ముఖముల స్వామియే శ్రీ సుబ్రహ్మణ్యస్వామి.


అరుణగిరికి దక్షిణపు వైపున నున్న ఉమా మహేశ్వరుల యొక్క ముద్దు బిడ్డడే ఈ సుబ్రహ్మణ్య స్వామి. అనుమగిరిపై నున్న హరియు, దక్షిణపు వైపున నున్న హరుడును, ఈ యిద్దరి యొక్క ఆశీర్వాదబలముచే అరుణగిరిపై ఆదేవ సేనార్వక్షుడైన ఆరు ముగ స్వామియే శ్రీ వళ్ళీ దేవసేన సమేతముగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామిగ అవతరించెను.

సృష్టికే మూలపురుషులైన భవానీ శంకరుల యొక్క పాద [illegible] సృష్టి కుంట్ల పవిత్ర పుణ్యక్షేత్రమైనది. ప్రకృతి సిద్ధమైన దృశ్యములతోను, దైవ భక్తిని పెంపొందించే పుణ్య క్షేత్రముల దృశ్యములతోను, కను విందు చేయు శోభలతోను, వీనుల విందుగా వీచెడి మందమారుత సోయగముల చేతను, ఈ సృష్టి యొక్క పరమార్థమును కన్నులకు గోచరింపజేయుచున్నది. ఇట్టి అరుణగిరి పుణ్యక్షేత్రముగా నిర్మాణము గావింపజేసిన శ్రీ గుమ్మడి పాపయ్యగారి జీవితము, శ్రీ గుమ్మడి క్రిష్ణమూర్తిగారి జీవితము ధన్యమైనది. వారికి వారి కుటుంభమునకు ఆ దివ్య స్వరూపుడైన పరమేశ్వరుడు ఆయురారోగ్య ఐశ్వర్యముల నిచ్చి సదా బ్రోచుగాక.

శ్రీ వళ్ళీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి దివ్యపుణ్యక్షేత్రమై, భక్తుల కల్ప వృక్షమై, సకల మనో భీష్టములు నెరవేర్చు భక్త వత్సలుని సన్నిధానమే అరుణగిరి పుణ్యక్షేత్రమై అలరారుచున్నది. కనుక స్వామి భక్తులెల్లరు అరుణగిరి యాత్ర చేసి ఆకారుణ్యమూర్తి కడగంటి కరుణా కటాక్షము పొంది జీవితమున శాంతి, సౌఖ్య, ముక్తిని పొందగలరని ఆ శ్రీ అరుణగిరి సుబ్రమణ్య స్వామిని ప్రార్థించుచున్నాను.

ఓమ్ సర్వేజనాః సుఖినో భవంతు ఓమ్.

ఓమ్ తత్ సత్.



౨. పూర్వ పూజా విధానము

అనుమల బండపై నున్న స్వామి వారికి పూజా పునస్కారములు సక్రమముగా జరుప వలయునని గ్రామ పెద్దలందరు ఒక చోట చేరినపుడంతయు అనుకొనెడి వారే కాని దానిని సక్రమ మార్గమున పూజలు జరిపించి స్వామిని సేవించుటకు అనుకూలమైన వాతావరణము కలిగింపజేయువారు అప్పటిలో ఎవరును లేకపోయిరి. ఇచ్చట అనుమల బండపైననే కాక దక్షణపు వైపున శ్రీ గురప్ప స్వాములవారును, శ్రీ పార్వతీ అమ్మవారును కలరు. పడమర వైపున శ్రీ అక్కగారి దేవతలును గలరు. ఈ ముగ్గురి దేవతల పూజలు యే దేవతను సేవించవలయునని నను యేకముగా ముగ్గురు దేవతలకు పూజలు చేయుట ఆచారమై యున్నది. ఇచ్చట పూర్వము నుండియు పూజా విధానములు వంశ పారం పర్యముగ పూజలు చేయు వారే యిప్పటికిని చేయుచున్నారు. అందువల్ల పూజాకార్య క్రమములు వారి వల్ల నిశ్చయముగ ముమ్మాటికిని జరుగు విషయములే యిందు పొందు పరచడమైనది. పూజా విధానములో మొట్ట మొదట అమర తీర్థములోని పుణ్య పంచగంగా జలమైన గంగాదేవికి పూజలు సలుపవలెను. పూజలు జరిపిన తర్వాత అచట వెలసియున్న శివపార్వతులకు, అక్కగారి దేవతలకు శ్రీ వెంకటేశ్వర స్వామికి అమర తీర్థములోని జలముతో అభిషేకించవలెను. మొదట శ్రీ పార్వతీ గురప్పలకు అభిషేకించి పూజార్చనాది కార్యక్రమములు చేయుదురు. తరువాత అక్కగారి దేవతలకు అభిషేక పూజలు చేయుదురు. ఈ అక్కగారి దేవత పూజలు, పూజలు చేయు ఆచారముగలవారే ఈ కార్యక్రమమును చేసెడివారు. ఈ అక్కగార్ల పూజలు అందరూ పూజించెడివారు కాదు. ఆ రోజు పూజలు చేసుకొనెడివారి యిండ్లకు ఎవ్వరును పోవుటకు భీతి చెందుదురు. ఇలా అక్కగారి దేవతల పూజలైన తరువాత అనుమల బండపై వెలసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజలు జరిపెడివారు. కోనేటిలోని అమర తీర్థములతోనే శ్రీ వెంకటేశ్వరస్వామిని కూడ అభిషేకించిన తరువాత స్వామి వారి పూజాపునస్కారములు యదాతదముగా ధూప, దీప, నైవేధ్యములతో అరాధించెడివారు. ఇందులో శ్రీ శివ పార్వతులకు జేయు పూజలకు మాత్రము ఒక నియమము గలదు. పండ్రెండు సంవత్సరములకు పైబడిన యిరువది సంవత్సరములకు లోబడిన యువకులు ఐదు మందిగాని, ఏడు మందిగాని, తొమ్మిదిమందిగాని, పదకొండు మందిగాని దైవభక్తిగల వారైన సత్ప్రవర్తన గలిగిన వారుగాను, వివాహము కాని వారుగాను నుండవలెను. అటువంటివారు అమర తీర్థమునకు పూజలైన తరువాత ఆ కోనేటిలోనే స్నానమాచరించవలెను. స్నానానంతరము బిందెలతో లేక కడవలతో ఆ తీర్థమును తీసుక వెళ్ళి శ్రీ శివపార్వతులను అభిషేకించవలెను. ఇలా నూట ఒక్క బిందెలతో స్వాములను

అభిషేకించవలెను. అట్లు అభిషేకమైన తరువాత నియమ ప్ర[illegible]ముగ పూ[illegible] పూజలు సలిపి ధూప దీప నైవేద్యముల నొసంగెదరు. ఈ ముగ్గురు దేవతలలో యే ఒక్క దేవునకు పూజలు చేయవలయునన్న క్రమ పద్ధతిలో ముగ్గురు దేవతలకు అనగా పార్వతీ పరమేశ్వరులకు అక్కగారి దేవతలకు ఆపైని వెంకటేశ్వరస్వామికి పూజలు వరుసగా జరుపవలసినదేగాని యే ఒక్క దేవరకు మాత్రము పూజచేయు ఆచారము పూర్వము నుంచి కూడా లేదు. మూడు పూజలైన తరువాతనే మొక్కుబడి దేవునకు పూజలు చేసికొనవలెను. ఇది పూర్వము నుండి వచ్చు చున్నట్లు గ్రామ పెద్దల వలన తెలియవచ్చినది. ఆ పద్ధతియే యిప్పటికిని కనులార చూచి తరింపవచ్చును.

ఇట్లు గ్రామ పెద్దలు దేవతల పూజా విధానమునకై విచారమొందు సమయమున ఒకా నొక రోజు సూర్యోదయమునకు పూర్వమే కావడితో కూడ ఒక వ్యక్తి వచ్చి కరణముగారి ఇంటి పంచనున్న అరుగుపై కూర్చొని యుండెను. అతను కులమునకు చాకలియైనను భక్తితో తంబుర మీటుతూ తత్వములు పాడుకొంటూ కాలము గడిపెడివాడు. అతని పేరు చాకలి వెంకటముని నేను మట్లి వాండ్ల పల్లెలో యుండు ప్రాథమిక పాఠశాలలో చదువుకొనే రోజులవి. మా బడికి ఉత్తరపు వైపుననే వీరి గృహముండెడిది. ఆయన తత్వములు పాడునపుడు నేను వీరి పాటలను యెప్పుడూ వినుచుండెడివాడను. ఇతను అప్పుడప్పుడూ కావడి యెత్తుకొని రెండు గ్రామములలోని పల్లెలలో తిరుగుచుండెడివాడు. ఇతని కుమారుని పేరు ముని రత్నము. ఈ వెంకటముని నన్ను చూచినపుడెల్ల చాల ప్రేమగ పలుకరించెడివాడు. చూచుటకు యెర్రగా బ్రాహ్మణుని వలె యుండి ముఖముపై అమ్మవారికనుమలుండెడివి. ఆ కాలములో అనగా 1941, 1942 ప్రాంతములో గుడ్డలు ఇస్త్రీ చేయుపెట్టి (అయిరన్ బాక్సు) యిత నొక్కడే కలిగి యుండెడివాడు. రెండు గ్రామములలో మరెవరికిని లేదు. గ్రామములలోని పెద్దలకు యితనొక్కడే బట్టలు యిస్త్రీ చేసి యిచ్చెడివాడు. మాకునూ కూడ మా పాఠశాలలోని మా గురువు శ్రీ బాల గురవయ్యగారికి యితడే ఉచితముగా బట్టలు యిస్త్రీ చేసి యిచ్చెడివాడు. వీరి తరువాత శ్రీ శిద్దమనాయుడు ఉపాధ్యాయుడుగా రాగా వీరికిని బట్టలు యిస్త్రీ చేసి యిచ్చెడివాడు. కొంత కాలమునకు కావడి యెత్తిన తర్వాత అదియు మానివేసెను. నాకు యిప్పటికిని కనుల ముందే కనుపించుచు బాగా జ్ఞాపక మున్నది. ఇతని విషయమై నేను మా తండ్రిగారితో వెంకటముని వచ్చినట్లు తెలియజేసితిని. తరువాత మా తండ్రిగారును, చాకలి వెంకటమునియు యిరువురు కలసి అనుమల బండపై నున్న గుడి విషయమై మాట్లాడుచున్నట్లు నేను గ్రహించితిని. ఇంతలో ఆ గ్రామమున సబుగారైన తలపోల తిమ్మానాయుని వారు కూడ అచటికివచ్చిరి. వీరిరువురు ఆ యింటికి పడమర అనుకొని ఉత్తరపు వైపున ఉన్న అరుగుపై కూర్చొనిన తరువాత

[illegible] వెంకట్రాయ పెళ్ళైగారు మునసబు గార్కి అనుమల బండపై గల గుడి విషయమును గురించి మాట లాడుటకు వచ్చినట్లు తెలియజేసిరి. అప్పుడు చాకలి వెంకటముని కల్పించుకొని మీరిరువురు నా కొకసహాయము చేయవలయునని మనవి చేసుకొనెను. అనుమల బండపై నున్న శ్రీ వెంకటేశ్వరస్వామి గుడియందు తానుండుటకు అనుమతించవలెననియు, కావడితోవచ్చు ఆదాయముతో నేను అచటనే యుండి గుడిని శుభ్రముగా యుంచుకొని శక్తి కొలది పూజలు జరుపగలనని విన్నవించుకొనెను. అపుడు వారు అచ్చట యుండుటకు చాటైనను లేదు కదా! వర్షము వచ్చినపుడు ఎచ్చట ఉందువని ప్రశ్నించిరి. అందులకాతను అచట చాటు యేర్పచుకొను వరకు అనుమల బండకు పశ్చిమమున క్రిందనున్న గొల్లపల్లె లోయింటూ నా కార్యక్రమములు నడుపుకొందునని తెలియజేసికొనెను. తరువాత గ్రామాధికారులు ఈ విషయమై యింకనూ గల గ్రామ పెద్దలతో సంప్రతించియే విషయము నీకు తెలియజేయుదుమని తెలిపిరి. ఈ సంభాషణ అంతయు నా యెదుటనే జరిగినది. గాన సంభాషణ వివరములు నా స్వానుభవముతో మీకు తెలియజేయుటకు సంతసించుచున్నాను. మా తండ్రి అట్టి పవిత్ర స్థలమున గుడి కట్టవలెనని యెన్నియో పర్యాయములు చెబుతూ యుండెడివారు. ఇచ్చట గ్రామ మునసబుగారి ప్రస్తావన వచ్చినదిగాన వారి కుటుంబ విషయమై తెలియజేయవలసిన బాధ్యత నాపై నున్నది. వీరి కుటుంబమును గ్రామ కరణముగారి కుటుంబమును యేక కుటుంబమువలె నుండెడివారు. యే కుటుంబమందు యే శుభకార్యములు జరిగినను రెండు కుటుంబముల వారును పెద్దలు, పిల్లలు యేకమై అందరూ కలసి మెలసి సంతోషముగ కార్యములు జరుపుకొనెడివారు. వీరి నామము తలపోల తిమ్మానాయునివారు. వీరికి సహధర్మ చారిణులు యిద్దరు. పెద్ద భార్యపేరు చిన్నమ్మ నాయకురాలు. చిన్న భార్యపేరు కొండమ్మ నాయకురాలు. నిజమున కామెగుణగణములు కొండకే పోల్చవచ్చును. పెద్ద భార్యకు ఒక కుమార్తెయు, చిన్న భార్యకు ముప్వురు కుమారులు ఒక కుమార్తెయు కలరు. వారి పేర్లు వరుసగా చెంగమనాయునివారు, బొజ్జిమ నాయునివారు, చెంగల్ రాయప్పనాయునివారు, లక్ష్మీ దేవమ్మ, రాజమ్మ అను నామములు గలిగి, ఐదుగురు సంతానమై యుండిరి. ఇందు స్థలపురాణ మందు తెలిపియున్న నా బాల్యమిత్రులు, సహచరులు అయిన శ్రీ తలపోల చెంగల్ రాయప్పనాయనివారు వీరి మూడవ కుమారుడు. వీరి సతీమణి శ్రీమతి చెల్లెమ్మ నాయకురాలు. వీరికి ముగ్గురు సంతానము. విజయసారథి, ప్రతాపసింహ, మంజుల యనివీరి నామములు. గ్రామ కరణముగారి కుటుంబ వివరములు ఉపోద్ఘాతమునందే వివరించితిని కాన యందు పొందుపరచలేదు. వీరిరువురు గ్రామాధికారులు యెల్లప్పుడు కలసి మెలసి ఆదర్శ గ్రామాధికారులుగ జిల్లాలోనే పేరుగాంచిరి. వీరు ఉత్తమ గ్రామాధికారులుగా కలెక్టరుగారు. జమాబంధీ సమయమున

బంగారు ప్రశంశా పత్రములనిచ్చి గౌరవించి యున్నారు [illegible] తార్కాణము.

చాకలి వెంకటముని కావడి యెత్తుకొని రోజు వచ్చి అనుమల బండపై నున్న గుడి విషయము మాటలాడి పోవుచుండెడివాడు. మా తండ్రిగారు అనుమల బండపై ఆలయమును నిర్మించిన చాల బాగుండునని అప్పుడప్పుడు చెబుతూ యుండెడివారు. ఇట్లు కొన్ని దినములు జరిగిన తదనంతరము చాకలి వెంకటమునియు, కరణము గారును, మునసబుగారును చాలాసేపు మాటలాడుకొన్న తరువాత వెంకటమునికి ఆ గుడి బాధ్యతలను అప్పగించుటకు నిర్ణయించుకొనిరి. వెంకటముని కావడి యెత్తుకొని పల్లెలో తిరిగి సాయంత్రమునకుగాని, మధ్యాహ్నమునకుగాని గొల్లపల్లెలో చేరవలెను. ఉదయము గుడిలో పూజలు చేసుకొనునట్లును, గుడిని శుభ్రముగా నుంచుకొని గుడి అభివృద్ధికై పాటు పడునట్లును తీర్మానించి అనుమతి నొసంగిరి. అనుకొన్న ప్రకారము కొంత కాలము జరిగెను. కానీ గుడి విషయమై ఎవరును పట్టించుకొనలేదు. రాను రాను మరికొంత కాలమునకు చాకలి వెంకటముని పూజాకార్య క్రమములను కూడా సరిగా నిర్వర్థించలేక పోతూ వచ్చెను. రాను రాను గొల్లపల్లెలో యుండుట కూడ తగ్గించి స్వంత గృహము నందే యుంటూ వచ్చెడివాడు. బండపైకి పోవుట కూడ మానివేసెను. ఇలా కొంత కాలమునకు గ్రామాధికారియైన మా తండ్రిగారును, తదుపరి మునసబు గారును ఒకరి తర్వాత ఒకరు శివలోక ప్రాప్తినలంకరించిరి. తరువాత వారి సంతానమైన వేలుకూరి రామచంద్ర పిళ్ళై గారును, మునసబుగారి మూడవ కుమారుడు తలపోల చెంగల్‌రాయప్ప నాయుని వారును గ్రామాధికారులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిరి. వారును తండ్రుల అడుగు జాడలలోనే పయనిస్తూ గ్రామ పురోభివృద్ధికి పాటుపడు చుండిరి.

ఇట్లు కొంత కాలము జరిగిన పిమ్మట గ్రామాధికారులు అనుమల బండ గుడి విషయమై యేదో యొక ప్రయత్నము చేయనెంచి చాకలి వెంకట మునిని పిలిపించి విచారించగా నేను గుడిని వదలక సక్రమముగా చూచుకొనునట్లు చెప్పెడువాడే కానీ కార్యములు నెరవేర్చలేక పోతూ వచ్చెను. ఇటువంటి సమయమందే చాకలి వెంకటముని ఒక మహాశివరాత్రి పర్వదినమున అనుమగిరిపై ఉత్సవము చేయదలచి రెండు గ్రామములందును చందాల రూపమున కొంత సొమ్ము వసూలు చేసుకొని గ్రామాధి కారుల వద్దకు వచ్చి తన నిర్ణయమును తెలిపెను. అందుకు వారును సంతోషించి వారును యింక కొంత ధనమును సేకరించి మహాశివరాత్రి వుత్సవమును, జాగారమును రెండు గ్రామముల వారును కలసి సంరంభముగా ఉత్సవ వేడుకలు పూర్తి చేసిరి. కరెంటు లేనందువల్ల పెట్రమాక్సులైట్లతోను, మైకులతోను, భజనలతోను


[illegible]తో జాగారము జరిగినది. అప్పుడు అచట ఆ దేవ దేవుని మహిమలు కొన్ని నిదర్శనముగా జరిగినవి. అది యెట్లన ఈదల్ చెర్వుపల్లెలో యుండు బాలి శెట్టి గురప్ప అనునతను జాగరణ చేయుటకు నిర్ణయించుకొని గుడి యున్న ప్రదేశము లోపల కూర్చొని యుండి జాగరణ సమయమున అటులనే కనులు మూతలు పడి నిదురించెను. అంతలో శ్రీ నందీశ్వర స్వామి కలలో కనుపించి గురప్పను తరుముకొనెను. అట్లు నందీశ్వరుడు తరుముకొని రాగ గుడి చుట్టును మూడు పర్యాయములు తిరిగి వెనుకకు చూడగా శ్రీ నందీశ్వరులు కనుపించలేదు. అంతలో అతనికి తటాలున మెలుకవ గలిగి తను చేసిన తప్పును తెలిసికొని, తన తప్పును మన్నించమని గుడిని మూడు పర్యాయములు ప్రదక్షణ చేసి వేడుకొనెను. కొంతమందికి దయ్యములు వచ్చి జుట్టు విరబోసుకొని గుడి ప్రదక్షణము చేయుచుంటే, కొంతమంది మౌనముగా ఊగుతూ తిరుగుతుంటే, కొందరు అరుస్తూ, కొందరు పాడుతూ తిరుగుతుంటే మరికొందరు ఏడుస్తూ మరికొందరు నవ్వుతూ తిరుగుతుండేవారు. ఇటు వంటి వారికి స్వామివారి విభూతి పెట్టగానే శాంతించేవారు. ఈ తంతు యిప్పటికిని జరుగుతునే యున్నది. ఇలా రాత్రియంతయూ కోలాహలముగ శివరాత్రి జాగరణ పూర్తి చేసిరి. అప్పటి నుండియు యిప్పటి వరకును మహా శివరాత్రి ఉత్సవము జరుగుచునే యున్నది.

అప్పటి నుండి మహాశివరాత్రి సమయములో అనుమగిరిపై ఉత్సవములు పూజా పునస్కారములు జరుపుకొంటూ భక్తులు తమకోర్కెలను దీర్చుకొంటూ తరించు చుండిరి. ఇట్లు కొంతకాలము జరుగగా చాకలి వెంకటముని బండపైకి పోవుటయే మానుకొనెను. ఇది తెలిసి గ్రామాదికారులైన శ్రీ రామచంద్ర పిళ్ళై గారును, శ్రీ చెంగల్‌రాయప్ప నాయుని వారును వెంకటమునిని పిలిపించి విచారించిరి. గుడి విషయమై ప్రస్తావించగ శ్రీ గుమ్మడి పాపయ్య గారైనచో ఈ పనిని నెరవేర్చగలరనియు వారిని పిలిపించి గుడి విషయములు వారికి అప్పగించిన కార్యము నెరవేర్చగలరనియు తెలిపెను. ఆ తరువాత గ్రామాధికారులు శ్రీ గుమ్మడి పాపయ్యను రప్పించి చాకలి వెంకటమునికి కూడా తెలియజేసిరి. శ్రీ గుమ్మడి పాపయ్యగారు మా యింటికి అప్పుడప్పుడూ వచ్చి పోతూ యుండెడివారు. నాసహెూదరుడు శ్రీ రామచంద్ర పిళ్ళై గారు గ్రామ కరణమై నందున శ్రీ పాపయ్యగారు మాకు చిర పరచితులే యేశుభ సమయ మందు మా స్వగృహమునకు విచ్చేసినో, ఏ ఆది పరాశక్తి ఆవహించినదో గాని, అనుమల బండ దేవాలయ విషయము ప్రస్తా వించుటకు పూనుకొనిరో, ఆ సుభసమయము, శుభ ముహూర్తమును ఆ పరబ్రహ్మ స్వరూపుడైన పరమశివుడే కల్పించి యుండునని నిశ్చయముగా తెలియుచున్నది. అనుమలబండ దేవాలయ విషయమై కరణముగారును, మునసబుగారును అట్టి శుభ సమయమున శ్రీ గుమ్మడి పాపయ్యగారితో మొట్ట మొదట ప్రస్తావించిరి. అప్పటిలో

గ్రామాధికారులు యెప్పుడు యేలాటి గ్రామ ప్రతిపాదనలు [illegible] గౌరవించెడివారు. కరణము గారు గ్రామ మనసబుగారు లేనిదేయే పనియు చేసెడివారు కాదు. అందుపై కరణముగారైన వేలుకూరి వెంకట్రాయపిళ్ళెగారు పెద్దల అనుమతితో చాకలి వెంకటమునికి అనుమలబండ దేవాలయ భాద్యతలు అప్పగించినట్లును, అతను కాలక్రమేణా తన బాధ్యతలను విస్మరించు చున్నట్లును అన్ని విషయములు శ్రీ పాపయ్యగారికి వివరముగా తెలిపిరి. ఇది మంచి సమయమనియు ఆ దేవాలయ బాధ్యతలు స్వీకరించమనియు శ్రీ పాపయ్యగారిని కోరిరి. ఈ విషయమును గ్రామములోని పెద్దలతో కూడ సంప్రతించి వారికి తెలుపు నటుల గ్రామాధికారులు తెలియజేసిరి. అప్పటి నుండి శ్రీ పాపయ్యగారిని పట్టు విడువక పలు మారులు ప్రస్తావించెడివారు. శ్రీ పాపయ్యగారు కూడ ఈ సమయమును సద్వినియోగము చేసుకొనదలచెను.

శ్రీ గుమ్మడి పాపయ్యగారును దైవభక్తి పరాయణుడు. గీతా పఠనము నందు ఆశక్తిగలవారునై యుండెడివారు. శ్రీ పాపయ్య గారికి శరీర దారుఢ్యము, ఆరోగ్యము బాగుగా నున్నప్పటికిని కర్మానుసారముగ పార్శ్వవాతము అనుజబ్బువచ్చి ఆయనను పీడించు చుండెను. అట్టి తరుణములో శ్రీ పాపయ్యగారు తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి మ్రొక్కుకొనెను. తన జబ్బును నయము చేసిన ప్రతి యేడు శ్రీ స్వామివారికి కావడి యెత్తునట్లు మ్రొక్కుకొనెను. అప్పటి నుండి తన జబ్బు క్రమేణా తగ్గుతూ రాగా రాగా నయము కాసాగెను. అప్పటి నుండి తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామికి ప్రతి యేడు అనన్య భక్తి ప్రపత్తులతో కావడి ఎత్తి స్వామివారిని సేవించెడివారు. ఊరిలో యెవరు కావడి యెత్తినను శ్రీ పాపయ్యగారు కూడ అచటికి వెళ్ళి వారి కావడికి పూజలు చేసుకొని వచ్చెడివారు. ఇలా కొంతకాలమునకు అతని యందు స్వామి భక్తియు పెంపొందసాగెను. ఆరోగ్యము కూడ బాగుగా కుదుట పడసాగెను. ఇటువంటి సమయములోనే గ్రామాధికారులు శ్రీ రామచంద్రపిళ్ళెగారును, శ్రీ చెంగల్‌రాయప్పనాయుని వారును వీరిని పిలిపించి అనుమలబండ ఆలయ విషయమై ప్రస్తావించడము జరిగినది.

శ్రీ పాపయ్యగారు నా చిన్న తనమునుండియు నేను బాగుగా యెరిగినవారె. వీరును చాకలి వెంకటముని యున్న యూరి యందే యిద్దరూ నివసించెడివారు. వీరు క్రొత్తగా ఈ ఊరు వచ్చి చేరుటవల్ల జీవనాధారమునకై ఒక చిల్లర కొట్టును, నూనె గానుగను యేర్పాటు చేసుకొని జీవనము సాగించు చుండెడివారు. అప్పటిలో రెండు గ్రామములందును నూనె గానుగ లేనందున యెప్పుడు చూచినను విరామము లేక గానుగ శబ్దము వచ్చుచునే యుండెడిది. వీరికిని, నాకును చిన్నతనముననే పరిచయమగుటకు గల కొన్ని విషయములను తెల్పెదను. పాఠకులు దీనిని అతిశయోక్తిగా



...నకిది యదార్థము. నేనును నా సోదరుడు, ...ణులు, మునసబుగా... కుమారులు, కుమార్తెలు అందరూ కలసి ప్రాథమిక పాఠశాలలో చదువుకొనెడి వారము. మా పాఠశాల శ్రీ పాపయ్యగారు కాపురమున్న మట్లివారి పల్లెలోనే యుండెడిది. అప్పటిలో యగవూరు, దిగవూరు రెండు గ్రామములకు చేరి ఈ పాఠశాల ఒకటియే యుండెడిది. చుట్టు పట్ల మూడు నాలుగు కిలోమీటర్ల దూరము వరకు యిది ఒకటే పాఠశాల. శ్రీ పాపయ్య గారి గృహము మా బడికి పశ్చిమ దిశయందుండెడిది. వీరి గృహమునకును, మా బడికిని మధ్య కాళీస్థలములో గానుగను నిర్మించి యుండిరి. పాఠశాలలోని మాకందరికి ఆగానుగ శబ్దము క్రిష్ణాయను శబ్దమువలె కిర్రుమను శబ్దము మా చెవుల యందు విరామము లేక వినిపించు చుండెడిది. మేమందరము విరామ సమయము యెప్పుడు వచ్చునాయని యెదురుచూచెడివారము. యెందు వలననగా గానుగ అడుట పూర్తియైన తరువాత గానుగ నూనెయు, పిండియు తీసి వేసిన తరువాత మిగలిన నున్నటి నూగులపిండిలో బెల్లము వేసి మా కందరికి పంచెడివారు. సమయమునకు లేకున్నను శ్రీ పాపయ్యగారు తీసి వుంచియైనను బడి వదలిన తరువాత పిల్లలకు పంచెడివారు. ఇది చాల మధురాతి మధురముగాను, రుచిగాను యుండి తినుటకు యెంతయో బాగుండును. నేను మాత్రము బడి వదలిన తరువాత అచటనే యెక్కువగా యుండెడివాడను. గానుగపై కూర్చొని యెద్లను తోలెడివాడను. నాతో కూడ శ్రీ పాపయ్య గారి పిల్లలు కూడ కూర్చొనెడివారు. అది కిర్రుమని శబ్దము చేయుచు క్రిందికి, పైకి లేచి పోవుచూ మనస్సుకు తేలి పోవుచున్నట్లు గాను, ఉల్లాసముగాను ఆనందించెడివారము. ఇది మా చిన్నతనములో మరువరాని అనుభూతి. ఇదియునుంగాక వారి చిల్లర కొట్టునందు తిను బండారములు కూడ యుండెడివి. ఆ వూరి యందు అప్పటిలో యిది ఒక్కటే చిల్లర కొట్టు యుండెడిది. కొట్టుకై వెళ్ళినపుడు వారి గృహమందు నిర్విరామముగా వెలిగెడు జ్యోతిని చూచెడివాడను. ఆ జ్యోతి యిప్పటికిని భాకరాపేటలో వారి గృహమందు ప్రకాశించుచునే యున్నది. వీరి యింటిపేరు గుమ్మడి, నామము పాపయ్యగారు. వీరి ధర్మ పత్ని వెంకటమ్మగారు, వీరి సంతానము యిద్దరు పుత్రులు, నలుగురు పుత్రికలు, పెద్ద కుమారుడు నారాయణ, చిన్నకుమారుని పేరు కృష్ణమూర్తిగారు, కుమార్తెలు లక్షుమమ్మ, శిద్దమ్మ, గోవిందమ్మ, శ్రీ క్రిష్ణమూర్తి గారి సతీమణి శ్రీమతి ప్రభావతమ్మగారు వీరికి ముగ్గురు పుత్ర సంతానము. వీరు శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామివారి వరప్రసాదులే. వీరి నామములు వరుసగా దేవ ప్రసాద్, రజని సత్యవర ప్రసాద్, దినకర ప్రసాద్‌లు.

ఒక శుభ సమయమున కరణము గారును మునసుగారును చాకలి వెంకటమునిని రప్పించి, శ్రీ పాపయ్యగారికిని తగు సమయమున చేరునట్లు తెలియజేసియుండిరి. ఈ

నలుగురు ఆ సమయమున చేరి గుడి పూజా[క ... [torn] ...నలు ... నిర్ణయమునకు రాలేకపోయిరి. ఏలయన చాకలి వెంకటమునియే దీనికి ప్రాకుల... వ్యక్తియని, కారణమైన వ్యక్తియైనందున, అనగా అతని ఉత్సాహము వల్లనే మా తండ్రి వెంకట్రాయ పిళ్ళెగారు, తలపోల తిమ్మానాయుని వారును అతనిని పూజారిగా నిర్ణయించి యుండుటవల్లను, అతనిని వదలుటకును వారికి మనసొప్పలేదు. అప్పుడు శ్రీ పాపయ్య గారే కల్పించుకొని చాకలి వెంకటమునిని తనకు సహాయముగ వుండునట్లును, అనుమల బండపై నున్న గుడిని తాను సేవించుతూ ఆలయ పురోభివృద్ధికి పాటుపడునట్లును వడంబడిక జరిగి యిద్దరూ కలసి స్వామిని సేవించుచుండిరి. అప్పటి నుండియు చాకలి వెంకటముని శ్రీ పాపయ్య గారికి సహకరించుచు పర్వ దినములలో పూజార్చనాది కార్యక్రమముల నెరవేర్చుచుండిరి.

అనుమల బండపై నున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి స్థానములోనే ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహముంచి ఆ వాహన చేసినప్పటినుంచి మహా శివరాత్రికి, ఆడికృత్తికకు అనుమగిరిపై ప్రత్యేక ఉత్సవములు చేసుకొని భక్తులు తమ కొర్కెలను దీర్చుకొంటూ తరించు చుండిరి. ఇట్లు కొంత కాలము జరిగిన పిమ్మట అనుమల బండ అనుమగిరిగా నామాంతరము జెందినదై 1991 సంవత్సరములో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి శ్రీ వళ్ళీ, దేవసేన సమేతముగా మూల విగ్రహములతో ప్రతిష్ఠింపబడిన తరువాత అనుమగిరి అరుణగిరిగా నామాంతరము జెందినది. అప్పటి నుండి యిప్పటి వరకు శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామిగా నిత్య, కృత్య పూజార్చనాదులు, నైవేద్యములతో జరుగుచునే యున్నది.

ఓమ్ లోకాస్సమస్తా స్సుఖినోభవంతు

ఓమ్ తత్ సత్

...సుబ్రహ్మణ్యస్వామి అవతరణ


పెద్దల నిర్ణయ ప్రకారము అనుమగిరిపై వెలసి యున్న స్వామి వారికి చాకలి వెంకటముని పూజా విధాన కార్యక్రమములు సరిగా నిర్వర్దించలేకపోవుటచే గ్రామదికారులు పిలిపించి విచారించిరి. అప్పుడు చాకలి వెంకటముని సలహా మేరకు అనగా మా ఊరిలోనే కాపురముంటున్న శ్రీ గుమ్మడి పాపయ్యగారు భక్తి తత్పరుడనియు, దైవ భక్తి కలవాడనియు, ఆలాంటి వారికి ఈ పనిని అప్పగించినచో అతనైనను ఆలయ నిర్మాణమునకు పూనుకొనగలరని గ్రామదికారులకు విన్న వించుకొనెను. అంతట గ్రామాధికారులు శ్రీ గుమ్మడి పాపయ్యగారిని పిలిపించి గుడి విషయమై ప్రస్తావించిరి. భక్తి తత్పరుడైన శ్రీ పాపయ్యగారు అప్పటికీ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి భక్తుడై తిరుత్తణికి కావడులు చెల్లించుకొనుచుండెను. ఆ గుడిని గుడి కార్యక్రమములు పూర్తిగా నా కప్పగించినచో అచ్చటి పూజా విధానములను చూచుకొంటూ ఆలయ నిర్మాణము గావించుటకు ప్రయత్నించగలనని తెలిపిరి. అప్పుడు గ్రామాధికారులు చాకలి వెంకటమునిని కూడ శ్రీ పాపయ్యగారికి సహాయముగా యుండునట్లును, గుడిని అభివృద్ధి చేయుటకు సహకరించునట్లును నిర్ణయించిరి. ఇలా కొంత కాలము జరిగిన పిమ్మట పూజలయందు యిద్దరికి మనస్పర్ధలు కలిగి యిద్దరు విడిపోయిరి. అట్లు విడిన చాకలి వెంకటముని అనుమగిరికి క్రింద ఉత్తరపు వైపున పడమర దిశయందు చిన్న గుడి కట్టుకొని కావడితో జీవనము సాగించు చుండెను. ఇందుకు నిదర్శనముగా పూజలు చేసుకొనుటకు మా బావగారైన శ్రీ మధురాంతకం దొరస్వామిగారు వెంకటమునికి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి పెద్ద పటము నొకదానిని బహుకరించి యుండిరి. ఇప్పటికిని గిరికి క్రింది భాగమున ఆ గుడియున్నది.

అటుపై శ్రీ గుమ్మడి పాపయ్యగారు గుడిని వదలక పై నున్న స్వామివారిని సేవించుకొంటూ అది మొదలు ఆలయమును నిర్మంచవలయునని యెన్నియో ప్రయత్నములు చేసెడివారు. కాని అనుకొన్న కార్యములు జరుగటలేదు. ఇలా కొంతకాలము వరకు ప్రయత్నములు విఫలము కాగ శ్రీ పాపయ్యగారు యిచటయేదో యొక గొప్ప మార్పును తీసుక రావలయుననియు, లేనిచో ఆలయ నిర్మాణము చేయుటకు సాధ్యము కాదని బావించి గ్రామాధికారులతో యీ విషయమై ప్రస్తావించిరి. శ్రీ తిరుత్తణ సుబ్రహ్మణ్యస్వామి భక్తుడైన పాపయ్యగారు ఈ పరిసర ప్రాంతములందు శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయము లేదనియు, ఇప్పుడున్నటువంటి దేవదేవుని స్థానములో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారిని ఆవాహన చేసిన ఆలయము కట్టుటకు వీలగుననియు లేనిచో యెంత కాలమైనను ఈ ఆలయము యిటులనే యుండుననియు

వారితో వాగ్వివాదము చేసి వారిని ఒప్పించి వా[illegible] ఇది యంతయు ఆ పరమాత్ముడు కల్పించినట్లుగ[illegible]తలంచి వారును యి[illegible] మహా శివరాత్రులకు, ఆడి కృత్తికలకు అన్ని పండుగ దినములందును పూజలు చేయుచునే యున్నాము కదా, అని వారును అందుకు సమ్మతించిరి. తదుపరి అందుపై శ్రీ గుమ్మడి పాపయ్యగారు సిమెంటుతో తయారు చేసి యుండునటువంటి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహమును తీసుకొనివచ్చి అను కొన్న ప్రకారము నిర్ణయించిన స్థానములో నిర్ణయించిన లగ్నమునకు ప్రతిష్టించి యదా తదముగ పూజలు గావించిరి. అప్పటి నుండి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పేరనే పూజలు జరుపుచుండిరి. ఇట్టి నిర్ణయము తీసుకొని అములు పరచిన కొన్ని దినములకే ఆడి కృత్తిక వచ్చినది. ఆ ఆడి కృత్తికకు శ్రీ గుమ్మడి పాపయ్య గారు శ్రీ తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామికి ప్రతియేడు చెల్లించు పూలకావడిని ఈ ఆడి కృత్తికకు అనుమగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామికే చెల్లించుటకు నిర్ణయించుకొనిరి. అనుకొన్న విధముగానే ఆ యేడు ఆడి కృత్తికకు మొట్ట మొదట శ్రీ గుమ్మడి పాపయ్యగారు అనుమగిరిపై వేంచేసిన శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామి వారికి కావడి మొక్కుబడి చెల్లించిరి. అప్పటి నుండియు శ్రీ స్వామివారికి ఒకొక్కరుగా కావడులను, మ్రొక్కుబడులను యితరులు కూడా చెల్లించుటకు పూనుకొనిరి. ఆ తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామివారి కావడులు కూడా యిచ్చటనే చెల్లించుట ముదావహము. అనుమ గిరికి దక్షణపు వైపున వెలసియున్న ఆ పార్వతీ పరమేశ్వరులే ఈ పరిష్కార మార్గము చూచించినట్లు ఆగ్రామ భక్త జనులు అంగీకరించిరి. ఈ నిర్ణయములు తీసుకొన్న కొన్ని దినములకే ఆలయ నిర్మాణమునకు శ్రీ గుమ్మడి పాపయ్యగారు పూనుకొనిరి. రాతి కట్టడమునకు కట్టడరాళ్ళును, పై మూతలకు బండలను తీసి కట్టడము ప్రారంభించుటకు కాంట్రాక్టుగా యేర్పాటుచేసిరి. దీనికగు ఖర్చు అంతయు తనే భరించునట్లు శ్రీ గుమ్మడి పాపయ్యగారు తెలిపిరి. ఇలా కొంత కాలము జరుగుసరికి రెండు గ్రామములోని వారే కాక యితర గ్రామములలోని వారు కూడా కావడులను చెల్లించుటకు వచ్చెడివారు. ఈ పూజాపునస్కారములకు గుడికి ఉత్తరపు వైపు పల్లములో యున్న కోనేటిలోని అమర తీర్థములతోనే మొదట స్వామిని అభిషేకించి పూజానంతరం కావడులను చెల్లించెడివారు. భక్తులు రావడము యెక్కువైనందున గ్రామాధికారులు శ్రీ గుమ్మడి పాపయ్యగారు కలసి, ఆగ్రామ పౌరోహితులైన శ్రీ చింతపల్లి గోపాలక్రిష్ణయ్య స్వామి వారిని కృత్తిక రోజున, మహాశివరాత్రి రోజున శ్రీ అరునగిరి సుబ్రహ్మణ్యస్వామికి పూజా కార్యక్రమములు చక్కగా జరిపించునట్లు లెలియజేసిరి. అందుకు శ్రీ చింతపల్లి గోపాల క్రిష్ణయ్య స్వామివారు సంతసించి ఈ పరిసర ప్రాంతములతో ఎచ్చటా శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయము లేదు. ఇచ్చట శ్రీ స్వామివారి ఆలయము నిర్మించు టకు నిర్ణయించుట నాకును చాల సంతోషముగా యున్నది. అదియును గాక ఇది నా

[illegible]బ్రహ్మణ్య స్వామి వెలయుట నా అదృష్టముగా [illegible] నేను నా విధిగా, నాశాయశక్తులా శ్రీ స్వామివారి పూజా కార్యక్రమములు జరిపి తరించునట్లు భక్తులకు తెలియజేసిరి. మా పౌరోహితులైన శ్రీ చింతపల్లి గోపాలక్రిష్ణయ్య స్వామివారు చాలనియమ, నిష్టాగరిస్టులు, దైవ భక్తులు, భక్తి చేతను, ధ్యాన నిష్ఠాదుల చేతను, తన దేహమును, మనస్సును, పరమ పవిత్రముగా జేసుకొన్న మహనీయులు, పూజ్య నీయులు. వారి స్వహస్తములచే శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి అభిషేక పూజలు జరుపుటచేత శ్రీ అరుణగిరిపై వెలసి యున్న శ్రీ కుమారస్వామి వారికి దైవ శక్తులన్నియు సంక్రమించి ఆస్థానమునకు మహత్తరమైన దివ్యశక్తులు సంక్రమించెను. అప్పటి నుండి ప్రతియేడు ఆడి కృత్తికకు, మహా శివరాత్రికి పరిసర గ్రామ ప్రజలు, భక్తులు అరుణగిరిపైన వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి కావడులు చెల్లించుకొంటూ తమ కోర్కెలను తీర్చుకొనెడివారు. శ్రీ గుమ్మడి పాపయ్య గారు శ్రీ స్వామివారి కైంకర్యములను ముందునిలచి స్వయముగా జరిపించెడివారు. అప్పటి నుండి శ్రీ స్వామివారి పూజాదికార్యక్రమములు శ్రీ పాపయ్యగారే స్వయముగా అంతయు భరించి చేయించెడివారు. ఈ తరుణములోనే వీరి రెండవ కుమారుడు శ్రీ గుమ్మడి క్రిష్ణమూర్తిగారు కాలేజి చదువులు పూర్తి చేసి పట్ట భద్రులైరి. ఆ తరువాత పోలీసు డిపార్టు మెంటునందు సబ్‌యిన్‌స్పెక్టరుగా ఉద్యోగమునందు నియమితులైరి. వీరికి చి॥ సౌ॥ శ్రీమతి ప్రభావతమ్మగారితో 1970 వ సంవత్సరములో వివాహమాయెను. తదుపరి తన ఉద్యోగ రీత్యా శ్రీ క్రిష్ణ మూర్తిగారు శ్రీమతి ప్రభావతమ్మగారితో ఉద్యోగమున్న చోటుననే కాపురముంటూ ఉద్యోగ ధర్మముననుసరించి తన డూటీని తాను సక్రమముగా నిర్వర్థించుచూ వచ్చిరి. వీరికి ఐదు సంవత్సరముల వరకు సంతానము లేకుండెను. వీరి తండ్రిగారైన శ్రీ పాపయ్యగారు తన కుమారునితో తనకు సంతానము కలుగునట్లు అనుగ్రహించమని ఆ అరునగిరి సుబ్రహ్మణ్యస్వామిని వేడుకొని, మ్రొక్కుకొనునట్లు తెలియజేసిరి. అదే విధముగా తండ్రి యొక్క ఆనతి ప్రకారము ఆయన ఆశీర్వాదముతో శ్రీ కృష్ణమూర్తిగారు తనకు సంతానము గలిగిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఆలయ నిర్మాణము గావింతునని మ్రొక్కుకొనిరి. వివాహమైన రెండు సంవత్సరముల తర్వాత శ్రీ పాపయ్యగారు తన కోడలు శ్రీమతి ప్రభావతమ్మ గారి చేత ప్రతి సంవత్సరము శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామికి సమర్పించు అభిషేక పూజాద్రవ్యములు సుమారు మూడు కిలోమీటర్ల దూరము కాలినడకన శిరస్సుపై నుంచుకొని వెళ్ళి శ్రీ స్వామివారి పూజలు చేయించి పుత్ర సంతానమునకై మ్రొక్కుకొని వచ్చెడివారు. ఇలా మూడు సంవత్సరములు వరుసగా చేయుటయు, శ్రీ క్రిష్ణమూర్తిగారు మ్రొక్కుకొనుటయు చేయగా శ్రీమతి ప్రభావతమ్మ గారు గర్భము దరించిరి. నవమాసముల అనంతరము పుత్ర జననమందిరి. ఇట్లు ఆ స్వామివారు తన ఆలయ నిర్మాణము గావించుకొనుటకే

యిన్ని సంవత్సరములు వారికి సంతానమియ్య... నలు...
అప్పటి నుండి శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామిపై శ్రీ గుమ్మడి పాపయ్యగారి... కుమారులు శ్రీ క్రిష్ణమూర్తిగారికిని యెనలేని భక్తి ప్రవత్తులు యినుమడించెను. తరువాత కాలమున శ్రీమతి ప్రభావతమ్మ గారికి మొత్తము ముగ్గురు సంతానము గలిగిరి. శ్రీ స్వామివారికి మ్రొక్కుకున్న ప్రకారము గుడిని నిర్మంచుటకు శ్రీ పాపయ్యగారు, కరణం శ్రీరామ చంద్ర పిళ్ళైతోను, మునసబు శ్రీ చెంగల్‌రాయప్ప నాయుని వారితోను ఆలయ నిర్మాణ విషయమై పదే పదే ముచ్చటించెడివారు. అనుకొన్న ప్రకారము గర్భగుడి నిర్మించుటకు పూనుకొనిరి. అందు శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి విగ్రహమును ఉంచుకొని యదా తదముగా పూజలు జరుపుకొను చుండిరి. శ్రీ పాపయ్యగారు ఆలయమునకు తలచిన పనులు నిర్విఘ్నముగా కొన సాగుటయు, తన కుమారునకు సంతానము కలుగుటయు, తనయుడు ఉన్నత పదవులు పొందడము మొదలగు కారణము లకు కారణభూతుడైన ఆ దేవ సేనాని యందు అపరిమితమైన భక్తియు, భావమున్ను కలిగి శ్రీ స్వామివారి సేవలు చేసుకొంటూ యిటు తన సంసార వృత్తి ధర్మములను నిర్వర్థించుకొంటూ సంసార భారము యోయుచూ కాలము గడుపుచుండిరి. కాలపరిస్థితి మార్పు వల్ల వ్యవసాయము చేయుటకును, చిల్లర కొట్టు నడుపుటకును యెవరి సహాయము, సహకారములు లేనందున తన గ్రామమునకు దగ్గరలో యున్న భాకరాపేట యందు నివాసము చేయ నిశ్చయించుకొని అందుకు ఒక గృహమును, ఒక కాళీజాగాను కూడ కొనిరి. అందుకాపురముండుటకు నిశ్చయించుకొనెను. కానీ వ్యవసాయము స్వగ్రామములోను, కాపురము భాకరాపేటలోను, శ్రీ అనుమగిరిపై ఆలయ నిర్మాణము చేపట్టడము వీరికి పరీక్షా సమయమైనది. అన్నిటికి ఆ శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమ్ముకున్న శ్రీ పాపయ్యగారి కార్యక్రమములు మాత్రము నిర్విఘ్నముగా కొనసాగు చుండుట ఆ శ్రీవారి మహిమయేయని తప్పక చెప్పవచ్చును. శ్రీ గుమ్మడి క్రిష్ణమూర్తిగారు ప్రభుత్వ ఉద్యోగియైనను సెలవులకు వచ్చినపుడు తల్లి దండ్రుల వద్దనే మట్లివారిపల్లె యందే వుండెడివారు. ఆ సమయములో శ్రీ క్రష్ణమూర్తిగారు శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామి వారిసేవకు వెళ్ళినపుడు శ్రీ వారిని మీకు మేము ఆలయమును నిర్మించి తిమికదా స్వామీ! మాకు ఒక గృహమును ప్రసాధించమని వేడుకొనిరి. వారు కోరిన విధముగానే సంవత్సరములోనే భాకరాపేట యందు ఒక స్వంత భవనము నిర్మించుకొన గలిగిరి. తండ్రిగారి యోచన ప్రకారము భాకరాపేటలో స్వంత గృహమునందు కాపురముంటూ శ్రీ స్వామివారికి జరుపవలసిన కార్యములను జరుపుకొంటూ యుండిరి. ఇది వారి భక్తికిని శ్రీ స్వామివారి ప్రసన్నతకును తార్కాణము. కోర్కెలను దీర్చు కొంగు బంగారమైన శ్రీ స్వామి వారి మహిమ భక్తులకే అవగతమౌనుగాని యితరులకు శక్యముగాదు. శ్రీ అరునగిరి సుబ్రహ్మణ్యస్వామికి ప్రతి ఆడి క్రిత్తికకు, మహా శివరాత్రికి, ముఖ్య



జరుగుచుండెడివి గర్భగుడి పూర్తియైన తరువాత బ్రహ్మణ్య స్వామివారి, శ్ర విఘ్నేశ్వరస్వామివారి శ్రీ వళ్ళీ దేవసేన దేవేరుల విగ్రహములు, నెమలి వాహనములను తయారు చేయుటకు కర్నాటక రాష్ట్రములోని శివారు పట్టణమున ఆర్డరు యిచ్చిరి. ఈ మూల విగ్రహములు వచ్చిన తరువాత 1991వ సంవత్సరము నందు విగ్రహ ప్రతిష్ఠాపన, కుంభాభిషేకము జరిపించిరి. శ్రీ గుమ్మడి పాపయ్యగారి తదనంతరము వారి కుమారులు శ్రీ గుమ్మడి క్రిష్ణమూర్తిగారు ఆలయ ధర్మకర్తలై శ్రీ స్వామివారి కైంకర్యములన్నియు యధా విధిగా నిర్వర్థించుచూ శ్రీ స్వామివారికి ప్రీతి పాత్రులగుచున్నారు. ఆడి కృత్తికకు ప్రతియేట జరుగుచున్న అన్నదాన సమారాధన కూడా యధా విధిగా కొనసాగుతునే యున్నది. 1996 వ సంవత్సరములోనే ఆడి కృత్తికకు సుమారువేయి మందికిపైగా అన్నదాము గావించిరి.

ఓమ్ సర్వేజనా సుఖినోభవంతు

ఓమ్ తత్ సత్

4. ఆలయ నిర్మాణ

శ్రీ గుమ్మడి పాపయ్యగారు ఆలయ మందున్న రాతి శిలలకు బదులుగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహమును ఉంచి పూజలు చేయించెడివారు. అట్లు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అవతరణానంతరము శ్రీ స్వామివారి పూజా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆలయ నిర్మాణమునకుగాను, అచ్చట గుడి ఆకారములోనున్న గుడి స్థానములోనే ఆలయ నిర్మాణము గావించవలయునని చెప్పుచుండెడివారు. గ్రామాధికారులైన కరణం శ్రీ వేలుకూరి రామచంద్ర పిళ్ళెగారితోను, మునసబు శ్రీ తలపోల చెంగల్ రాయప్పనాయుని వారితోను ఆలయ నిర్మాణ విషయమై అప్పుడప్పుడు ముచ్చటించెడివారు. వీరు వయసులో పిన్నవారైనను శ్రీ పాపయ్యగారు వీరి మనోభావములతో ఏకీభవించి ఆలయ నిర్మాణమునకు తరచూ వారి సలహాలను తీసుకొనెడివారు. యే రీతిగా ఆలయ నిర్మాణము గావించిన శాశ్వత నిర్మాణము కాగలదనియు, శ్రీ స్వామివారి కీర్తి నలుదిశలా వెలుగొందవలయుననియు నుడివెడివారు. శ్రీ చింతపల్లి గోపాల క్రిష్ణయ్యగారు శ్రీ తలపోల చెంగల్‌రాయప్ప నాయుని వారు వాస్తు శాస్త్రమునందు గాని, నిర్మాణ కార్యక్రమము, ప్లానులు వేయుట యందు కుశాగ్ర బుద్ధిగలవారు. కాబట్టి వీరు నలువురు కలసి ఆలయ నిర్మాణమునకు ఒక ప్లానును నిర్ధారించుకొనిరి. ఆనాడు గర్భగుడి శంఖస్థాపన పౌరోహితులు చింతపల్లి గోపాల క్రిష్ణయ్యగారిచే నిర్ణయింపబడియున్నందున శంఖుస్థాపన చేయుటకు దిక్కులు నిర్ణయించుటకై ఆరోజు రాత్రి దర్మకర్త గుమ్మడి పాపయ్యగారును, కరణం రామచంద్ర పిళ్ళెగారును, రెడ్డి చెంగల్‌రాయప్ప నాయుని వారును, చాకలి వెంకటమునియు, పౌరోహితులు చింతపల్లి గోపాల క్రిష్ణయ్యగారును ఈ ఐదుగురు కలసి ఆలయ ప్రాంగణముననే యుండి రాత్రి నక్షత్ర స్థానములను గుర్తించి దాని ఆధారమున దిక్కులను నిర్ణయించి ఆపై లగ్న ప్రకారము శంఖు స్థాపన గావించిరి. ముందు గర్భగుడి నిర్మాణమునకు గాను యగవూరు గ్రామం బొగ్గలవాండ్లపల్లెలో యుండు కందుకూరి శిద్దప్ప అను నతనికి కాంట్రాక్టుగా వొప్పించిరి. మొదట గర్భగుడి వరకు పునాదులేసి అనగా అంతయు బండయే కాబట్టి దానిపైననే శాశ్వత నిర్మాణమునకు వీలగునట్లు గోడల నిర్మాణము గావించిరి. ఇది గర్భగుడియై నందున గోడలపై మూత వేయుటకు బండలను ముక్కోణాకారములో ఎలా నిర్మించాలో దానికి తగిన రీతిగా నిర్మాణము గావించుటకు నిర్ణయించుకొనిరి. ఆ రీతిగానే పై మూతలను అమర్చి నిర్మాణము గావించిరి. తదుపరి గర్భగుడికి ముంగిట గర్భగుడితో కలసి యుండునటుల మంటప నిర్మాణమునకు నిర్ణయించుకొనిరి.

...న్న పనులు చేసుకొంటూ అనగా సుమారు పది ...ంవత్సరముల కాలము దొరలిపోయెను. 1981 వ సంవత్సరములో మంటప నిర్మాణమునకు పూనుకొనిరి. గర్భగుడిపై సిమెంటు వేయడము జరిగినది. అప్పుడున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి స్థానములో శిలా విగ్రహములను ప్రతిష్ఠించుటకు గాను కర్నాటక రాష్ట్రములో యున్న కోలారు పట్టణమునకు సమీపమున శివారు పట్టణము అనుచోట శిల్పులకు శ్రీ విఘ్నేశ్వర స్వామియు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామియు, శ్రీ వళ్ళీ, దేవసేన దేలేరులవారి విగ్రహములకు, మరియు మయూర వాహనమునకును విగ్రహములను తయారు చేయుటకు ధర్మకర్తగారే స్వయముగా ఆర్డరు యిచ్చిరి. గర్భగుడికి ముంగిట నిర్మించు మంటపమున మద్య భాగమున శ్రీ స్వామివారి కళ్యాణ మంటపమునకు తగినట్లు గోడల నిర్మాణము గావించుటకు నిర్ణయించిరి. ఈ మంటప నిర్మాణమునకు తమిళరాష్ట్రమునకు చెందిన తమిళులను పిలపించి వారి చేత కట్టడమునకు రాళ్ళు, మంటప నిర్మాణమునకు అందుకు తగిన కూసములు, దూలములు, పై కప్పుకు బండలు తీయించి రి. కూసములు, దూలములు మలపించి, మూత బండలు కూడా జాయింట్లు బాగా అతుకుకొనునట్లు మలచిరి. గర్భగుడికి ఆనుకొని యిరువైపుల గోడయు, దక్షిణపు వైపునను, ఉత్తరపు వైపునను మాత్రము గోడలు నిర్మించి తూర్పు వైపు కాళీగా వదలిరి. అందువల్ల ఆలయమునకు లోపలి బాగమంతయు గాలి, వెలుతురు బాగుగా ప్రసరించి గుడియంతయు బాగగా కనిపించు టయే గాక సూర్యోదయ కాంతి రేఖలు శ్రీ స్వామివారి పాదాలపై బడి పవిత్రములగు చున్నవి. ఉదయభానుని ఉదయ కిరణములు శ్రీ స్వామివారి పాదములయందే లయమగు చున్నవి. అట్లు సూర్య భగవానుని ఉదయ కిరణ సోయగముల వలన శ్రీ అరుణగిరి స్వాముల వారు పరమపవిత్రులై సర్వశక్తి సంపన్నులుగ ప్రకాశించుచు భక్తుల పాలిట కల్ప వృక్షమై వెలుగొందుచున్నారు. మధ్య కళ్యాణ మంటప కూసములపై దూలములను ఉంచి శ్రీ చెంగల్‌రాయప్ప నాయుని వారి ప్లాను ప్రకారము దూలముపై బండలు మూతల వేయడమైనది. ఈ ఆలయ నిర్మాణమునకు ఎవరి దన సహాయమును ఆశించక శ్రీ గుమ్మడి పాపయ్యగారే కావలసిన దనమునంతయు భరించుచూ వచ్చిరి. ఇలా గర్భగడియు, దానిముందు మంటపము అందు శ్రీ స్వామివారి కళ్యాణమండపము తోసహా ఆలయము పూర్థి గావించిరి.

గర్భగుడిపైని విమాన శిఖరమును కలికిరి ప్రాంతమునకు చెందిన మేస్త్రీలచేత పూర్తి చేయించిరి. మండపముపైన చుట్టు గోడలు, సిమెంటు పనులు చిన్నగొట్టిగల్లు వాస్తవ్యులు శ్రీ సుబ్రహ్మణ్యం మేస్త్రీ ద్వారా పూర్తి చేయించిరి. మండపముపైని సిమెంటుచే చదరపు పెంకువేయించిరి.

విగ్రహముల క్రింద నుంచు పాద పీఠ[illegible] రూపు దిద్దిరి. కొడి స్థంభమును కూడ వారు కొంతవరకు మలచి రూపుదిద్దిరి. కాని కొ[illegible] స్థంభమును పూర్తి చేయకనే వీరు స్వగ్రామములకు వెళ్ళి తిరిగి రాకపోయిరి. విగ్రహములను ప్రతిష్ఠించు పాద పీఠమును గర్భ గుడియందు చేర్చుటకు పరిసరప్రాంతములోని భక్తులందరూ చేరిరి. మొదట శ్రీ స్వామివారిని మదిలో ప్రార్థనలు చేసిరి. అందరూ శ్రీ స్వామివారిపైననే భారము వేసి పీఠమును యధా స్థానమునకు చేర్చుటకు పూనుకొనిరి. చాల ప్రయాసతోను స్వామివారి అనుగ్రహముతోను పీఠము గర్భగుడి యందు యధా స్థానమును చేర్చగలిగిరి. భక్తులందరు శ్రీ స్వామివారే వారి పీఠమును గుడిలో చేర్చుకొనినట్లు బావించి ప్రార్థనలు చేసిరి. ధర్మకర్త గారైన శ్రీ జి.క్రిష్ణమూర్తిగారు రాత్రి యంతయు పీఠమును ఆలయమున చేర్పించు విషయమును గూర్చియే చింతించుచుండిరి. కానీ శ్రీ స్వామివారే దానిని గర్భగుడియందు భక్తులచేత చేర్పించుకొనిరని ధర్మకర్తగారికి తదుపరి విధితమయ్యెను.

1981 సంవత్సరము నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన చేయవలయునని ప్రయత్నములు జరుగుచునే యుండెను. కానీ కార్య రూపము మాత్రము దాల్చ లేదు. చివరకు 1991 సంవత్సరమున విగ్రహ ప్రతిష్ఠాపనకు పూనుకొనిరి. పూనుకొని ఆలయమందు స్వామివారి పీఠమును అమర్చడము గూడ జరిగియుండెను. 1981 వ సంవత్సరము శివారు పట్టణమునందు విగ్రహముల తయారీకి ఉత్తరు యిచ్చియుండిరి. అచటి నుండి విగ్రహములను తగు రీతిగ తీసుకు రావలసిన పద్ధతిలో తీసుకొనివచ్చిరి. విగ్రహములకు విధి ప్రకారముగ పూజా పునస్కారాది కార్యక్రమములను ఘనముగా జరిపించిరి. స్వామివారి పీఠమును అమర్చి దానిపై శ్రీ స్వామివారిని ప్రతిష్ఠించుటకు పూనుకొనిరి. శ్రీ స్వామివారి ప్రతిష్ఠాపనకు ఆచార నిస్ఠా గరిష్ఠులు, సద్బ్రాహ్మణులు, వేదాంత వేద్యులునైన బ్రాహ్మణోత్తములను పిలిపించిరి. 28-6-91 నుండి 30-6-91 వరకు మూడురోజులు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి ప్రతిష్ఠాపనా మహోత్సవములు వైభవోపేతముగాను, కన్నుల పండువగాను జరిగినది. శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రతిష్ఠాపన, శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ప్రతిష్ఠాపన, శ్రీ వళ్ళీ, దేవసేన దేవేరులవారి ప్రతిష్ఠాపన శ్రీమయూర వాహన ప్రతిష్ఠాపన గన వైభవముగా జరిగినది. తదుపరి శ్రీ వళ్ళీ దేవసేన, దేవేరులతో ప్రతిష్ఠాపితమైన శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామికి కుంభాభిషేకములతో యదావిధిని పూజలు జరిపిరి. మంగళవాయిద్యములతోను, భజనలతోను, భక్తుల జనసందోహముల, కోలాహలముల మద్య శ్రీ దేవ దేవుని ప్రతిష్ఠాపన వేద శాస్త్రముల మధ్య వేదయుక్తముగా వేద పఠనము జరుగుచుండగా శ్రీ వేలాయుధుని భక్త ప్రపత్తులతో ప్రతిష్ఠాపన జరిగెను.

[illegible] స్వామి వారి ప్రతిష్ఠాపన, కుంభాభిషేక మహోత్సవ [illegible]మయమునకు శ్రీ అరుణగిరిపై కరెంటు లేనందువల్ల చాల యిబ్బందులు పడవలసి వచ్చునని ధర్మకర్తయు, భక్తాగ్రేసరులు చింతిలసాగిరి. దగ్గరలోనే కరెంటు వున్నను స్వామి వారి ఆలయములో లైట్లులేక కళావిహీనముగా యుండెడిది. అటు వంటిది శ్రీ స్వామివారి ప్రతిష్ఠాపన, కుంభాభిషేక మహోత్సవమునకు లైట్లు లేకున్న శ్రీ స్వామివారికి యెలా అలంకరణ చేయడము తెలియక దిక్కుతోచని సమయమున చిన్న గొట్టిగల్లు సబ్ ట్రాన్సుఫారము విద్యుత్ శాఖలో అప్పటి జూనియర్ యింజనియరుగా యున్న శ్రీ ప్రభాకర రెడ్డిగారు ధర్మకర్త యొక్కయు, గ్రామాధికారులు, భక్తులు, పెద్దల వినతిని ఆలకించి శ్రీ స్వామివారి ప్రతిష్ఠాపనా కార్యక్రమములకు యే విధముగానైనను కరెంటు తప్పక యిచ్చునట్లు హామీ యిచ్చిరి. అదే విధముగ ఆ రోజు యిచ్చిన మాట ప్రకారము కరెంటు ఆలయమునకు వచ్చుటకు యెంతయో శ్రమపడి కార్యమును నెరవేర్చినందుకు అందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుకొనుటకు సంతసించిరి. ఇది శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారిపై ఆయనకున్న భక్తికి తార్కాణము.

కొడి స్థంభము పొడవు ఇరువది అడుగులు, చుట్టు కొలత సుమారు ఆరు అడుగులు గలిగి చూపరులకు భయమును గలిగించునదిగా యున్నది. దీనిని నిలుపుటకు ఎవరి తరము అని భీతి జెందెడివారు. ఇది అరుణగిరిపై గాక క్రింది భాగమున సమతల భూమి మీదయైనచో యిప్పటి నూతన పరికరములైన క్రేనుల ద్వారానైనను లేపవచ్చునేమోగాని, అంత పెద్ద యెత్తైన అరుణగిరిపైకి వాహనములు వెళ్ళుటకు వీలు యిప్పటిలోలేదు. అయినను, ఎంతటి భయము జెందినను కార్యమును పూర్తి చేయవలయును గదా! అంతయూ శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామివారిపైననే భారమువైచి కొడి స్థంభమును నిలుపుటకు మంచి ముహూర్తమును నిర్ణయించిరి. కొడి స్థంభము పనిని తమిళ శిల్పులు పూర్తి చేయకనే వెళ్ళినందున దానిని పూర్తి చేయగల వారెవ్వరని తలపోసి చివరకు భాకరాపేటయను గ్రామములో నివసించుచున్న మహమ్మదీయ మేస్త్రీ అయిన దూదేకుల అహమద్ షరీఫ్ అనునతను ఈ పనిని నెరవేర్చగలడని తెలిసి, అతనిని పిలిపించి ఈ భారమును అతనిపైనుంచిరి. అతను తన శక్తి కొలది కొడి స్థంభమును పూర్తి చేసిరి. తదుపరి ఆలయమునకు ముందర వైపున మండపము నిర్మించుటకు కావలసిన బండలు, కూసములు, దూలములు కూడ కొట్టి తీసి సిద్ధము చేయించిరి. మండపమునకు పనిని ప్రారంభించుటకు ముందు అతని పూర్వ జన్మ ఖర్మాను సారమును తప్పించుకొనుటకు ఎవరి తరము. ఆ అహమద్ షరీఫ్ మేస్త్రీ తన కర్మనీదుటకు ఒక దినము మోటారు సైకిలుపై తన మిత్రునితో ప్రక్క గ్రామమునకు వెళ్ళి వచ్చు సమయమున ప్రమాదమునకు గురియై అతని చేతులు

దెబ్బతిని ఆలయము పని పూర్తి చేయలేక పో[illegible] స్వామివారి దయవలననే కొంతకాలమునకు నయమైనది.

ఆలయము నిర్మించుట ఒక ఎత్తు అయిన కొడి స్థంభమును నిలుపుట యింకొక యెత్తైనది. ఆరోజు కొడి స్థంభ ప్రతిష్ఠాపన: కొడి స్థంభము గర్భగుడికి ఎంత దూరములో ప్రతిష్ఠింపవలసినది, దాని స్థానమును మరియు శుభలగ్నమును చింతపల్లి గోపాల క్రిష్ణయ్య గారిచే నిర్ణయింపబడినది. నిర్ణయించిన టైము ప్రకారము కొడి స్థంభమును నిలుపుటకై నిర్ణయించిన ప్రతిష్ఠాపన రోజున ప్రక్క గ్రామములోని భక్తులెల్లరు ఆడ, మగ అను బేధము లేక కొడి స్థంభమును నిలుపుటకై కొందరు, యింత పెద్ద కొడి స్థంభమును యేలా ప్రతిష్ఠాపన చేయగలరో ఆ వేడుకను కన్నులారా జూచి తరించుటకు కొందరు అరుణగిరిపై జేరిరి. శ్రీ అరుణగిరి ఆ జనస్తోమతతో కిక్కిరిసి అరుణార్ణవమువలె (ఇంద్ర దనుస్సువలె) రంగుల కాంతులతో వెల్లువిరిసెను. ఆలయమునకు పచ్చిమమున యున్న కొడి స్థంభమును యేలాగో చాల కష్టముతో ఆలయ తూర్పు భాగమునకు చేర్చగల్గిరి. కొడి స్థంభము ప్రతిష్ఠించు స్థలములో యదావిధిగా చేయవలసిన పూజా విధానముల జరిపి ఆ దేవ సేనాద్యక్షుడైన శ్రీ కుమారస్వామి వారిపై భారము వేసి కొడి స్థంభమును ప్రతిష్ఠించుటకు పూనుకొనిరి.

అప్పటి చిన్న గొట్టిగల్లు మండలం మండల రెవిన్యూ అధికారిగారైన శ్రీ సి.జయరామయ్య గారు కూడా ఈకార్య భారములో పాల్గొని అందరిని ఉత్సాహ పరచడము, పురమాయించటము కూడ ఒక విశేషము. కొడి స్థంభము నిలుపు స్థలమునకు పడమర వైపు నుంచి నిలుపుటకు అనుకూలముగాను, అనువుగాను ఉన్నట్లు తలచి కొడి స్థంభము మొదలు ప్రతిష్ఠించు స్థలమునందును, కొనను పశ్చిమము వైపునను ఉంచిరి. కరెంటు వారి సహాయముతో లభించిన మోకులను, గ్రామస్తులు సేకరించిన పెద్ద మోకులను కొడి స్థంభమునకు నాలుగు వైపులా అమర్చిరి. తదుపరి ఒక పర్యాయము యెత్తుటకు ప్రయత్నము చేయగా కొంత పైకి లేచిన తరువాత ఒక మోకు తటుక్కున తెగి అందరిగుండెలు గుబుల్లుమనెను. అందరూ భయబ్రాంతులైరి. కొడి స్థంభము దెబ్బ తిన నందుకు అందరూ సంతసించి, తిరిగి మోకులన్నియు సవరించిరి. ఈ విధముగా జరుగుట అందరూ పట్టుదలగాను, ధైర్యముగా నుండుటకే ఆ దేవదేవుడు చూచించిన, కల్పించిన దని బావించి అందరూ బల్లూకపు పట్టువలె పట్టు విడువక ఒక్కసారిగా గొంతెత్తి హరోహర శబ్దములతోను, గోవింద నామస్మరణతోను ఆ ప్రాంతమంతయు దద్దరిల్లి పోయెను. ఆ శబ్దములోనే లీనమైన కొడి స్థంభము ఎప్పుడు లేచినదో గాని శబ్దమణగిచూడగానే కొడి స్థంభము నిటారుగా తనకు నిర్ణయించిన స్థానములో పదిలముగా నిలచి యుండుట చూచిన వారికందరికిని సంభ్రమాశ్చర్యమును,

[illegible] హృదయములను చెలింపగా జేసినది. అపుడు [illegible]ందరి ఆనందమునకు అవధులు లేకపోయెను. అందరూ ఆ దేవ దేవుడైన అరుణగిరి స్వామియైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి అద్భుత లీలయెగాని మానవుని శక్తి కాదని శ్రీ వారిని అందరూ కొనియాడిరి. వెంటనే స్థంభమునకు నాలుగు వైపులా ఆధారములను నిర్మించి స్థంభమును కదలక యుండునట్లు నిర్మాణము గావించిరి. చుట్టు నాలుగువైపులా పడికట్లను నిర్మించి చుట్టు యినుప కడ్డీల చట్రమును నిర్మించిరి.

శ్రీ స్వామివారి కళ్యాణ మంటపమునకు తూర్పు వైపు నిర్మించదలచిన మండప నిర్మాణము పనిని చేయదలచి చిన్న గొట్టిగల్లు మండలం తిప్పి రెడ్డిగారి పల్లి గ్రామం కూలేవాండ్ల పల్లె లోయందు శ్రీ గురవయ్య మేస్త్రీకి ఈ కార్య భారమును ఒప్పించిరి. ఈ నిర్మాణమునకు పదిమంది పని వారిని వుంచుకొని గురవయ్య సుమారు ఒక నెల రోజులుగా పట్టుదలగా పనిజేసిరి. కూసములు నిర్మించుట, దూలములు అమర్చుట, పైనబండలను మూయుట, దక్షణము, ఉత్తరము వైపున తూర్పు పడమరలుగా 4' అడుగుల యెత్తు అడ్డుగోడగ నిర్మించిరి. తదుపరి అమర తీర్థమునకు ఉత్తరపు వైపు పల్లమునందు నీటి మట్టము పెరుగుటకై తూర్పు పడమర కోడయున్ను నిర్మించిరి. ఈ నిర్మాణమునకు రాత్రి పగలనక అచటనే యుండి పనిని పూర్తి చేసి యిచ్చిరి. ఆలయ కట్టడములంతయూ పూర్తిగ బండపైననే నిర్మించుటయనిన గొప్ప విషయమే కదా! శ్రీ స్వామివారి మహిమ వల్లను, పనివారి పట్టుదల, ధర్మకర్త యొక్క కార్య దీక్షత చేతను చేయగలిగిరేగాని వేరుకాదు. ఇది యంతయు స్వామివారే తన భక్తులచేత చేయించుకొను చున్నారని చెప్పకనే తెలియుచున్నది.

ఈ మంటపమునకు సిమెంటు పని చేయుటకు భాకరాపేట గ్రామములో యుండు శ్రీ పుల్లయ్య మేస్త్రీని యేర్పాటు చేసిరి. వారు సుమారు యిరువది మంది కూలీలతో పని ప్రారంభించి చేయుచుండిరి. ఒక రోజున ఆడ కూలీలలో ఒకరు తను మైలు పడినను శ్రీ స్వామివారి సన్నిధికి వచ్చెను. ఆ విషయము ఎవరికిని తెలియదు. యెప్పుడు యేలాటి చిన్న కష్టమైనను జరుగనటువంటిది ఆ రోజు మేస్త్రీ పై నున్న బండను జరుపు ప్రయత్న చేయగా బండజారి క్రింద పడి విరిగిపోయెను. త్రిటిలో మేస్త్రీకిని యింకనూ అక్కడ వున్న వారందరికి అపాయము తప్పెను. క్రింద నున్న వారికెవ్వరికి యెటువంటి హానియు గలుగలేదు. ఆ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామియే అందరిని కాపాడినట్లు తలంచి మనమున ప్రార్థనలు చేసికొనిరి. ఎప్పుడును యిటువంటిది జరగనిది ఈ రోజు యిలా జరుగటకు కారణమేమని అందరూ విచారించుచుండగ అసలు విషయము బైటపడెను. అందరూ ఆమెను నిందించి పని నుండి పంపి వేసిరి. ఇటు వంటి పవిత్రమైన పుణ్యక్షేత్రమునకు శూతకము, బహిష్టు అయినవారు ఆలయ

ప్రాంతమున సంచరించకూడదనే తెలియజేయు ... [illegible]
స్త్రీని పంపి వేసిన తరువాత యెలాంటి యిబ్బందులు లేక పని సాఫీగా జరిగిపోయెను.

తదుపరి యా మంటపమునకు క్రిందబండలు పరచిరి. మంటపమునకు ముందరి వైపున తూర్పు దిశలో పడికట్లను నిర్మించిరి. కొడి స్థంభమునకు చుట్టు నాలుగు వైపులా చాల యెత్తు పల్లములుగా యున్న విశాల స్థలమును మట్టమునకు వచ్చునట్లు చుట్టు రాతి కట్టడము కట్టి మధ్య స్థలమును కొడి స్థంభ మట్టమునకు వచ్చునట్లుగా బహు ప్రయాసతో పనిని పూర్తి చేసిరి. ఈ విశాల స్థలమును బండలచే పరపించిరి. చుట్టును ప్రహరీగోడ కట్టుటకు అనుకూలముగా రాతికట్టడమును ధృడముగా యుండునట్లు నిర్మించిరి. తూర్పు ముందర వైపు క్రింది భాగమునుండి ఆలయము ప్రవేసించుటకు అనువుగా మెట్లను నిర్మించిరి. ఇది శబరిమలైలోని శ్రీ అయ్యప్ప స్వామికి నిర్మించిన పదునెనిమిది పడికట్ల వలె నుండి సూపరులకు భక్తి ప్రపత్తులను గలుగ జేయుచున్నవి. మెట్లకు యిరువైపులా పై భాగమునందు ఆగ్నేయమున వంటశాలయు, ఈశాన్య భాగమున స్వామివారి కైంకర్యములకై కావలసిన ద్రవ్యములను నిలువ యుంచుకొను రూమును నిర్మించుటకు గట్టి పునాదులు వేయడమైనది. చూడ ముచ్చటైన ఈ ఆలయ నిర్మాణము విశాలమై యెత్తైన స్థలమున ఉన్నత స్థానమును యెంచుకొని తనకై నిర్మించుకొన్న ఆ దేవ దేవుని శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి యొక్క దివ్యలీలలు యెన్నయెవరి తరము. స్వామివారి గర్భగుడికి ముందర స్వామివారి కళ్యాణ మంటపము గలదు. దాని ముందు భాగమున విశాలమైన మంటపము కలదు. మంటపము నుండి ఆలయమును ప్రదక్షిణము చేయుటకు దక్షిణపు వైపు నుంచి పశ్చిమమునకు, పశ్చిమము నుండి ఉత్తరపు వైపునకు, ఉత్తరపు వైపు నుండి తూర్పు వైపున నున్న మంటపము లోనికి అందుండి శ్రీ స్వామివారి దర్శనమునకై ఆలయములోనికి ప్రవేశించుటకు వీలుగా చుట్టును ప్రకారము, ప్రకారమునకు గర్భగుడికిని మధ్యస్థలమును బండలచే పరుపబడియున్నది. ముందు మండపము ముందు పడికట్లు, పడికట్ల క్రింద బండలతో పరిచిన విశాల స్థలము, మధ్యన కొడి స్థంభము, కాళీ స్థలమునకు ముందు వైపు పల్లమునకు వెళ్ళుటకును, ఆలయము నుండి వెలుపలికి వెళ్ళుటకును పడికట్ల నిర్మాణము జరిగి చూచుటకు యెంతయో యొప్పుచున్నది.

గర్భగుడికి పడమటి వైపున మాత్రము నాలుగు అడుగుల యెత్తుతో మాత్రము ప్రాకారగోడను నిర్మించి యుండిరి. గర్భగుడికి దక్షణపు వైపునను, ఉత్తరపు వైపునను ప్రహరీ గోడలు కట్టుటకు సమయము లేకనో యే కారణము చేతనో కట్టడము నిలచిపోయి యుండెను. తిరిగి ఖరుసటి సంవత్సరము ఆడి కృత్తిక సమీపించగా ఉద్యోగ ధర్మమున దూర ప్రాంతములో నున్న దర్మకర్తగారు ఈ ఆడి కృత్తికకు యెటులైనను ఈ



...యునని యిచటనున్న కార్యకర్తలకు తెలియజేసిరి. ...ందుపై ఆడి కృత్తిక ఆగస్టు 25వ తేది 1997 వ సంవత్సరముగా యున్నందున ఎక్కువ కాలము లేక రెండు మూడు రోజులే వ్యవది యుండెను. అటులనే అనుకొన్న ప్రకారము 23, 24 తేదీలలో సదరు దక్షిణ, ఉత్తరపు ప్రహరీ గోడలను పడమటి వైపు కట్టి యున్న గోడకు సమముగా కట్టడమును పూర్తిగావించిరి. ఇట్లు 1997 వ సంవత్సరమునకు ఆడి కృత్తికకు గర్భగుడికి మూడువైపుల ప్రహరీ గోడ పూర్తిగావించిరి.

ఓమ్ తత్ సత్

5. పూజా విధాన ని[illegible]

శ్రీ అరునగిరిపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అవతారము పూర్వ ముండిన పాతగుడి యందే 1970 వ సంవత్సరములో ప్రప్రథమమున అవతరించిరి. అటు తర్వాత శ్రీ స్వామివారి యొక్క కరుణా కటాక్ష ఆశీర్వాద బలముచే ఆలయము కట్టుటకు నిర్ణయించిరి. తిరిగి 1981 వ సంవత్సరములో గర్భగుడిని పూర్తి చేసి అందు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహమును ఉంచి పూజలు జరుపుకొంటూ వచ్చిరి. ప్రతి సంవత్సరమును మహాశివరాత్రికి, ఆడి కృత్తికకు తప్పక పూజలు జరుగుచుండెడివి. శ్రీ గుమ్మడి పాపయ్యగారు అప్పటి నుండి ప్రతి ఆడికృత్తికకు కావడిని శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామికే చెల్లించుచూ ఆ రోజు అన్నదానము కూడా చేయించెడివారు. 1981 వ సంవత్సరము నుండి ఎగవూరు, దిగవూరు గ్రామముల పౌరోహితులు శ్రీ క్రిష్ణయ్యస్వామి చిన్న గొట్టి గల్లులో కాపురముండి ఉత్సవ రోజులలో, పండుగ దినములలో ఆలయమునకు వచ్చి పూజలు జరుపుచుండెడివారు. ఈ కార్యక్రమములన్నిటికిని శ్రీ గుమ్మడి పాపయ్యగారే స్వయముగా ధనవ్యయము చేసెడివారు. ఇట్లు కొంతకాలము జరుగగా 1991 వ సంవత్సరములో 18-6-1991 నుండి 20-6-1991 వరకు విగ్రహముల ప్రతిష్ఠాపన, కుంభాభిషేకము జరిగినది. అప్పటి నుండి ఈ తేది వరకు నిత్య పూజా విధానమును ధర్మకర్తగారైన శ్రీ గుమ్మడి క్రిష్ణ మూర్తిగారు నిర్ణయించిరి. ప్రతి నిత్యము ఉదయము శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామివారికి, శ్రీ వళ్ళీ దేవసేన దేవేరులకు పవిత్ర పుణ్య తీర్థమైన అమర తీర్థ శుద్ధోదకములచేత అభిషేకము, గంధాలంకరణ, పుష్పాంజలి, ధూప, దీప, నైవేద్యములతోను, నారికేళ నీరాజనములతోను, కర్పూర హారతులిచ్చి పూజించునట్లు నిర్ణయించిరి. భగవంతుని నిర్ణయ ప్రకారము, భగవంతుని అవతార దినములలోను, పండుగ దినములలోను, పుణ్య దినములలోను ప్రత్యేక అభిషేక పూజలు చేయునట్లు యేర్పాటు చేసిరి. ఇట్లు యేర్పాటు చేసిన కార్యక్రమములను నిర్విఘ్నముగా కొనసాగించుటకు సద్వంశ సంభూతులు, సద్బ్రాహ్మణులు, దైవ భక్తి పరాయణులు అయిన శ్రీ చేతిపట్టు గూండూరావుగారిని శ్రీ స్వామివారి అర్చకులుగా యేర్పాటు చేసి నియమించిరి. వీరి స్వస్థలము చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం, పెనుమూరు గ్రామము. వీరే శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామివారికి మొట్ట మొదటి అర్చకులు. వీరి తండ్రి పేరు శ్రీ వెంకూబరావుగారు, వీరి సహధర్మచారిణి యొక్క నామధేయము శ్రీమతి వసంతమ్మగారు. వీరు కూడా దైవభక్తి పరాయణులు. కావున వీరు కూడా సహ అర్చకులుగా యుంటూ బర్తకు సహకరించుచున్నారు. ఇట్లు శ్రీవారి సేవలు చేసుకొంటూ స్వామినే

[illegible]ర్తగారు వీరికి జీవనోపాదికిని, శ్రీ స్వామి వారి [illegible]ంకర్యములకు [illegible] 650 లు ఆరువందలా యాభైరూపాయలు నగదును 50 కి యాభై కిలోల బియ్యమును నెల ఒక్కంటికి యిచ్చునట్లును, ఎట్టి ఆటంకములు లేక యధావిధిగా నిత్యపూజలు జరుపునట్లుగా తీర్మానించి యేర్పాటుగావించి యున్నారు. పర్వ దినములలో ఉదయము నుంచి సాయం సమయమువరకు భక్తులు దైవ దర్శనమునకు వెళ్ళిన వారికి యేలాటి ఆటంకములు లేక సర్వజనులకు పూజా, అర్చనాది కార్యములను అర్చకులు శ్రీ చేతిపట్టు గూండూరావుగారు ప్రీతితో జరిపి భక్తులకు శ్రీ స్వామివారి దర్శన భాగ్యము గలుగజేయు చున్నారు. ఆ దేవ దేవునకు భక్తులు భక్తితో ప్రణమిల్లి తమకోర్కెలను విన్నవించుకొను చున్నారు.

శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామివారిని దర్శించుటకు కొన్ని నియమములున్నవి. వాటిని భక్తులు తప్పక పాటించవలెను. శ్రీ స్వామివారిని దర్శించి పూజించుటకు ఉదయముననే లేచి, లేచినది మొదలు శ్రీ స్వామివారినే మనమున దలంచు చుండవలెను. ఆ రోజంతయు దుష్కర్మలయందు మనసు పోనీయరాదు. ఆరోజంతయు హృదయము నందు భక్తి నింపుకొని సత్కర్మలనేతలంచవలెను. తలస్నానములనాచరించి, మడి వస్త్రములు అనగా ఉతికిన వస్త్రములను ధరించవలెను. మైలు బట్టలను దరించి ఆలయములోనికి ప్రవేశించరాదు. ఆలయమును ముమ్మారు ప్రదక్షణము గావించిన తరువాతనే గాని ఆలయ ప్రవేశము చేయరాదు. మద్యము సేవించిన వారును, మాంస భక్షణము గావించిన వారును, స్త్రీ సాంగత్యము నెరపినవారును ఆలయ ప్రవేశమునకు బహు దూరముగా యుండవలెను. మైలు, ముట్టులున్నవారును, ఆ కుటుంభములోని వారెవరును ఆలయ ప్రవేశము చేయరాదు. అటు వంటప్పుడు మైలపడినవారు ఆలయ దరిదాపులకు కూడ పోరాదు. కానీ యిట్టి ప్రయత్నములు నిర్విఘ్నముగా పూర్తియగుటకు ఆ జగదీశ్వరుని యొక్క కరుణ పూర్తిగా లేనిచో సాధ్యముగానేరదు. యేదో ఒక విధముగా ఆటంకములు కలుగుచునే యుండును. భగవంతుని కరుణ గలిగిననాడే భగవానుని దర్శించగలడు. అలాసుచియై శుభ్రమైన బట్టలు దరించి శ్రీ స్వామివారిని దర్శించవలెను. స్వామికి సమర్పించదలచిన నైవేద్యములను, ఆశుచియైన వారికి దూరముగా నుంచవలెను. ఉదయముననే లేచి ఇంటిని శుభ్రపరచి కాలకృత్యముల అనంతరము ఆ యింటిలోని వారు వారి ఆరాధ్య దైవమును పూజించి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి సమర్పింప దలచిన నైవేద్యములను వారి యింటి యందు దైవ సన్నిధిలో నుంచి, ప్రార్ధన సలిపిన తరువాత శ్రీ అరుణగిరికి ప్రయాణము కావలయును. వీరిని అనుసరించు వారు కూడ శుచియై యుండవలయును గాని లేకున్న ఆలయ ప్రవేశము చేయరాదు. ఇలా నియమముతో బయలుదేరిన వారు శ్రీ అరుణగిరి చేరిన తరువాత ఆలయమునకు ఉత్తరపు వైపున యున్న పుణ్య అమర తీర్థమును శిరముపై జల్లుకొని గాని ఆలయ

ప్రవేశము జేయరాదు. గర్భగుడిని ముమ్మారు [illegible] ప్రవేశించిన తరువాత క్యూ పద్ధతిని విధిగా పాటించ [illegible] స్వామివా [illegible] అర్చకు [illegible] యేలాటి యిబ్బందికరమైన పనులు చేయరాదు. వారి సూచనలను, సలహాలను అందరూ తప్పక పాటించవలెను. శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామికి కావడి మ్రొక్కుబడులను చెల్లించువారు యింకనూ యెక్కువ నియమనిష్టలతో, భక్తి ప్రపత్తులతో తమ యింటి యందే పూజలు జరిపి శక్తికొలది కొందరు అధితులకైనను అన్నదానముగావించి తరువాత పూలకావడులుగాని, మ్రొక్కుబడి కావడులుగాని మ్రొక్కుబడి వారే స్వయముగాకా వడులను స్వామికి అర్పించవలెను. మ్రొక్కుబడిలేని పూలకావడులు కుటంభములోని వారెవరైనను తీసుక వెళ్ళవచ్చును. హరోహర, హరోహరయను నామ ఉచ్చారణతోను శ్రీ స్వామివారి కీర్తనలతోను, భజనలతోను కావడులను తీసుక వెళ్ళి శ్రీ వారికి చెల్లించవలెను. పై తెలిపిన నియమ, నిష్టలతో, జాతి, మత, కులబేధములు లేక సర్వజనులు శ్రీవారిని దర్శించి, తరించి తమకోర్కెలను తీర్చుకొనవచ్చును. ఇందుకు యేలాటి సంశయ, సందేహములకు తావులేదు. సాధ్యమైనంత వరకు చిన్న పిల్లలను లోనికి పోనీయరాదు. అట్లు పోవలసి వచ్చినను ఆలయము లోపల ఎక్కువ సమయముంచరాదు. యెందులకనగా పిల్లలు మలమూత్ర విసర్జన భావము లేనివారు. ఇది గమనించి భక్తులు ప్రవర్థించిన అశుభ్రతకు తావుండదు. భగవత్సన్నిదిని పరమ పవిత్రముగా నుంచుట మన విద్యుక్త ధర్మము. శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి వారి అనుగ్రహము మనము పొందవలయునంటే మన వద్ద భక్తి, శ్రద్ధ, ఆచారము, అనుష్ఠానము దీక్ష, సత్ప్రవర్తన, విశ్వాసము, ఆత్మ స్థైర్యము, సాత్వికాహారము, సస్సాంగత్యము, పెద్దల ఉపదేశముల ననుష్టించుట మొదలు సన్మార్గములననుష్ఠించి శ్రీ అరుణగిరి కేగినచో ఆ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ అరుణగిరి సుబ్రమణ్యస్వామి భక్తులను సత్వరముగా కటాక్షించి అనుగ్రహించుటలో యేలాటి సందేహమును లేదు.

శ్రీ అరునగిరి సుబ్రహ్మణ్య స్వాముల వారు భక్తుల యొక్క కోర్కెలు తీర్చుటలో అపద్భాంధవుడై అలరారుచున్నారు. మొదట ఆలయ నిర్మాణము గావించుకొనుటకు శ్రీ గుమ్మడి పాపయ్యగారి ఆరోగ్యము కుదుటపడునట్లు చేసెను. తదుపరి వీరి కుమారులు శ్రీ క్రిష్ణమూర్తిగారికి పుత్ర సంతానమును, భవన నిర్మాణమును గావించి వారి చేత సేవలందించు కొంటూ, వారి మనోభీష్టముల తీర్చుచు వారి భక్తి భావములను పెంపొందింపజేయు చున్నారు. తన భక్తులను ఆ దేవదేవుడు ఎల్లప్పుడును విడువడు.

మానవుని సమస్యలన్నిటికి అచంచలమైన దైవ భక్తియే నిజమైన, ముఖ్యమైన దివ్య ఔషదము. భక్తియే మన సమస్యలకు మార్గము చూపించును. అట్లు మన

[illegible] ము చేసినందులకు మనము కొంత డబ్బు [illegible] స్తు [illegible] న వుండీలో వేయుదుము. నైవేద్యము పెట్టుదుము. ఇటు వంటివి మన కృతజ్ఞతను తెలియజేయడమే. "కదలదు నీదు సంకల్పము లేనిదే గడ్డి పోచయును" అట్లు మనము ఒక గడ్డి పోచను కూడ కదలించలేము. అంతా పరమాత్మ లీలా సృష్టియే. కాబట్టి దేవునకు సమర్పించకుండా ఏది తిన్ననూ పాపమేయగును. మనము మన గృహహంలో దేవునకు నిత్య పూజలు జరుపుట, ఉపచారము లుండవు. కాబట్టి నిత్యము దేవాలయములను సందర్శించుట మంచిది.

నిత్యము దేవాలయములకు వెళ్ళాలా వద్దా అనేది చాలమందికి ఉన్న అనుమానము. అట్లుగాక అందరూ తప్పకుండా వెళ్ళి దైవదర్శనము చేసుకోవాలి. పూర్వము ఉదయము, మద్యాహ్నము, సాయంత్రము గుడి గంటలు విన్న తరువాతనే భోజనము చేసెడివారు. అంటే మునుపు ఊరికంటే ముందు గుడిని నిర్మించి దాని ఆధారమున ఊరు నిర్మింపబడెడిది. గుడిలో ప్రతి రోజు మూల విగ్రహమును కడగాలి. విగ్రహమునకుపయోగించే వస్త్రము రోజు శుభ్రము చేయాలి. పూజలు, దీపారాధన నిత్యముండాలి. అప్పుడే మనభక్తి ఫలించి మనకు కావలసిన అవసరములు తీరును. ఇట్టి ప్రధాన లక్ష్యములతో గుడికి వెళ్ళాలికాని విహార యాత్రకు వెళ్ళు రీతిలో యుండరాదు. ఆలయ పరిసరములలో మల మూత్రములను విసర్జించుట, ఉమ్మివేయుట, చీదుట చేయరాదు. ఇతర అపరి శుద్ధ పనులు జరుగరాదు. ద్వజస్థంభము నీడలో నిలబడుట, పూజ అయిన తరువాత విగ్రహమును తాకుట, తల దువ్వుకొనుట, కాళ్ళు చాచి కూర్చొనడము, నిద్రించడము, వ్యర్థ ప్రసంగములు చేయుట ఇవి ఆలయ ప్రాంగణములో జరుగరాదు. విగ్రహమునకు బలిపీఠమునకు మద్య నడవడము చేయకూడదు. గుస గుసలు, గట్టిగ నవ్వడము, ఆలయ ప్రాంగణమున ఆట లాడడము కూడ నిషిద్ధము. అభిషేకము, నైవేద్యము జరిగే సమయములలో కూడ దైవ దర్శనము చేయరాదని గ్రంథములు తెలుపుచున్నవి. ప్రధాన దేవత పరిపూర్ణ ప్రసన్నమై అభిముఖముగా యున్నపుడే దర్శించవలెను. ప్రధాన ద్వారముగుండానే వెళ్ళి దర్శనము చేసుకొనవలయును గాని వేరొక దొడ్డిదారుల గుండ ప్రవేశించరాదు. శ్రీ స్వామి వారికి అర్చనలో, హారతులో యిచ్చు సమయమున కాళీ చేతులతో పోరాదు. మనము తెచ్చిన పూజా సామగ్రి అర్చకుల కిచ్చిన తరువాత వెనుక భాగమును విగ్రహమునకు చూపకుండ బయటికి రావలెను. ప్రదక్షణము చేయునపుడు ముకుళిత హస్తములతో, స్తోత్రముతో, నిశ్చలమనస్సుతో మూడు లేక ఇరువది యొక్క పర్యాయములో ప్రదక్షణము చేయాలి. ఇవి బేసి సంఖ్యలలో వుండాలి. దేవునకు బేసి సంఖ్యలోను, దేవతకు సరిసంఖ్యలోను వుండాలి. ప్రదక్షణ నమస్కారములైన తరువాత దైవ సన్నిధిలో కొంచెము సేపు సేద

దీరి స్వగృహము చేరవలెను. ఇట్లు మనము [illegible] అనుసరించినపుడే మన సంకల్పములు, కోరికలు [illegible].

మనలో దైవత్వము ఏర్పడుటకు గుడిలో అభిషేకము, అర్చన ఆరాధన అభిషేకానంతరము దేవునికి వస్త్రము, యజ్ఞోపవీతము, గంథము, అక్షితలు, నివేదన మరియు ఉపచార పద్దతులు కలవు. ఈ పద్దతుల వలన దైవ శక్తి ద్విగుణీకృతమగును. మంత్ర, తంత్ర, ప్రతిష్ఠ, అభిషేకము వలన విగ్రహమునకు అనుగ్రహించు శక్తి కలుగును. మూల మంత్ర, యంత్రమును స్థాపించు స్థలములో కలశ స్థాపన చేసి ఆ వాహన చేయుదురు. దీనినే క్రియా శక్తి యనబడును. ఇట్టి కార్యక్రమములు అందరూ చూచుట మంచిది. అందువల్ల దేవునకు లేక దేవతకు రెండు మూడు రకములుగా దైవ శక్తి గలుగును. బహుజన స్తోమతతో కూడుకొన్న అభిషేక, అర్చనలు, హోమాదికములు చేసిన దైవశక్తి వెలుగొందును. ఇంటి యందు చేయు పూజకు పూలు, గంధము, అక్షింతలు మాత్రము తప్పక యుండవలెను. పూజ తరువాత తీర్థా నంతరము తిలకము దరించవలెను. తీర్థము మూడు పర్యాయములు తీసుకొన వలెను. ఒకటి శరీర శుద్ధికి, రెండవది ధర్మసాధనకు, మూడవది పరమ పదము నొందుటకు. అక్షింతలతో ముఖ్యముగ పూజించుటకు కారణమేమన వడ్లగింజలు మోసుగలిగి మొలకెత్తుటకు అనుకూలమై కర్మ వాసనలతో కూడుకొని యున్నవి. బియ్యము అట్టి కర్మవాసనలు లేనటు వంటివి. అందువలన కర్మవాసనలు లేక దూరముగ నుండి మరల చావు పుట్టుకలు ఉండకూడదను బావనతో అక్షితలతో పూజలు చేయుచున్నారు. ఎందువలననగా త్రిమూర్తులు, త్రిదేవేరుల వర్ణాంశములతో అనగా ఎరుపు, తెలుపు, పసుపు వర్ణములతో (కలిపినవి) ప్రణవ స్వరూపముగా యున్నవి. ఎట్లన ఎరుపురంగు పార్వతీ పరమేశ్వరులకు, తెలుపు రంగు లక్ష్మీ విష్ణువులకు, పసుపు రంగు సరస్వతీ బ్రహ్మలకు ప్రతీకగా యున్నవి. కాన అక్షింతలు త్రిమూర్తుల, త్రిదేవేరుల స్వరూపమై త్రిగుణాతీతమై యొప్పుచున్నవి. అట్టి త్రిగుణాతీతమైన ప్రణవ స్వరూపముతో కప్పబడిన అక్షింతలతో పూజించువారికి మోక్షప్రాప్తి కలుగును.

దేవతల అభిషేక తీర్థమును ఎందుకు సేవించవలయుననగా శిలలో తయారైన శెలలు (విగ్రహములు) అద్భుతమైన, మహిమాన్వితమైన దైవశక్తులతో కూడి యుండును. ఉదాహరణకు సాలిగ్రామము శిలయేకదా. ఇదియావత్ ప్రపంచములో రెండు స్థలములలో తప్ప యింకెక్కడ దొరకవని గ్రంథములు తెలుపుచున్నవి. ఒకటి నేపాలులో ఖాట్మండు నగరమున కుత్తరమున గండకీ నదీ తీరమున ముక్తి నాథమనుపేర ప్రసిద్దమై యున్న సాలగ్రామ క్షేత్రము ప్రసిద్ధమై యున్నది. ఈ నది నుండి సాలగ్రామములు తీయుదురు. రెండవది హిందూదేశము నందలి నర్మదానది యందు దొరకును.

[illegible]లు యే విధముగ తయారగునో ఆ విధముగానే [illegible]గ్రామము కూడ తయారగును. ఇవన్నియు మనము ప్రత్యక్షముగ చూచుచున్నవే గదా. సాలగ్రామము కూడ ముత్యము, పగడము వలె ఒక పురుగు నుండి తయారగును. అట్లు పురుగునుండి తయారై సున్నపు అంశముతో నుండును. ఇది ఆరు వేల సంవత్సరములు గడచిన తరువాత గట్టిపడును. అట్లు గట్టి పడిశిలవలెయగును. శిలగామారిన తరువాత చెకుముకి రాయిగుణములు వచ్చును. దీనికి ముందు ఇది యుగయుగాంతరములందు అణురూపముగ నుండి ఆయణువులచే ఈ రూపమును దరించు చున్నది. దీని యందున్న చకుముఖి శిలాగుణములేకున్న ఇది యిన్ని వేల లక్షలేండ్లు అస్థిత్వముగా నుండదు. ఇది భూగర్భ శాస్త్ర వేత్తల అభిప్రాయము. ఇట్టి సాలిగ్రామమును చూచినను, తాకినను (ముట్టినను) సర్వ పాపహరమని చెప్పినారు పరమ పురుషులు. దీని పరమార్థమేమన రాయి, రాళ్ళు అన్ని ఒకే విధముగ నుండవు. వజ్రము, పచ్చ, కెంపు, నీలము, గోమేధకము, వైడూర్యము, పుష్యరాగము, ముత్యము, పగడము మొదలగు ప్రశస్తమైన నవరత్నములు, నూట అరవై రకాల విలువైన ఖనిజాలు (రాళ్ళు) గా బావించు చున్నారు. ఇవన్నియు శిలలే. ఇప్పటికి అయిదు వేల రకాల వజ్రాలు లభించినట్లు గ్రంథములవల్ల తెలియుచున్నది. కానీ ఒక వజ్రము వంటిది ఇంకొకటి లేదు. పిండిరాయి, అయస్కాంతపురాయి, బలపురాయి, తెల్లరాయి, నల్లరాయి ఇట్లు అసంఖ్యాకమైన రాళ్ళున్నవి. దీనిలో ఒకొక్క దానిలో ఒకొక్క గుణమిమిడి యుండును. ఇది ప్రకృతి నియమము. అయస్కాంత శిలయందు ఇనుము నాకర్షించు గుణమును ఎవరుంచినారు. ప్రకృతి సిద్ధమైన ఆ గుణము పరమాత్ముని నుండియే కదా సంక్రమించినది. ఈ శిలనుండి ఒక శక్తి ఉత్పాదన జరిగి బహిర్గతమగును. దీనినే రేడియేషన్ (Radiation) అని అందురు. ఇది రేడియేషన్ అని చెప్పబడు 'శక్తి' ప్రసరణము కన్నులకు సంబంధించిన నరములపై ప్రసరించవచ్చును. అదే విధముగ ఈ శక్తిగల శిలలను స్పృజించుటచే దేహమునకు విద్యుత్ శక్తి వలె ప్రసారము కావచ్చును. ఇట్టి శక్తి మానవునికి ఆరోగ్యవంతమై యుండునని మహర్షులు కనుగొని ఈ శిలలను దేవతామూర్తులుగ తీర్చి దిద్దిన శెలలకు (విగ్రహములకు) పవిత్రతను కల్పించి పూజయందు అగ్రస్థాన మిచ్చు చున్నారు.

సాలగ్రామము నిజమునకు రాయిగా మారిన సముద్ర జీవి. ఇది "జరాసిక్ టెతిన్" కాలానికి చెందినది. సంస్కృత భాషలోని సాలగ్రాం అనుమాటకు "శిలగామారి నశలభము" అని అర్థము. రుద్రాక్ష ఎంత పెద్దదైన అంతమంచిది. సాలగ్రామము యెంత చిన్నదైన అంతమంచిది. ఇట్లు అనేకానేక వేల సంవత్సరముల తరువాత ఒక ఆకారానికి వచ్చిన తరువాత దీనికి ఔషదోప యుక్తమైన గుణ మబ్బుచున్నది. ఇదియెట్లన లేత

టెంకాయ నీరు నందు ఒక గుణముం[illegible] గుణమొచ్చును. నీరంతయూ ఎండిపోయి పూర్తిగ పండిన తరువాత ఒక గుణ[illegible] వచ్చును. ఇది ప్రకృతి నియమము. ఇదే విధముగ సాలగ్రామము వంటి శిలలు అనేక వేల సంవత్సరముల తరువాత ఔషదోప యుక్తముగను, దైవ శక్తితోను కూడుకొని యున్నవి. ఈ గుణమువలన తీర్థము దేవతాశిలలపై అభిషేకించు సమయమున "ఎలక్ట్రో మ్యాగ్నటిక్ ఆక్టివిటి" ముఖాంతరముగ అభిషేక జలముగాని, పాలనుగాని స్వీకరించును (పీల్చుకొనును) అందువలన మనము సేవించు తీర్థము ఓఔషదోప యుక్తమై యున్నది.

ఇట్లే పంచలోహములతో తయారైన విగ్రహము ఔషదోప యుక్తమై అభిషేకించిన తీర్థము తీసుకొనుట వలన వ్యాది గ్రస్తులకు ఆరోగ్యము చేకూరి గ్రహశాంతి కూడ కలుగునని శాస్త్రములు చెప్పుచున్నవి. పంచలోహములు అనగా బంగారు, వెండి, రాగి, ఇత్తడి, ఇనుము.

బంగారు : ఇది కుజ గ్రహమునకు సంబంధించినది. ఇది జఠరాగ్నిని పుట్టించును. పత్యకరమైనది. ఉష్ణకరము పైత్యరోగనివారణి, వీర్యవృద్ధి, నేత్రహితవు మేదస్సు,స్మృతి, బుద్ధిని యిచ్చును. హృద్యము, ఆయుష్కరము, కాంతి, వాక్శుద్ధి, స్థిరత్వము కలుగజేయును. విషహరము, క్షయ, ఉన్మాద, త్రిదోష, జ్వర, శోషలను పోగొట్టును. శరీర కాంతి, ఉత్తేజమును కలుగజేయును.

వెండి : ఇది గురుగ్రహమునకు సబంధించినది. జీర్ణశక్తిని వృద్ధి చేయును. శీతలము, కషాయ, అమ్ల స్వాదురసములు కలది. స్నిగ్ధము, లేఖనము, వాతపిత్తములను బొగొట్టును ప్రమేహాది రోగములను శీఘ్రముగ నసింపజేయును.

రాగి : (తాంమ్రము) ఇది రవి గ్రహమునకు సంబంధించినది. కాంతికి రవికారకుడు. శ్లేష్మనివారణి. కాస రోగహరము, దృష్టిని, పుష్టిని ఒసంగును. అగ్ని వృద్ధి, అస్తులు పెరుగుట, హృదయ రోగములు, పాండు, ఉదరము, పీనసములను పోగొట్టును.

ఇత్తడి : ఇది బుదునికి సంబంధించినది. రక్త, పిత్తరోగ నివారణి, నేత్ర రోగములను, వాతరోగములను, దౌర్బల్యములను నివారించును. నరములకారకుడు.

ఇనుము : ఇది శవిగ్రహమునకు సంబంధించినది. వాంతులను, పాండులను హరించును. వీర్యమును, జఠరాగ్నిని వృద్ధిచేయును. కామం, ఉబ్బసము తగ్గించుటలో ప్రధానము. నరములకు, ఎముకలకు బలమునిచ్చును. రక్తవృద్ధి చేయును.

ఈపై లోహగుణములను గమనించియే మన మహర్షులు ఈ లోహములతో తయారైన విగ్రహములకు అభిషేక పూజలు నియమించి యున్నారు. ఆ అభిషేక నీటిని

[illegible], కేసరి శ్రీగంధము, తులసి, కలియుటచే శరీర [illegible]మని సమస్థతి లో నుంచి కాపాడును. సామాన్యముగ దేవుని పూజాగృహములో దేవుని చెంతరుద్రాక్షలు, సాలగ్రామము, శంఖము మొదలగునవి వుంచుకొందురు. దేవ దేవునకు అభిషేకించునపుడు పూజార్హమైన విగ్రహములు, పంచలోహ విగ్రహములు, సాలగ్రామము, రుద్రాక్షలు మొదలగువాటిపై అభిషేకించుట వలన తీర్థము ఔషదోప యుక్తమైన గుణము కలిగి యున్నది. ఈ తీర్థమును శంకముతో పోస్తేనే తీర్థమన్నారు. శంఖము క్యాల్షియంతో తయారు కాబడినది. మానవుని దేహమునకు యిది చాల ముఖ్యము. తులసితో కూడిన సాలగ్రామ తీర్థమును శంకులో స్వీకరించిన చాల రోగహరమని పరమ పురుషులు రుజువు చేసిరి.

ఇట్టి అభిషేక జలముచే కేవలము అల్ప ప్రమాణ ఔషద సేవ వలన రోగ నిరోదము యెట్లు జరుగునని సందేహము గలుగవచ్చును. హోమియోపతి ఔషద పద్ధతియందు ఔషద ప్రమాణము యెంత తక్కువగ యుండిన అంత ప్రభలమని చెప్పబడి యున్నది. ఈ తత్త్వపు ఆచారముపైననే తీర్థ స్వీకారము జరుగుచున్నది. అణువుగా యున్నదే బృహత్ అయి తీరుచున్నది. ఇట్లు ఔషద సేవయే గాక అతీంద్రియ శక్తులు దైవశక్తికి తోడై మానవాళిని తరింపజేయుటకు బ్రహ్మ ఋషులు యేర్పరచిన తీర్థ ప్రసాదములను భక్తితో స్వీకరించి ఆయురారోగ్యములతో సకలైశ్వర్యములు పొంది దైవసాన్నిద్యము చేరగలరు. భక్తకోటి కోరికలను దీర్చు కొంగుబంగారమై శ్రీ అరుణగిరిపై వెలసి వెలుగొందు శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని సేవించి తీర్థ ప్రసాధములను స్వీకరించి జన్మతరింపజేసుకొందురు గాక.

సర్వేజనా సుఖినో భవంతు

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః

శ్రీ అరుణగిరి స్వామి వారి మహిమలు

1. యగవూరు గ్రామం ఉలసల వాండ్ల పల్లెలో యుండు మా అన్నకుమారుడువి. నాగరాజ అనునతను అనుభవించిన నిదర్శనమును ఈ క్రింది విధముగ తెలియజేసి యున్నారు. తన యేకైక కుమారుడు మోతీలాల్‌కు ప్రపథమమున జన్మదిన సందర్భముగా శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామికి అభిషేక పూజలు జరుప నిశ్చయించి యా విషయమై అర్చకులు గూండూరావుగారికి ముందుగనే తెలియజేసి యుంటిని. అందుకర్చకులు నీవు అమర తీర్థము వద్దకు వచ్చి నన్ను ఈల వేసి పిలచినచో వెంటనే రాగలనని చెప్పి యుండిరి. అటులనే అనుకన్న ప్రకారము తమ కుమారుని జన్మదినము ఉదయముననే నేను ముందుగా బయలుదేరి అరుణగిరిజేరి ఆలయము సమీపించితిని. ఆ సమయమున గుడి వద్ద ఎవ్వరును లేక నిర్మానుష్యముగ నుండెను. నేను గుడికి పచ్చిమము వైపు నుంచి ఉత్తరదిశగా తూర్పు గుడివద్దకు జేరి ముఖ మంటపము గుండా ద్వారము వద్దకు వెళ్ళి శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి నమస్కారము లాచరించి, అర్చకులు యింకనూ రానందున వారిని చూచుటకై గుడికి తూర్పువైపున కొడి స్థంభమువైపుగా వెళ్ళి చూచుచూ వెనుదిరిగి గుడివైపు చూడగా గుడికి ముందర మండపముపై గర్భగుడి శిఖరమునకు తూర్పు భాగమున శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వాహనమైన మయూరము (నెమలి) నిలుచుని పరద్యానముగ దిక్కులు చూచుచుండుట గమనించితిని. శ్రీ స్వామి యొక్క వాహనము యిచట యెప్పుడును చూడలేదుకదా! ఇప్పు డెటునుండి ఇచ్చటికి వచ్చినదని తలంచి శ్రీ అరునగిరిస్వామిని సేవించుటకై వచ్చిన యా మయూరమునకు నమస్కరించుచూ యా సుబ్రమణ్యస్వామినే దర్శించినటుల తలంచి మనమున మరి మరి కొనియాడితిని. అంతలో యా మయూరము నన్ను గాంచుటయు జరిగి, ఇక నట యుండుట తగదని తలంచెగాబోలు నేమో తన పింఛమును పైకి తీసి రెక్కలనాడించుచు రివ్వునలేచి తూర్పువైపుగా పుట్టారెడ్డికుంటపైగా పయనించి అతి సమీపముననే యున్న అడవి ప్రాంతమువైపుగా వెళ్ళి నేను చూస్తూ యుండగనే పొదల చాటుగా మటుమాయమైయ్యెను. ముందుగ వంటరిగ వచ్చిగదా యిట్టి సుందర ధృశ్యమును దర్శించు భాగ్యము గలిగినది, అని తలంచగనే శ్రీ అరుణగిరి స్వామి మనమున నిలువగ హృదయము పులకించి భక్తితో ప్రణమిల్లితిని. ఇంతలో అర్చకులు మా శ్రీమతి జయంతి, కుమారుడు మోతి, చాకలి శిద్దయ్య భార్య రెడ్డెమ్మ, దెబ్బటి విశ్వనాథము మొదలగు భక్తులు రాగా వారికీ విషయమంతయు తెలుపగా అందరూ భక్తితో పరవశించి ఆనందించిరి. తదుపరి శ్రీ

... ద కార్యక్రమములు జరిపి తీర్థ ప్రసాదములతో స్వామిని సేవించి జరిగిన సంగటనను పరిపరి విధముల చర్చించుకొంటూ స్వగృహములను జేరితిమి.

2. యగవూరు గ్రామం బొగ్గల వాండ్ల పల్లెలో కాపురముంటూ శ్రీ అరుణగిరి స్వామికి అర్చకులుగా నియమితులైయున్న గూండూరావుగారు ఊరిలో లేని సమయమున సహ అర్చకురాలైన వారి శ్రీమతి వసంతమ్మ గారికి జరిగిన నిదర్శన భాగ్యమును ఈ విదముగా తెలియజేసి యున్నారు. ఆ రోజు ఉదయం శ్రీ స్వామివారికి పూజలు చేయుటకై కాలకృత్యము లాచరించి ఆలశ్యమగునను తపనతో త్వరత్వరగా బయలుదేరి అరుణగిరి నెక్కి ఆలయము జేరి ప్రదక్షణమాచరించి ముందరమంటప తాళములను తీసి లోనికేగి గర్భగుడి తాళమును తీసి పూజా ద్రవ్యములతో లోనికి ప్రవేశించి పూజా ద్రవ్యముల క్రిందనునిచి శ్రీవళ్ళీ దేవసేనల సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని మదిదలంచుచు వారి పాదములపై మనమూనిచూడగా శ్రీవళ్ళీ సుబ్రహ్మణ్య దేవసేనల పాదములపై వరుసగా కదలక మెదలక పవళించి యున్న నాగ సర్పమును జూచి బయభ్రాంతయై బీతిలి దిక్కు తెలియక వెనుకకు అడుగువేసి గర్భగుడి వెలుపలకు వచ్చి కనులు మూసుకొని దేవాతి దేవా వంటరిగ వచ్చిన నాకు నీవే దిక్కనియు, ఈ విధముగ నున్నచో నిన్ను నేనెటుల పూజ చేయగలను, మీరు తొలగిననే గాని పూజ చేయజాలను స్వామియని తలంచుచూ కనులు తెరువకనే కొంతతడవు నిలుచుండి పోయితిని. కొద్ది సేపటికి ఎందుకలాభీతి జెందుతూ నిలుచున్నావు అనిపించగా కన్నులు తెరచిచూడగా ఆ సర్పరాజము ఎటు వెళ్ళిన దోగాని గర్భగుడి యంతయు పరిశీలించియు, వెలుపలంతయు వెతకినను కనుపించక అదృశ్యమైనది. ఇది యంతయు స్వామిమాయ యేయని తలంచి భయ భక్తులతో శ్రీ స్వామివారికి పూజాధికములు గావించి ధూపదీప నైవేద్యములతో అరాధించి సదరు విషయమునే మదిదలంచుచు గృహము జేరి అచట నున్న భక్తులకు ప్రసాదములనిచ్చి అచట జరిగిన అద్భుత విషయమును తెలియజేయగ అందరూ వింత వింతలుగా మాటలాడ దొడంగి ఆయన లీలలు యెవరి కెరుకయని కొనియాడిరి.

3. కలికిరి వాస్తవ్యులు అయిన శ్రీ మదన మోహన రెడ్డి యనునతను భాకరాపేటలో సుమారు పది పండ్రెండు సంవత్సరములుగ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో వకేషనల్ ఉపాధ్యాయుడుగా పనిచేయుచున్నారు. ఇతను అప్పుడప్పుడు శ్రీ అరుణగిరి సుబ్రమణ్యస్వామి వారిని సేవించి తరించి వచ్చు చుండెడి వారు. ఇట్లు కొంత కాలమునకు అనగా 1994 సం॥ ఆడి కృత్తికకు మదనమోహన రెడ్డియు అతని శ్రీమతియు వారి పిల్లలిద్దరితో కూడి శ్రీ అరుణగిరికి వెళ్ళు సమయమున నా భార్యయు,

మామనుమరాలు జ్యోతిశ్రీ కూడా వారి వెంట ... సుబ్రహ్మణ్యస్వామివారిని దర్శించి వారి ఆశీర్వాదములు పొందవలయునని వువ్విల్లూరుచు బస్సులు లేనందున కాలినడకనే సుమారు 5 కి.మీటర్లు నడచి యెండయనక ప్రయాసతో అరుణగిరి చేరి అమర తీర్థములో ముఖ ప్రక్షాళనము గావించుకొని ఆలయము చేరి ముమ్మారు ప్రదక్షణము గావించి అచట చేరి యున్న జన సమూహమును చూచి శ్రీ స్వామివారి దర్శనము కష్టమనితలచి బైట యొక చోట తాము తెచ్చుకున్న బ్యాగులు ఒకచోట నునిచి మదన మోహనరెడ్డి వాటి వద్దనే యుండి మిగతవారిని చూచి మీరు వెళ్ళి శ్రీ స్వామివారి దర్శనము చేసుకొని రమ్మని పంపిరి. వారు వెళ్ళి జనస్తోమతలో కష్టముతో దర్శనము చేసుకొని తిరిగివచ్చిరి. మదన మోహనరెడ్డి వారు వచ్చిన తరువాత ఇట్టి స్త్రీ జనస్తోమతలో తనుపోయి శ్రీ స్వామిదర్శనము చేయుట కష్టమని తలంచి కొంత సమయము జరిగిన తదుపరి వెళ్ళదలచెను. ఎంత సమయము జరిగినను జనము తగ్గనందున ఈ స్వామిని యింతకుముందు ఎన్ని పర్యాయములు చూడలేదు. ఈ దినము చూడక పోయినంత మాత్రమున యేమగునని తలంచి శ్రీ స్వామివారిని దర్శించకయే తిరుగు ప్రయాణమై స్వగృమము చేరితిమి. తదుపరి రెండు మూడు రోజులకు శిరోవేదనముతోను, శరీర బాదలతోను, జ్వరముతోను బాధపడసాగితిని. ఇది చూచిన నా శ్రీమతి మీరు కొండకు వెళ్ళి దైవ దర్శనము చేసుకొనకనే యింటికి చేరితిరి. అందువల్లనే మీకిన్ని బాధలు కలిగినవి అని పలుకుచుండెను. రాను రాను తన బాధలు ఔషదములకు కూడ తగ్గక బరింపలేనివిగా ఎక్కువ కాజొచ్చెను. అప్పుడు తను చేసిన తప్పిదమును మనమున దలంచి స్వామీ! నా తప్పును క్షమింపుమని వేడుకొంటిని. నాటి రాత్రియే స్వప్నములో తాము శ్రీ అరుణగిరికి స్వామి దర్శనార్థమై కృత్తిక రోజు జరిగిన విధముగానే అందరూ వెళ్ళినట్లు కలగాంచితిని. వెళ్ళునపుడు పెద్ద అరణ్యము, కొండలు, గుట్టలు, రాళ్ళు చెట్లు చేమలతో కారడవిగా కనుపించెను. పోవుటకు సాధ్యము కాని విధముగ భయంకరముగ నుండెను. ఇట్టి భయంకరమైన అడవిలో ఆలయమును చేరుటెట్లు స్వామీ అనుకొనుచుండగనే ఆలయము కనుపించెను. వెళ్ళి ఆలయము ముందర ఒకవైపు సామానుల నునిచి నేనచటనే యుండి వారిని దర్శనమునకై ఆలయములోనికి పంపితిని. వారు తిరిగి ఎంతకూ రాకుండుటచే సామానులను వదలి నేనునూ వెళ్ళితిని. వయసు మీరిన ముదుసలి యొకతను నన్ను గాంచి లోనికి వెళ్ళుడు, స్వామిని దర్శింపుడని పరామర్శించెను. ఇంకొంచెము లోపలికి వెళ్ళునరికి వయసుమీరిన ముత్తైదువు ఒకావె పిలిచి స్వామివారిని బాగుగా దర్శించుకొనుడు. మీ బాధలన్నియు తీరిపోవునని నొక్కి చెప్పుచు తొందర చేయసాగెను. ఈ విధముగ ఆమె తొందర చేయుటయు, నా మనమున శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని ప్రార్థించుచూ స్వామి నా అపరాధమును మన్నించమని వేడుకొను చుండగ స్వామి

... అంతలోనే నా శరీర మంతయు చెమటలు ...ట్టి, మైకము క్రమ్మి నెమలిపై వాలిపోయినట్లు, నా శరీరమందు గల బాధలన్నియు కొంచెమ కొంచెముగా తగ్గిపోవుచున్నట్లు అనుపించసాగెను. అట్లు కొంత సమయమునకు నా శరీరమంతయు తేలికయై యుల్లాసముగ నున్నట్లుతోచెను. నేను స్వామికి తనివి తీర మ్రొక్కుకొని ఆలయము వెలుపలకు వచ్చి చూడగా నా భార్య పిల్లలు కూడ నచటనే యుండిరి. ఇంతలో నాకు నిద్రాభంగమయ్యెను. నిద్రలేచి చూడగ నిజమునకు నా శరీర మంతయు చల్లగను, ఉల్లాసముగను, ఆరోగ్యముగ నుండెను. నేను చెందిన సంబ్రం బాశ్చర్యములకు మేరలేదు. నా భార్యను నిద్రలేపి జరిగిన విషయ మంతయు వివరించితిని. నా భార్య అమితానంద భరితురాలై సంతసించి నీ వా సుబ్రహ్మణ్య స్వామిని దర్శించి ధన్యాత్ముడైనట్లు వివరించి, మీరు తిరిగి శ్రీ అరుణగిరి స్వామిని దర్శించి తన తప్పిదమును మన్నించమని వేడుకొనునట్లు హితవు బోధించిరి. అప్పటి నుండి తరచు శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని దర్శించి నా యిడుములను బాపమని స్వామికి విన్నవించు కొనుచున్నాను. అని తనే స్వయముగ నాకు పై విషయములను తెయజేసిరి.

4. మా అన్న కుమారుడైన వి. నాగరాజ, మరియు అర్చకురాలు శ్రీమతి వసంతమ్మగారలు యొక పర్యాయము జరిగిన అత్యద్భుత నిదర్శన దృశ్యమును ఈ విధముగ దెలియ జేసిరి. తన కుమారుడు మోతీలాల్‌కు జన్మదిన సందర్భమున శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము చేయుటకై గుడికి వెళ్ళితిమి. అప్పటికే అచట చేరి యున్న కొందరు భక్తులను గాంచితిని. అర్చకులు లేనందున సహ అర్చకురాలైన అర్చకుల వారి భార్య శ్రీమతి వసంతమ్మ శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి వారి పూజా కార్యక్రమముల నెరవేర్చుటకు సిద్ధమగు చుండిరి. మమ్ములను చూడగానే లోనికి రండని ఆహ్వానించిరి. నేను, నా భార్య శ్రీమతి జయంతి, కుమారుడు మోతీలాల్ మువ్వురము మద్యనున్న మండపము ప్రక్కన నిలుచుండి అర్చకులు చేయు పూజా కార్యక్రమములను తిలకించుచుంటిమి. ముందుదిన పూజాదికముల నంతయు శుభ్రపరచి అమర తీర్థ జలములతో స్వామిని అభిషేకింపనెంచి మేము ముందుగా అభిషేకము చేయుటకు తెలిపి యున్నందున మమ్ములను ముందునకు రమ్మని ఆహ్వానించిరి. మేము గర్భగుడికి ఎదురుగనున్న మయూర వాహనమునకు యిరువైపుల నిలచుని పూజా ద్రవ్యముల అర్చకుల కందించితిమి. వారు నామ, మంత్ర, అర్చనాది యుక్తముగ అభిషేకాది పూజలు, ధూప దీపనై వేద్యములతో పూజించి తీర్థముల నొసంగు సమయమున గర్భగుడి ద్వారము ఉత్తర బాగమున తూర్పుగా నిలుచొని యున్న నాగరాజుకు అర్చకులు తీర్థములివ్వగా తీసుకొని యేదొ శద్ధమైనటుల గమనించి శబ్దమైన దిశగా ప్రక్కగా క్రిందికి చూడగా అచట తన కాలికి దగ్గరగా తూర్పు దిశకు వెళ్ళుటకు ప్రయత్నించుచూ యున్న నాగ సర్పమును జూచి భయమొంది ప్రక్కనున్న మయూర

వాహనముపైగా ఎగిరి దాటుకొని మంటప [illegible] వెలుపలకు వెళ్ళుట గమనించిన అర్చకులు ముందర అచట గల సర్పమును గాంచి పాము, పాము అని అరవసాగెను. అచట చేరి యున్న గురప్పకుమార్తె విజయ, దర్మవరం భాస్కర, చిన్న రెడ్డికుమార్తె సంపూర్ణ, చాకలి శిద్దయ్య భార్య రెడ్డెమ్మ, తోటలక్షుమయ్య కుమారుడు ఈశ్వరయ్య, శ్రీమతి జయంతి, మోతీలాల్ అందరూ సర్పమును జూచి భయము జెందగ ఉత్తరపు వైపునున్న గోడనానుకొని నెమ్మది నెమ్మదిగా ప్రాకుచూ, మా చర్యలను గమనించుచూ అప్పుడప్పుడు పడగలిప్పుతూ తూర్పు దిశగా సాగి ఈశాన్యమూలగా కమ్ములతలుపు గుండవెలుపలి మంటపము ఉత్తర గోడనానుకొని తూర్పుదిశగా ఈశాన్యముగా సాగి పడికట్లపై ఉత్తరదిశగా క్రిందకు వెళ్ళినది. ముందర మంటపములో నిలుచున్న నాగరాజయు, మేమందరము అచట జరిగిన మావింతను కన్నులార గాంచితిమి. అట్లు పూజా సమయమున అచటకు చేరిన యా సర్పరాజమును గాంచి యాకందకోట కందస్వామియే అరుణగిరి నిలయుడై తన లీలా వినోదములను అచ్చరు వొందునటుల భక్తులకు జూపు చున్నాడని అర్చకులు వారి కుటుంభము, నాగరాజవారి కుటుంభము, అచట చేరి యున్న భక్తులెల్లరు అరుణగిరీశుని కొనియాడినట్లు ప్రత్యక్షముగ తెలియజేసిరి.

5. శ్రీ అరుణగిరికి సుమారు నలబై ఐదు కిలోమీటర్ల దూరములో యున్న యల్లమంద గ్రామములో యుండు వి.ఎ.ఒ. గారైన జూపూడి ప్రభాకరరావు గారికి సంతానము లేక విచారించు సమయమున శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామిని సేవించిన సంతానము కలుగునని తెలుసుకొని వారి భార్య శ్రీమతి రెడ్డి రామలక్ష్మమ్మగారితో కలసి యిరువురు 1982 వ సంవత్సరములో ప్రతి బుదవారము వంతున ఆరువారములు ఆ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామిని భక్తి శ్రద్దలతో సేవించగా వారికి 1983 వ సం॥లో పుత్రికా సంతానము కలిగెను. ఆ బిడ్డకు శ్రీ శివదీప అనునామమిడిరి. చూచి తిరాస్వామి కరుణ. ఇట్లు అరుణగిరీశుడు ఎందరికో కోర్కెలను దీర్చునాథుడై వెలయుచున్నాడు.

6. చిన్న గొట్టిగల్లు మండలం, చిన్న గొట్టి గల్లు నివాసి వైశ్యులు నూనె సత్యనారాయణ శెట్టి శ్రీ అరుణగిరి స్వామి సేవకు ప్రతి మంగళవారము వచ్చునట్లు తెలిసి విచారించగ అతను తన మనోవేదనను భక్తితో విలపించిరి. వీరిది వ్యాపార జీవనమనియు, సుమారు పది లక్షల పెట్టుబడితో వ్యాపారము చేసికొనుచూ సుఖ జీవనము చేసుకొనుచుండగ కొంతకాలము క్రిందట తనకు తెలియకనే, ఎట్టి దుర్వసనములు లేకనే పెట్టుబడికి మించి అప్పులపాలై సంసారము కూడ జరుగని దారిద్ర్యము ననుభవించు సమయమున తన యింటి యందు పాత గ్రంథమొకటి దొరుకగా దానిని చదివి అందు గల శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజలు, ఋణ విముక్తి

[illegible] ంతమున వెలసి యుండు శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామిని సుమారు పది నెలలుగా ప్రతి మంగలవారము దర్శించుకొను చున్నాను. మొదటి రోజు శ్రీ సుబ్రమణ్యస్వామిని దర్శింపనెంచి తన వద్ద బస్సు చార్జీలు కూడ లేని పరిస్థితిలో యెటులనో తెలిసినవారి జీపులో భాకరాపేట జేరి నడచి వెళ్ళి శ్రీ అరుణగిరి నాధుని దర్శించి తన దీనగా ధనువినిపించి తిరుగు ప్రయాణములో యెవరో స్కూటరుపై వచ్చి తనను భాకరాపేట చేర్చిరి. తిరిగి అదే జీపులో చిన్న గొట్టి గల్లు చేరితిని. శ్రీ స్వామివారికి "ఒక్క రూపాయి" దక్షిణ వేయుటకు కూడ శక్తి లేనినన్ను తన దగ్గరకు రప్పించుకొనిన శ్రీ అరుణగిరి స్వామి మహాత్యము నా జీవితమున మరువరానిది. ఇదే విధముగా రెండవ పర్యాయము, మూడవ పర్యాయము కూడ ఆ భగవంతుని అనుగ్రహము వల్లనే స్వామి దర్శనము చేసుకొనుచున్నాను. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా శ్రీ స్వామివారు శ్రీ అరుణగిరికి రప్పించుకొనుచునే యున్నారు. ఇప్పటికి నాఋణములన్నియు సుమారుగా తీరినవి. నాకు ఆ రోజుకు రోజు కావలసిన బత్తెమును, ఖర్చులకు ఆసుబ్రమణ్యస్వామియే యొనగూర్చుచున్నారు. ఇది నిత్య సత్యము. ఇప్పుడు నా బిడ్డలను కూడ రెషిడెన్షియల్ స్కూలులో చేర్పించి చదివించుకొనుచున్నాను. నా భార్య శ్రీమతి మణెమ్మకు కడుపు నొప్పితో బాధ పడుచుండెడిది. డాక్టరుకు చూపించగ ఆపరేషను చేయవలెను. పది వేల రూపాయలు ఖర్చు అగునట్లు తెలిపి కొన్ని దినములకు మందులు వ్రాసియిచ్చి వాడమని చెప్పిరి. నేను నమ్ముకొన్న శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామిని కుటుంభ సమేతముగ శ్రీ అరుణగిరి నాధుని దర్శించి యిట్టి సమయములో నీవే మాకు దిక్కుమమ్ము కరుణించి మా కష్టము లీడేర్చుమని వేడుకొంటిమి. మందులు వాడిన తరువాత కొన్ని దినములకు డాక్టరు వద్దకు వెళ్ళి చూపించగా ఆపరేషను చేయవలసిన అవసరము లేదనియు ఆరోగ్యము కుదుటపడినదనియు తెలియజేసిరి. మాపై కరుణ గలిగి మమ్ము కాపాడిన శ్రీ అరుణగిరి స్వామినియే మని యెంతని పొగడగలను. ఆయనే మాకు అన్ని విధములా దిక్కని ప్రతి మంగళవారము శ్రీ అరుణగిరి స్వామిని సేవించుకొనుచున్నాని స్వయముగా తెలియ జేసిరి.

7. కంగుంది మునిరత్నం ఆచారి, సినిమా ఆపరేటరు. చిన్న గొట్టి గల్లు వాస్తవ్యులు. కొంత కాలముగా చెడు సహవాసములతో ఆరోగ్యము చెడుటయేగాక ధనవ్యయము, పరుల నిందలకులోనై మనో వ్యాకులతతో బాధపడు సమయమున నూనె సత్యనారాయణశెట్టి వలన శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామి యొక్క మహిమ విని వారును వీరికి తోడై ప్రతి మంగళవారము శ్రీ స్వామివారిని దర్శించి సేవించుచు రాగ తన మానసిక వేదనలు తగ్గి సన్మార్గ ప్రవర్థలనల యందు ఆసక్తి పెంపొంది దైవ చింతన

గలిగి శ్రీ వారి కరుణచే ధనవ్యయము తగ్గుటం [illegible] అరునగిరీశునిపై యెనలేని బక్తి, విశ్వాసములు యేర్పడినటుల వారే నాతో స్వయమ [illegible] తెలియజేసిరి.

8. రాజా సురేష్ అనునతను కూడా వైశ్యులు, చిన్న గొట్టిగల్లు వాస్తవ్యులు. ఇతను చిన్న చిన్న వ్యాపారములు చేసుకొనుచు ఖచ్చితమైన మాట కారియని పేరు తెచ్చుకొని యుండెను. ఇటు వంటి సమయములో అప్పులు చేయుటయు, ఖచ్చితముగా మాట ప్రకారము అప్పులు తీర్చుటయు జరుగుచుండెను. కొంతకాలము క్రిందట ఉన్నట్లుండి పెట్టుబడి యంతయు తనకు తెలియకనే హరించి పోయి సుమారు రెండు లక్షల వరకు బాకీలు నిలచిపోయి, బాకీదారులచే నానా బాధలు, అవమానములు పడి చివరకు ప్రాణత్యాగమునకు కూడ వెనుదీయని పరిస్థితియేర్పడినది. ఇట్టి సమయములో శ్రీ అరునగిరి స్వామివారి మహిమలు విని వారిని ప్రతి మంగళవారము సేవింప దొడగెను. ఇట్లు కొన్ని వారములు జరుగగా అప్పుల నిర్భందము కొంత సడలి ఋణభారము తగ్గించుకొనుటకు వ్యవధి దొరికినది. ఇది శ్రీ అరునగి స్వామియే నాకు చేసిన సహాయముగా తలంచి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పైననే భారము వేసి ఋణ భాధను తగ్గించుకొనుటకు శ్రీ స్వామినే నమ్మి సేవించుకొను చున్నాను. అని శ్రీ స్వామివారి అనుగ్రహమును స్వయముగ విశదపరచిరి.

9. సుమారు యిరువది ఐదు సంవత్సరములకు పూర్వము జరిగిన సంఘటన ఒకటి వెలుగలోనికి వచ్చినది. భాకరాపేటలో టైలర్‌గా పనిచేయుచూ సుమారు ముప్పది యేడు సంవత్సరముల వయస్సుగల గానిగపెంట వెంకటాచలం అనగా పాలమాకుల పల్లెలో యుండు గానిగపెంట క్రిష్ణయ్య కుమారుడు, సుమారు తన వయసు పది, పంద్రెండు సంవత్సరముల మద్య తన స్నేహితుడు గాజులవాండ్ల పల్లి వాస్తవ్యులు గుజ్జంకొండ పాపయ్య కుమారుడు సుబ్రమణ్యం, గాజుల రామయ్య కుమారుడు నాగరాజ ఈ ముప్వురు కలసి అప్పుడప్పుడు శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్య స్వామి వారి సన్నిధికి వెళ్ళి ఆ దేవ దేవుని ఆరాధించి, కొంత తడవు అచట ఆటలాడుకొని తిరిగి వచ్చెడివారు. ధర్మకర్త శ్రీ గుమ్మడి పాపయ్య గారు అప్పటిలో డబ్బా రేకుతో ఉండి నొకదానిని తయారుచేయించి శ్రీ స్వామివారి వద్ద వుంచి యుండిరి. ఈ ముప్వురు శ్రీ స్వామివద్దకు వెళ్ళినపుడు ఆ వుండీని ఎత్తి అందుగల చిల్లరను ఊగించి వచ్చెడి శబ్దముతో ఆడుకొని శ్రీ స్వామివద్దనే వుంచి వచ్చెడివారము. అట్లు చేయుచూ ఒక పర్యాయము బీగము సరిగా లేనందున అందులోని చిల్లర డబ్బులతో ఆడుకొని ముప్వురు జోబులు నింపుకొని గుడి వెలుపలకు రాగ అంతలోనే గంభీర స్వరముతో "యెవరు రా దొంగ వెదవలు పట్టుకోండి వారిని" అని భయంకరమైన శబ్దము మా చెవులలో మారు మ్రోగుచు

[illegible] ముప్వురము భయకంపితులై నలువైపులా పరుగిడి [illegible]తిమి. ఎవరునూ కానరాలేదు. గుడి లోపలకు వెళ్ళి చూచితిమి. అచటనూ ఎవరూ లేదు. అంతట మేము చేసిన తప్పిదమును మన్నించమని ముప్వురు ప్రార్థించి భీతితో ఇల్లు చేరితిమనియు, అప్పటి నుండి నేటి వరకు కూడ ఆభయోత్పాతమైన భయంకర శబ్దము నా చెవుల మారు మ్రోగుతూ భయకంపితుని జేస్తూ మరువరాని సంఘటనయై మదిలో మెదలుతూనే యున్నది. అని గానిగపెంట వెంకటాచలపతి తన అనుభవమును శ్రీ అరుణగిరి స్వామి మహిమను తెలియజేసిరి.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి శ్రీ అరుణగిరిపై వెలసి అరుణగిరి నాథుడై ప్రాంతపల్లె సీమలు, గ్రామములే కాక దూర ప్రాంతముల భక్త జనాథులందరిని బ్రోచుచు వారికోర్కెల దీర్చుచు బాధలను బాపి తరింపజేయుచున్న వేలాయుధుని హృదయపూర్వకముగా అంజలి ఘటించు చున్నాను.

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః

ఓమ్ తత్ సత్

6. భక్తి భావ[illegible]

భక్తిని మూడు విధములుగా బ్రహ్మఋషులు సెలవిచ్చియున్నారు. అవి భాహ్య భక్తి, యేకాంత భక్తి, అనన్య భక్తి అని నిర్ణయించి యున్నారు. బాహ్య భక్తి అనగా పుణ్యానదులలో స్నామాచరించడము, ఆలయములయందు విగ్రహములను పూజించడము, ఆలయములను కట్టించడము, ఆలయములకు మాన్యములనీయడము, భజనలు, ఆరాధనలు, యజ్ఞ యాగాదులు, వేషములను ధరించడము, దాన ధర్మములు చేయడము లాంటివి బాహ్య భక్తి యనబడును. ఇవి అన్నియు మానవుని యొక్క ఆశలను తీర్చుకొను భక్తియే గాని వేరు కాదు. యెట్లన పదవుల కొరకు, విద్యల కొరకు, కార్య సాధనల కొరకు, సంతానము కొరకు, ఆరోగ్యము కొరకు, ఆనందము కొరకు, కీర్తి గౌరవములకొరకు, భోగ, క్షేమ, బాగ్యముల కొరకును ప్రతి పలములను కోరి చేయుచుండు భక్తిని బాహ్య భక్తియనిరి. భగవంతుని దర్శించవలయుననిన మూడు మెట్లు దాటవలెను. అందు మొదటి మెట్టు బాహ్య భక్తి. దీని వలన యేయే ఉద్దేశములతో పూజలు చేయుచుందురో వారు మరు జన్మమందు దానికి దగిన ఫలితములను పొందుచుందురు.

రెండవది యేకాంత భక్తియనగా స్థూల, సూక్ష్మ, కారణముల నెరిగి సకల ధర్మములను గ్రహించి బాహ్య భక్తికి అతీతులై యుందురు. ఇటు వంటి భక్తి అవలంబించి యుండు వారలే బ్రహ్మజ్ఞానులు. యెట్లన స్థూలము జడమనియు, సూక్ష్మము ప్రకృతి స్వరూపమైన మాయయని, ఈ స్థూల సూక్ష్మ రూపముల కలయిక యందు అనగా మానవ శరీర మందు కర్త, కర్మ, క్రియ స్వరూపియై ప్రకాశించు జీవకళయే జ్యోతియని, బ్రహ్మమని, చిదా భాసుడని, అట్టి చిదాభాసుడే జీవకళయై శరీరముల యందు ప్రకాశించుచున్నాడని, కర్మల ననుసరించి ఈ జీవుడు మరుజన్మ దాల్చుకొంటూ కర్మలు తీరినేని ఉండబడు కర్మలకై, మరుజన్మకై శరీరమును విడచును. అటువంటి "చిదాభాసుని" దర్శించుటకై చేయు ప్రయత్నమే యేకాంత భక్తి యనంబడును. అది యెట్లన మనస్సు అచంచలమై తిరుగుచున్నపుడు తమ జ్ఞానము కూడ మనస్సును వెంబడించియే యుండును. మనసు చేత పరీక్షించుటకు జ్ఞానము కావలయును. అందువలన మనస్సును అభ్యాసముచే అంతరంబున నిలుపవలెను. మనో వ్యాపారముల నిలువరించి పూరక, రేచక, కుంభకముల ద్వారా సంక్రమించిన జ్ఞాన శక్తి, పంచ మహా భూత శక్తులతో కూడ యుండు జీవకళ జ్ఞాన జ్యోతిగా ప్రకాశించును. ఇటు వంటి జ్ఞాన జ్యోతిని కొందరు ఓంకారమునందును, కొందరు మగ్నత్వమునందును, చైతన్యమునందును, ప్రజ్ఞానము నందును, హెచ్చరుక యందును గాని లయింపజేసిన శ్వాస వేగము తగ్గిపోవుటయే

[illegible] నముగ గదులు చుండును. అట్టి సమయమున [illegible]ల్లన్నానని గ్రహించిన, ఓంకార నాధము పలుకుచుండుట వినిపించును. అట్టి ఓంకార నాధము నిలుపుటకు ప్రయత్నించినను నీ యొక్క అధీనము లేకయే స్వతంత్రముగా ఓంకార నాధము పలుకుచుండును. ప్రజ్ఞాన స్వరూపమైన ఓంకార శబ్దము స్వతంత్ర మైనది, అనంతమైనది, ఆది శక్తియు నదియే. ఇటువంటి భక్తి తపస్సపన్నులైన బ్రహ్మజ్ఞానుల వలననే మనకు స్థూల, సూక్ష్మ, కారణముల యొక్క రహస్య బ్రహ్మజ్ఞాన తత్వము చేకూరుచున్నది.

అనన్య భక్తి యనగా బాహ్య భక్తియందును, యేకాంత భక్తియందును, ఆరి తేరిన తర్వాతనే అనన్య భక్తి గలుగును. నేను నాది, అను స్వభావముండుట వలన నాది, నావారు అను బావము కలుగుచున్నది. ఇటువంటి బ్రాంతి వలన బాధ్యత లేర్పడుచున్నవి. భాద్యత వలన కార్య సాధనలకు పూనుకొనవలెను. అట్లు చేయు కార్యములందు, సత్కర్మలు, దుష్కర్మలు కలుగుచున్నవి మీ కర్మ లనుభవించుటకు మరుజన్మ గలుగుచున్నది. నేనను బావము లేనిచో కర్మలుండవు. యెట్లన సూర్య బింభము నీటి యందు కనబడకుండ పోవలయుననిన నీరు తేకపోవలయునే గాని సూర్య బింబమును పోగొట్ట జాలము గద. ఈ విధముగ తర్కించి చూడగ నేనను స్వభావము, జీవకళ, జ్ఞానేంద్రియ మందు చేరి యుండునపుడు మాత్రమే కలుగుచున్నది. జీవకళ సుషుప్తి యందుండు నపుడు నేనను బావము గాని, తెలివి, జ్ఞానము కూడా యుండదు. ఈ శరీరమునకు కారణ భూతమైన జీవ కళ, జ్ఞానము, తెలివి, యెరుక కాదని బోధపడుచున్నది. ఈ జీవ కళ సుషుప్తియందు వున్నపుడు జ్ఞానమునకు, యెరుకకు అతీతమై శక్తి శ్వరూపముగా యున్నది. శక్తి స్వరూపము యెట్లు ఉత్పన్నమైయున్న దనగా సుషుప్తియందు ప్రజ్ఞానము ఓంకారమై యెరక చైతన్యముతో కూడి యుండుట వలన జీవకళ శక్తి శ్వరూపమై యున్నదని గ్రహించవలెను. ఇందు కొక దృష్టాంతరము తెలిపెదను. ఒక విత్తనపు గింజను తీసుకొని గింజను స్థూలముగను, గింజయందుండు మోసును సూక్ష్మముగను, అందుండు సత్వము జీవముగను, కారణముగను తెలియుచున్నది. సత్వము లేని విత్తనము (జీవము) మొలవదనియు సత్వమునందే ప్రకృతి అంతయు అణిగి యున్నదని బోధపడు చున్నది. గింజ యందుండు మోసు ఊడిపోయిన గింజ మొలవదని తెలియుచున్నది కదా? అదే విధముగ గింజ మోసు యందుండు సత్వము (జీవము) వలె మానవ శరీరమందు జీవకళ సత్వరూపమై యున్నదని, సుషుప్తి యందున స్వస్వరూపమైన సత్వరూపముతో జీవకళ యుండునని బోధపడుచున్నది. అట్టి జీవకళ ప్రభావము యెట్టిదని తెలిసికొనవలయుననిన 'యోగమందు' విచారించదగును. ఈ యోగము హృదయమందు జీవకళ సుషుప్తి జెందినపుడే యోగము సిద్ధించును. యోగము

సిద్ధించినపుడు ఆత్మ పరమాత్మయై భిన్నత్వ [illegible] పరంజ్యోతిలో లయించుచున్నది. భాగవతము నందు తెలిపిన నవవిధ భక్తి [illegible] గీతయందు శ్రీ కృష్ణ భగవానుడు బోధించిన పదునొకండవ భక్తి మహా శ్రేష్టమైనది. దీనినే, యేకాంత భక్తియనియు, అనన్య భక్తి యనియు గీత చెప్పుచున్నది. ఈ రెండును కడు దుర్లభమైనవి. వీరే నిజమైన పరమభక్తులు. వీరి వద్ద కరుణామూర్తియైన ఆ భగవంతుడు సర్వదాయుండును. దూడపోవు దారినే గోవు వెళ్ళునట్లు భక్తుల వెంటనే భగవంతుడు తిరుగు చుండును. అని గీతోపదేశమున శ్రీ కృష్ణ భగవానులు సెలవిచ్చియున్నారు. ఇది సత్యము, సత్యము, సత్యము.

ఈ భక్తిని గీతయందు నాలుగు విధములుగా చెప్పబడి యున్నది. 1. ఆర్థుడు : అనగా రోగము చేతను, దారిద్ర్యము చేతను భజించువారు. 2. జిజ్ఞాసువు : అనగా ఆత్మ జ్ఞాన సిద్ది కొరకు భజించువారు. 3. అర్థము గోరువాడును : ధర్మార్థకామ మోక్షములకై భగవంతుని ధ్యానించు వాడును. 4. భగవంతుని తత్వమును తెలియగోరువాడు : మోక్షమునకై భజించువాడును, ఈ నలుగురు పుణ్యాత్ములే సంశయము లేదు. పై జెప్పిన నలుగురు భక్తులలో జ్ఞానియైన వాడు మిక్కిలి శ్రేష్టుడు. ఈ భక్తి మార్గము అనేక వేల మనుజులలో ఒకరికి మాత్రము ప్రయత్నించు బుద్ధి పుట్టును. అట్లు బుద్ధి పుట్టిన అనేకులలో ఒకడు మాత్రమే నిజముగా పాటుపడును. అట్లు పాటుపడిన అనేకులలో ఒకరికి మాత్రమే భక్తి వైరాగ్యాది ధ్యానయోగము సిద్ధించును. అట్లు జ్ఞాన యోగము సిద్ధించిన పలువురిలో ఒకరికి మాత్రమే పరమ పదము లభించును. సర్వ సంఘ పరిత్యాగము కలుగక మోక్షము సిద్ధింపదనుట ముమ్మాటికిని నిజము. ఆ దేవ దేవుని దివ్య దర్శనము, సమస్త వేద శాస్త్రములు చదువుటచే గాని, తపస్సు చేతగాని, దాన ధర్మముల చేతగాని, అశ్వమేదాది యజ్ఞములచేతగాని భక్తి లేని యెడల యెవరికిని సాధ్యము కాదు "ప్రేమ" యను భక్తి యొక్క స్వస్వరూప మిట్టిదని చెప్పుటకు అలవిగానిది. భగవంతుడు ప్రేమ స్వరూపుడు, ఏ భక్తిని పొందిన పిమ్మట తది తరమేదియు కోరడో, ఎంత దుఖఃము వచ్చినను శోకింపడో, ఎవరి యందును దోషముండదో, ఇతర కర్మ విషయముల యందు రమింపడో, ఇదియే పరమ భక్తుని యొక్క లక్ష్యము. భగవద్భక్తికి జాతి, విద్య, రూపము, కులము, ధనము, స్త్రీ, కార్యములను బేదము లేదు. యెవడు ఏకాంతమందుండునో, ఎవడు ప్రపంచ బంధములను నిర్మూలన చేయునో, ఎవడు సత్వ, రజ, స్తమో గుణముల నుండి విడివడునో, ఎవడు తన యొక్క ఆశ, వ్యసనాధులను వదలునో వాడు ఉత్తమ భక్తుడని చెప్పబడును. తపస్సుచేగాని, యోగసమాధిచే గాని సాధించుటకు కష్టమై యుండునో ఆపదము కలియుగము నందు భగవంతుని భక్తి చేత సులభముగా చేకూరును. ఆ

[illegible] ధ్యానించినను అనగా ఓంకారము, ఆది శక్తిగా, [illegible]శ్వరునిగా, శ్రీ కృష్ణునిగా, శ్రీరామునిగా, శ్రీ వెంకటేశ్వర స్వామిగా, శ్రీ విఘ్నేశ్వర స్వామిగా, శ్రీ సుబ్రహ్మణ్య స్వామిగా, పరమ శివుడుగా యే బక్తితో పూజించినను, ద్యానించినను, భజించినను పర్యవసానకాలమందు ఆ పరమాత్మునిలో ఐక్యమై పోతున్నారు. ఎట్లన సముద్ర మందు నీరు సూర్య రశ్మిచే ఆవిరియై మేఘ రూపమున ఆకాశమందు చేరి తిరిగి చల్లని వాయువు తగులగానే వర్ష రూపమున భూమిపైన బడునీరు తిరిగి సముద్రమున చేరునట్లు ఆత్మలన్నియు తిరిగి తన జన్మాంతరమున ఆ పరమాత్మునే చేరుచున్నవని శ్రీ కృష్ణ భవానుడు భగవత్ గీతయందు బోధించి యున్నారు.

లోకా సమస్తా సుఖినో భవంతు

ఓమ్ తత్ సత్

7. ధ్యాన య[illegible]

ఆత్మ జ్ఞాన సిద్ధికి స్వస్వరూప విచారము కంటే మరియొక సులభ మార్గము లేదు. పరమార్థము పొందగోరు సాధకునకు ధ్యానయోగము అత్యావశ్యకమై యున్నది. ఒక వస్తువును గూర్చి తదేక నిష్టతో ధ్యానించు చున్నపుడు చిత్తమంతయు ధేయాకారముగ పరిణమించి పోవును. ఇది ప్రకృతి సిద్ధమైన నియమము. కీటకమును (పురుగును) బ్రమరము (తుమ్మెద) నిరంతరము చింతన చేయుట వలన 'కీటకము' బ్రమరాకారముగ మారుచున్నది. ఆత్మ ఒక అద్దము వంటిది. మనస్సు నందు యేదియుండునో అదియే ఆత్మయందు ప్రతిబింభించును. చిత్తము యసుర రూపము దరించిన ఆత్మ యందు ఆ యసురరూపమే ప్రతి బింభించును. చిత్తము యసుర రూపము దరించిన ఆత్మ యందు ఆ యసుర రూపమే ప్రతి బింభించును. దైవ శ్వరూపము, దేవతాశయములు ముందుంచిన చిత్తమా పరమాత్మ స్వరూప భావములే పొందును. కావున పరమాత్మనే ధ్యానించుచు చిత్తమును దానియందే లయింపజేయవలెను. మనస్సును బాహ్యము నుండి మరల్చి అంతర్ముఖ మొనర్చి ఆత్మ యందు స్థాపించి బాహ్యేతరమగు ఎద్దానిని తలంపునకు రానీయకూడదు. ఈ ప్రకారమైన ధ్యాననిష్ఠచే ప్రాపంచిక వాసనా మాలిన్యములు ప్రారద్రోలి క్రమముగ ద్యేయాకారమగు ఆత్మ స్వరూపమునే బొందు చున్నది. సముద్ర జలముతో తయారైన ఉప్పు సముద్రములో పడి సముద్రా కారము పొందుచున్నది. చిత్తము ధ్యానయోగముచే విలీనమై మహత్తరమగు ఆత్మ రూపమునే పొందుచున్నది. అదియే మోక్షము, మోక్ష ప్రాప్తి, సర్వ జనులకు యిది అత్యావశకమై యున్నది.

ద్యానమునకు "శుచౌదేశే" అని శ్రీ కృష్ణ భగవానులు సెలవిచ్చి యున్నాడు. అనగా యిల్లుకాని, మఠముగాని, వనముగాని, పర్వత గృహముగాని యేది యైనను ద్యానయోగ్యమే. కానీ శుచివంతముగను, పరిశుద్ధముగను, వుంచుకొనవలెను. సుగంథ ద్రవ్యములతో దీపా రాధన గావించి అవతార పురుషుల యొక్కయు, దేవతల యొక్కయు పఠములచే నలంకరించి దేవమందిరమువలె తయారు చేసుకొనవలెను. చిన్న పిల్లలను లోనికి రానీయకూడదు. సాధ్యమై నంత వరకు ఏకాంతముగ ఒంటరిగ ధ్యానము సలుపవలెను. మనము చేయు పనులన్నియు ప్రజల మెప్పుకు కాక హృదయ సాక్షియగు సర్వేశ్వరుని కొరకే చేయవలెను. అందులకై ఒంటరిగ ధ్యానించుటయే శ్రేష్టము. మిక్కిలి పొట్టిగానిదియు, మిక్కిలి పొడవుగానిదియు, దానిపై దర్భాసనము, దానిపై జింక చర్మము లేక పులిచర్మము, లేక కంబళిగాని పరచిదానిపై తెల్లని వస్త్రము వేసుకొని పతంజలి యోగమున చెప్పినట్లు ఏ ఆసనము వేసుకొనిన తనకు అనుకూలముగ

[illegible]ంచవచ్చును. ఆయాసనమందు కూర్చుండి [illegible]గ్రహించినవాడై ఆత్మ శుద్ధికై దైవధ్యానము చేయవలెను. ఆసన మందున్నపుడు శరీరము, శిరస్సు, కంఠము సమముగా నిక్కించి వంగకుండ నిటారుగ చలనము లేనివాడై తన చూపు నాసికాగ్రము (భూమధ్యము) చూచునట్లు దృష్టి నిలిపి ప్రాపంచిక విషయములందు మనసుగాని, దృష్ఠిగాని పోనీయక పరమశాంతుడై, పరమాత్మ ధ్యానము సలుపవలెను. యెందులకనగా బొడ్డు క్రింద మూలాధారమున నిద్రించు చుండు కుండలనీ శక్తి తీవ్ర ధ్యాన ప్రభావముచే లేచి ఉర్ధ్వ ముఖమున ప్రయాణించి స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞాచక్ర, సహస్రారములను షట్చ క్రములగుండా ప్రవహించును. శరీరము వంకరయున్న ప్రతి బంధకమౌను. ఈ ధ్యాన దృష్టిని కొందరు హృదయమందును, కొందరు సహస్రార మందును నిలుపుదురు. మోహమునకు పసుపు వర్ణము, భూత విధ్యకు నలుపువర్ణము, మనశ్శాంతికి తెలుపు వర్ణము, వశీకరణకు రక్తవర్ణము గల ఆసనములు శ్రేష్టమని శాస్త్రము చెప్పుచున్నది. ఉత్తరముఖము మనశ్శాంతి, మోక్షము. తూర్పు ముఖము మంత్ర వశ్యము కొరకు, దక్షణ ముఖము మారణ ప్రయోగమునకు, పశ్చిమ ముఖము ధన ధాన్యములు కలుగుటకు కూర్చుండి జపధ్యానములు చేయవలయునని గురుగీత బోధించు చున్నది. సమస్తమైన ఆ సనములలో సిద్ధా సనము శ్రేష్టమని సిద్దులు యెరిగించి యున్నారు. ఈ సిద్ధాసనము గుదమునకును, ఉపస్తమునకును మధ్య ప్రదేశమగు యోని స్థానమును యెడమ కాలి గుదిచే హత్తించి, కుడి పాదము యొక్క గుది చేత ఉపస్తమునకు పై భాగమున చక్కగా హత్తించవలెను. హృదయము వద్ద గడ్డమును చక్కగా నునిచి చూపు భ్రూమధ్యమున నిలిపి దైవ ధ్యానము చేయవలెను. క్షేత్రమును దున్ని కలుపుతీసి శుద్ధి పరచినాము. ఇక విత్తనము వాటవలెను. అదియే ధ్యానము. పరమశివ ప్రసాదము లేనిచో యే యొక్క సిద్దియు కలుగదు. దైవ కరుణలేని వారికి యోగ సిద్ధియు కలుగదు. ముక్తియు లభింపదు. భక్తి యక్కొటే బ్రహ్మజ్ఞాన మిచ్చునది. జనన మరణ భవరోగములను నాశనము చేయునది. పరతత్వమును ప్రకాశింపజేయునది భక్తిజ్ఞాన మొక్కటే.

మనస్సును యితర కార్యకలాపములపై పోనీయక ద్యేయ వస్తువుపైననే నిలుపుట ధారణయనబడును. ఆ వస్తువునే తదేక నిష్టతో చింతన చేయుచూ తదీయ భావనా ప్రవాహము కలిగి యుండుటయే ధ్యానమనబడును. నిరాకారధ్యానమందుజనులు హృదయ స్థమగు పరమాత్మను గూర్చి చింతన చేయుచూ అతని నిత్య తత్వ, నిర్వికారత్వ, అనంతత్వ, నిరతిశయ నానందత్వములను భావించు చుందురు. జీవుడు ఆత్మ స్వరూపుడేగనుక ఈ ప్రకారము ఆత్మాధ్యానము చేయుచూ రాగ క్రమముగ మనస్సు

అధిష్ఠానమందు లయింప తన సహజ (ఆత్మ) [illegible] ప్రారంభములో ఆత్మానుభవము కలుగక పోయినప్పు[illegible] ఆ [illegible] నిరంతరము చింతన చేయుచుండిన కొంత కాలమునకు ఆత్మ సాక్షాత్కారము తప్పక కలుగును. ఇది నిత్య సత్యము. శ్రీ విధ్యారణ్య స్వాములు కూడ యిదియే సెలవిచ్చి యున్నారు. ధ్యానము ద్వారా అసద్రూపములగు పదార్ధములే లభించు చుండ, యిక తనదైన, సత్యమైన, వాస్తవమైన, స్వస్వరూపమైనట్టి బ్రహ్మము నేల పొందలేడు. కావుననే శ్రీ కృష్ణ పరమాత్మ, మనస్సును బాహ్య ప్రపంచము నుండి మరల్చి అంతర్ముఖ మొనర్చి హృదయస్తమగు చైతన్యాత్మనే యెప్పుడూ భావించు చుండవలెనని చెప్పెను. ప్రారంభ స్థితిలో పరబ్రహ్మ స్వరూపమైన పరాశక్తిగాని, మహేశ్వరునిగాని, బ్రహ్మ, విష్ణు, కృష్ణస్వామిగాని, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి గాని, శ్రీ విఘ్నేస్వరస్వామి గాని, శ్రీరాములుగాని, యెవరి ఆకారమైనను హృదయమున భావించి భక్తితో ధ్యానించ వచ్చును. ఈ ధ్యానమను నది క్రొంత్తగా నేర్చుకొనునది కాదు. ధన, ధాన్య, కీర్తి, భోగ, యశస్సులకై యెట్టి చింతన కలదో అట్టి చింతన ఆ పరమేశ్వర పాదార విందములపై క్షణ కాలముంచినచో యమలోక ప్రవేశ అగత్యముండదు. విద్యార్థి ఏకాగ్రతతో, తదేక దీక్షతో పట్టుదలతో పాఠముల ధ్యానించి పరీక్ష నవలీలగా దాటుచున్నారు. అదే విధముగ స్త్రీ తన భర్తయందును, భర్త స్త్రీ యందును దూర దేశమేళ్ళినపుడును మదిన తలచుకొనుచును యుందురు, గాని తక్కిన యితర కార్యముల యందు అంత పట్టించుకొనరు. యువకుడు ప్రేమించిన స్త్రీ యందును, స్త్రీ ప్రేమించిన పురుషుని యందును యెట్టి తలంపులుండునో మనస్సు యెట్లు లగ్నమై యుండునో చెప్ప శక్యము కాదు. దీనిని బట్టి చూడగా ధ్యాన పద్ధతి సర్వులకు తెలిసి యున్నను, అజ్ఞానము వలన అధ్యానమును, ఏకాగ్రతను, పట్టుదలను ప్రాపంచిక విషయములపై నుంచి శాశ్వత ఫలములను, జన్మ రాహిత్యమును పొందలేక యున్నారు. ఇటు వంటి ప్రాపంచిక వృత్తులకు యెంతటి యేకాగ్రత గలదో అందు నాల్గవ వంతు అయినను భగవంతుని ధ్యానించినచో యెప్పుడో మోక్షమును పొందగలడు. మొదటిలోనే కోరికలన్నియు తొలగించి ధ్యానమందు అభ్యాసము చేసిన అప్పుడిక చిత్తము బహిర్ముఖముగాక నిశ్చలముగ దైవ చింతన యందు లగ్నమై గాలి వీచని స్థలమందు దీపము వలె నిశ్చలముగ ప్రకాశించును. ప్రశాంత చిత్తుడును, రజోగుణ వికార రహితుడును, బ్రహ్మ స్వరూపుడును, పాప రహితుడును అగు ధ్యాన యోగిని ఉత్తమ సుఖము వచ్చి పొందుచున్నది. మోక్ష లక్ష్మి వచ్చి అతని మెడలో పూలహారము వేయుచున్నది. ఇంతటి అమూల్య సుఖము తన జన్మ హక్కైయున్నను, దాని కొరకు అన్వేషించక మానవులు క్షుద్ర విషయ సౌకర్యములకై అఱ్ఱులు చాచుట శోచనీయము. కావున భోగవాంచలను త్యజించి భగవానుడు గీతయందు తెలిపిన విధముగ ధ్యానయోగ మభ్యసించి బ్రహ్మానంద మొందుదురుగాక.

[illegible] మంత్రములలో నుత్తమోత్తమము. ప్రణవము [illegible] మంత్రము ప్రాణము లేనిది. యోగ ధ్యానమునకు ప్రణవము తప్ప వేరు మంత్రముచే సాధ్యము కాదు. ఏలన యితర మంత్రము లేవైనను జిహ్వచే గాని, కంఠముచే గాని, హృదయమందు గాని చలన శక్తి లేక జపింప సాధ్యము గాదు. ఓంకార ధ్యానము మూలాధారమునుండి సహస్రారము వరకు తదేక రూపముగా నుండును. "ఓం" కారము తన్మయ మంత్రము. ఈ మంత్రము పుం లింగము, స్త్రీలింగము, నపుంసక లింగము, ఏక వచనము, బహువచన, ద్వివచనములలో నేదైనను గాదు. కనుక ఓంకారము నామ, రూప, గుణరహితము. ఇటువంటి ఓంకారమే ప్రణవ మంత్రము. జపములో మానసిక జపము ఉత్తమము. ఉపాంశు జపము మధ్యమము. వాచిక జపము అధమము అని మహర్షులు చెప్పుదురు. యెవడు వైరాగ్య భక్తితో కూడి సంసార సాగ రోత్తారణ శక్తిగల శ్రీ శివపంచాక్షరము జపించునో వాడనేక కులముల నుద్ధరించి శివలోకమున పూజింపబడును. ఓంకారము త్రిమూర్తి స్వరూపమైనది. యెట్లన సృష్టి, స్థితి, లయకారులైన త్రిమూర్తులు అనగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. ఓంకారములోని 'అ' కారము బ్రహ్మయనియు, అనగా సృష్టి కర్తయనియు, 'ఓ' కారము విష్ణువనియు అనగా స్థితి కర్తయనియు, 'మ్' మకారము మహేశ్వరుడనియు అనగా లయకారుడనియు ఈ బ్రహ్మాండ కోటి అనంతమునకు త్రిమూర్తి స్వరూపమనియు అటువంటి త్రిమూర్తి స్వరూపమైన ప్రణవము సర్వాభీష్ట సిద్ధులను కలుగజేయు మహామంత్రమై యున్నది. ఇటువంటి ప్రణవముతో కూడుకొన్న శివ పంచాక్షరీ మహామంత్రము యోగుల పాలిట కల్పవృక్షము.

ఓమ్ సర్వేజనా సుఖినో భవంతు

ఓమ్ తత్ సత్

8. ఆహార ని

ద్యానయోగసాథకుడు ఆహారనియమము పాటించిననే గాని అనుకున్న ద్యేయమును సాధించలేడు. భోజనము యెక్కువ తీసుకొనకూడదు. తిండిలేకనూ యుండకూడదు. ఈ రెండునూ లేక మధ్యే మార్గము నవలంభించవలెను. అధిక భోజనము వలన కడుపుబరు వెక్కి ధ్యానము సరిగానిలవదు. ధ్యానమెట్లున్నను కొంచెము సేపు కూర్చొనుటకు కూడా సాద్యము కాదు. క్రింద పడి నానా అవస్థలు పడుచుందురు. భోజనము ఆయాసము తీర్చుటకు యేర్పడినదికాని, ఆయాస మేర్పరచుటకు కాదు. మితిమీరిన ఆయాస మేర్పడును. నిదురవచ్చును. దీనికే భక్తాయాసమని కూడా యందురు. జనులు కోరి తెచ్చుకొను జబ్బుయిది. తాను అధికముగా తినుట వల్ల మరియొక ప్రాణి ఆహారము తస్కరించినట్లే యగుచున్నది. తన ఆరోగ్యమూ భంగమై పోవుచున్నది. డాక్టర్లు మితిమీరిన భోజనము చేయుట వల్లనే అనేక రోగములు కలుగుచున్నవని చెప్పుచునే యున్నారు. ఇవన్నీయు కొని తెచ్చుకొను యిచ్చా ప్రారబ్దము వలన కలుగు రోగములే. సాధకుడు ఆహార విషయములో కడు జాగ్రత వహించవలెను. ఆహారమును నాలుగు భాగములుగా జేయవచ్చును. 1. సాత్వికాహారము, 2. మితాహారము, 3. అన్యాయార్జిత ఆహారము, 4. న్యాయార్జిత ఆహారము.

1. సాత్వికాహారము : సాత్వికమైన, శుద్ధమైన భోజనము, యుక్తమైన విహారము యుక్తమైన కర్మలు, యుక్తమైన నిద్ర, యుక్తమైన వ్యాపారము, వారి వారికి విధించిన స్వకర్మలను ధ్యాన నిష్టకు భంగము లేనట్లు, పాతకము లేని పని, యుక్తమైన జాగ్రత్త యెవరికున్నవో వారికి సర్వదుఃఖములను నాశనము చేయు శాశ్వత మోక్షము ధ్యానయోగమున సిద్ధించును.

2. మితాహారము : మోక్షాపేక్షకలవాడు నిత్యము మితాశనుడై యుండవలెను. మితాహారముచే కామ, క్రోథాదులను, నరిషడ్వర్గములను, ఆలశ్యము, చంచల స్వభావము, మొదలైన సమస్త దోషములు నశించునని సన్యాస సముచ్చయుము నందు తెలిపి యున్నారు. మితా హారము, భూతదయ, ఈశ్వర భక్తి, శాంతము మొదలగు సుగుణములు లేని వారికి బ్రహ్మజ్ఞానో పదేశము చేయకూడదని శాస్త్రములు తెలియజేయుచున్నవి.

3. అన్యాయార్జిత ఆహారము : దుష్ట మార్గములయందు అర్జించిన ఆహారము, చోర రీత్యా సంపాధించినదియు, మోసము, దగా, హింస మొదలైన వాటివల్ల సంక్రమించిన ఆహారము, ఇది పాప కర్మలతో కూడుకున్న ఆహారము. ఇటు వంటి ఆహారము యెవరు సేవించినను మహా పాపకూపమునందు పడిపోవుదురు.

...క్రమమైనటువంటి, న్యాయమైనటు వంటి ...్యాయార్జితము కానటువంటి, స్వతహాగా కష్టించి, సంపాదించినటువంటి, భగవంతుడు ప్రసాదించినటువంటి, ఆహారము స్వచ్ఛమైనదియు, సగుణములతో కూడుకొన్నదియునై యుండును. కాబట్టి ఆహార దోషముచే చిత్తము సర్వదా గల్మష దోషమునే కలిగించు చుండును. కల్మష చిత్తము గలవారికి ధర్మరహశ్యమైన జ్ఞానము ప్రకాశింపదు. సాత్వికమైన శుద్ధ ఆహారముచే మనో శుద్ధియు, మనో శుద్ధిచే ధృఢమైన ప్రజ్ఞయు, ధృడ ప్రజ్ఞచే సర్వ దుర్విషయాలోచనలు నిశ్శేషముగా నాశనము బొంది విశుద్ధాత్మకమైన యోగసాధన నిరాటంకముగా జరుగును. దీని కొక చిన్న ఉదాహరణ. ఒక చోరుడు తను చేసిన పాప ప్రక్షాలన కొరకై అన్నదానము చేయనెంచి ఊరిలో దండోరావేయించెను. ఆ వూరికి సమీపములో ఒక సాధువు శిష్యునితో ఆశ్రమ మేర్పరచుకొని యుండిరి. సంతర్పణ జరుగు సమయమున సాధువు ఆశ్రమములో లేనందున శిష్యుడు సంతర్పణకు వెళ్ళి భోజనముచేయు సమయమున త్రాగు నీటికై ఉంచినగ్లాసు తన జోలిలో వేసుకొని ఆశ్రమము చేరెను. మరు రోజు ఉదయము కాలకృత్యములు తీర్చుకొన్న తరువాత నిన్నటిరోజు సంతర్పణలో తను చేసిన చోర తనమునకు చింతించి యీ విషయమై గురువునకు తెలియజేసెను. ఇలానా బుద్ధి యెందుకు మారినది స్వామి? యని దుః ఖించెను. అప్పుడు సాధువు వెర్రివాడా నీవు చేసిన భోజనము చోర వృత్తిచే సంపాధించినది. అటువంటి ఆహారము తీసుకొన్నందున నీ చిత్తము నందున అటువంటి చోర బుద్ధియే ప్రేరేపింపజేసి నీ వద్ద ఆ పని చేయించినది. నీవు తీసుకొన్ని ఆహారము రాత్రి జీర్ణమై పోయి మిగిలిన ఆహారము మల విసర్జన ద్వారా విసర్జించినందున తిరిగి నీకు పూర్వజ్ఞానము గలిగి నీవు చేసినది తప్పని తెలియజేసినది. కావున ఆహారము ఎటువంటిదైన అలాంటి గుణములే అబ్బుచుండును. అని తెలిపి శిష్యుని ఆ గ్లాసు తీసుక వెళ్ళి వారికిచ్చి రమ్మని పంపెను. ఈ విషయమంతయు చోరుడు విని తన తప్పిదమును తెలిసికొని అప్పటి నుండి చోరవృత్తిని మాని సాధువునకు శిష్యుడైయ్యెను.

మధువు, మాంసము, తెల్లగడ్డలు, యర్రగడ్డలు, అవాలు మొదలైనవి సర్వ జనులకు ఆత్మజ్ఞాన ప్రతి బంధకమై యున్నవి. గోధుమలు, వడ్లు, శుద్ధమైన అన్నము, నెయ్యి, కలకండ, వెన్న, చెక్కెర, తేనె, శొంఠి, పొట్ల, పంచశాకము, తిప్పతీగ, ఆకు పచ్చ పెసలు, శుద్ధోదకము అను ఆహార పదార్థములు మనోనిర్మలము, ధైర్యము, ఆరోగ్యము, మహా వివేక జ్ఞానము, శాంతము, ఇంద్రియ నిగ్రహములను గలుగజేయునని హఠయోగ దీపిక తెలియజేయు చున్నది. నియమిత ఆహారము, సాత్వికాహారము, చేతనే మనుజులు జ్ఞానమును వృద్ధి జేసుకొనుటకు వీలగును. కాన మితాహారమునే సేవించవలెను. మితాహార లక్షణము లేవన కడుపును నాలుగు బాగములుగా జేసుకొనవలెను. అందు రెండు భాగములను అనగా సగము కడుపును అన్న శాఖాదులతో నింపవలెను. ఒక

భాగము అనగా పాతిక భాగము కడుపును నీళ్ళ[illegible] గాలి ఆడుటకు కాళీగా వుంచవలెను. శాస్త్రములు ఈ ప్రకారము చెప్పుచుండ మ[illegible] నాలుగు భాగములు అన్న శాఖాదులతో నింపి నీరు త్రాగుటకు కూడ తావు లేక తేపు వచ్చినచో ఆ కాళీని కూడా తినుబండారములతో నింపుదురు. ఇటువంటి వారు యెన్ని జన్మలెత్తినను భగవంతుని యెరుంగలేడు. అయితే ఆహారము యే మాత్రము కూడా తీసుకొనకుండా, నిరాహారులుగాను యుండకూడదు. ఆహారము లేకున్నను ధ్యానము కుదరదని శ్రీ కృష్ణ భగవానులు గీత యందు సెలవిచ్చియున్నారు. ఎందుకనగా ఆహారము యొక్క స్థూలాంశముచేత శరీరమును, ఆహారములోని సూక్ష్మాంశము చేత మనస్సును ప్రకాశించుచున్నవి. ఎపుడు ఆహారము లేకపోవునో అపుడు దానివలన శరీరము, మనస్సు రెండును శుష్కించును. అందువల్ల యేచింతన చేయుటకును మనస్సునకు అవకాశముండదు. శక్తి హీనమై కదలక రాతివలె నుండవలసి వచ్చును. పూర్వము శ్రీ బుద్ధదేవుడు ఉరూవలా రణ్యమున తపస్సు చేయునపుడు యిదే విధముగ పొరపాటున ప్రారంభమున ఆహారమేమియు తీసుకొనకపోయినందున శరీరము క్షీణించెను. దాని వలన మస్సున్ను జడత్వము పొందసాగెను. దాని వలన కూర్చొనుటకు శక్తి లేక ధ్యానము సలుపుటకు కష్టతరమయ్యెను. అత్తరిసమీప గ్రామమునకు బహు ప్రయాసతోజని కొద్దిగ పెరుగన్నము బుజించిన తరువాత స్వస్తత చేకూరెను. అప్పటి నుండి శ్రీ బుద్ధ దేవుడు తన తప్పిదమును సరిదిద్దుకొని యుక్తాహార, విహార, వ్యవహారములన్నియు మద్యస్థముగ జేసుకొని గీతాచార్యుని ఉపదేశానుసారము కార్యసాధన చేసి ఆటంకము లేకుండ ధ్యాన నిష్టలు సలుపదొడగెను. ధ్యాన నిష్టుడు యీ విధానము నిద్రపై గూడ యున్నదని గ్రహించగలరు. మోక్షము కొరకు మనోనిర్మలము గొప్పది. కనుక బ్రహ్మచర్యము, గురు, దేవ, పూజా యుక్తమైన సాత్వికాహారము, ప్రాణాయామాది యోగములచే ఈ స్థూల దేహసుద్ధి చేసుకొనవలెను. దైవభక్తి ప్రణవాది మంత్ర జపము, సత్య సంభాషణ, ఏకాంత వాసము, మనో నిగ్రహాది సాధనములచే మనో మయదేహము శుభ్రమగును. ఈ రెండును అనగా దేహము మనస్సు యెవరికి బరిశుద్దముగా యుండునో, వారికి మాత్రమే బ్రహ్మజ్ఞానము కలిగి ఆత్మ పరమాత్మయందు దీపమువలె జ్యోతిగా ప్రకాశించుచుండును. ఆ జ్యోతియే పరబ్రహ్మస్వరూపమైన పరమేశ్వరుడు. సచ్చిదానంద పరంజ్యోతి. దివ్య సత్యజ్ఞాన జ్యోతి అదియే ఆత్మజ్యోతి.

ఓమ్ అఖండ దివ్య సత్యజ్ఞాన జ్యోతియే నమః

ఓమ్ తత్ సత్

[illegible]మైన సాఫల్యము

ఓ మానవుడా ఈ శరీరములోని జీవి భగవంతునిచే యుద్భవింపబడిన అనేక రకములైన జన్మముల నెత్తి అనేక రకములైన కష్ట దుఃఖములననుభవించిన తరువాత పూర్వజన్మములందు చేయబడిన పుణ్య ఫలముల చేత ఈ మానవ జన్మ కలుగు చుండును. ఇట్లు పూర్వ జన్మల పుణ్య ఫలముల చేత కలిగిన మనుజ జన్మవలన ఆ పుణ్యఫలమంతయు సమసిపోవును. అటుల యెన్నో జన్మలనుండి కలిగిన పుణ్య ఫలము చేత సంక్రమించిన కడు దుర్లభమైన ఈ మానవజన్మను వ్యర్థము చేసుకొనుట కడు విచారకరము. అది యెట్లన ఈ భగవత్ సృష్టి యందు జీవరాసులను పరిశీలింపగా మాటలు లేని జీవులు, జ్ఞానము లేని జీవులు, యితరముల నుండి నేర్చుకొను స్వభావము లేనివి, వివేకము, విజ్ఞానము, విచారణలేనివి, దైవ జ్ఞానమే స్ఫురింపని యెన్నియో జీవ రాసులున్నవి. లెక్కకు మిక్కుటమైన జీవరాసులు యెన్నియో భగవత్ సృష్టి చేత సృష్టింపబడి యున్నవి. ఆకలి బాధకును, సంతాన ఉత్పత్తి కొరకును పాటుపడడము తప్ప మరేమియు తెలియని స్థితి వల్ల తన శరీరమునకు యే భాగమున హాని గల్గినను ఆహారము సంపాధించుకొనలేని స్థితియు, చికిత్స చేయించుకొను జ్ఞానము లేకను యుండియు, ఇంకొక జంతువు నుండి తనకు ప్రాణ హాని గలుగునను భయమును నిరంతరము కలిగి యుండును. యెట్లన ఒక గుఱ్ఱమును బండికి కట్టి ఆదాయము కొరకు యజమాని దానిని తోలి బాధించుచునే యుండును గాని తిండి కూడు పెట్టక యింకనూ నీటిని గూడ త్రావించక యింకనూ వేగముగా బోవుటకు బాధించు చుండునే గాని దాని బాధను విచారించు వారు లేరు. అట్లైనను ఉన్నదానినే దానికి పెట్టదురు కాని దానికి కావలసినంత ఆహారము సమకూర్చలేరు. తిండి తక్కువ పని యెక్కువైనందున నీరసించి పని చేయలేనపుడు కొట్టు చుందురు. ఇట్టి బాధలు యితరులకు చెప్పలేక, ఆదరణపొంద లేక, నిస్పహాయత చేత దుఃఖించును. ఇది యితర తోటి ప్రాణులును గ్రహించలేవు. సహకరించలేవు. ఈ విధముగా సకల జీవరాసులు కొన్నిటి యందు సుఖమనుభవించినను నిర్భయముగ జీవించలేవు. యే యొక్క వింత వినోదములను తెలిసికొన లేవు. అనుభవించనూ లేవు. ఇతరులకు చెప్పనూ లేవు. ఇతరులనుండి యేమియూ తెలిసికొను ఆస్కారము లేదు. కానీ సకల జీవరాసుల యందుండునది జీవుడే. జలచరములు, వాయు చరములు, భూచరములు అన్నియు ఉత్తమ జన్మమును, హీనజన్మమును కలుగుటకు, దుర్గణములు, సద్గుణములే కారణము. సద్గుణ, దుర్గుణముల యెక్కువ తక్కువ, మేలు కీడులను బట్టి పాప పుణ్యములను బట్టి ఉత్తమ జన్మమందును, హీన జన్మములందును, కూడ మేలు కీడులుండును. యెట్లన

ఉత్తమ జన్మమైన మానవ జన్మమందు కొందరు [illegible] వాళ్ళుగను, చెవిటి వాళ్ళుగను, మూగ వాళ్ళుగను, చేతులు లేక, కాళ్ళు లేక [illegible] రకములైన వ్యాదుల చేతను, విద్యావంతులుగను, విద్యా విహీనులుగను, ధనవంతులుగను, ధనహీనునులుగను, మోసగాళ్ళు, ధర్మవంతులు, పండితులు, కవులు, తపఃశీలురు, పిచ్చివారు, దొంగవారు, మోసగాళ్ళు, నీతి మంతులు ఈ విధముగ అనేక వ్యత్యాసములతో మానవ జన్మ కూడి యున్నది. ఇతర చరాచర జీవరాసుల వలె కాక మానవులు సకలమును గ్రహించుకొను శక్తి గలిగి యున్నారు. మానవుల కుండు యిట్టి మహాశక్తిని భుక్తికి, భోగములకు, స్వార్థములకై పాటుపడక, భుక్తి, భోగములు నదుపునందుంచుకొంటూ ముక్తికై పాటు పడవలెను. ఎందులకనగా మనుష్య జన్మమందు సుఖమున కంటే కష్టములే అధికముగా నున్నవి. తాపత్రయములు, ఆశలు గూడ యెక్కువగానే యున్నవి. ఈ మానవ జన్మమునందే తృప్తి జెందని జీవుడు ఇతర జన్మములందు యెట్లు తృప్తి జెందగలడు. ఇతర జన్మములందు తృప్తి జెందలేడని గ్రహించి యితర జన్మలకు పోవుటకు సమ్మతించక ఈ జన్మకంటే ఉత్తమమైనది యిక లేదని నిశ్చయించి, జన్మలపై విరక్తి నొంది, జన్మలనుండి కడతేరుటకు ప్రశాంతత నొందుటకు మొట్టమొదటి స్థానమైన ఆ పరమేవ్వరుని చేరుటకు పాటు పడుట యంతయు బ్రహ్మజ్ఞాన మనబడును. బ్రహ్మజ్ఞానమందు సకల సంశయ నివారణంబై ప్రపంచ విరక్తి నొందు, నిష్కామముతో కర్తవ్యముల నెరవేర్చుతూ వైరాగ్యమవలంభించిన వారలే మానవ జన్మందు శ్రేష్టులనియు, అవధూతలనియు చెప్పబడుదురు.

అవధూతలనగా సకల చరాచర జీవరాశి యందును సమానమైన ప్రేమ గలవారు. వీరికి అన్యమనునది లేదు. మతములన్నియు ఒకటే. వృత్తులన్నియు ఒకటేనని వీరి భావము. ఇతను తన ఉదర పోషణకు యే వృత్తినైనను అవలంబించును. నీ చమనిబావించడు. తగిన సౌకర్యములు ఉన్నవా లేవా అని విచారించడు. ఉన్నవాటిని నిరాకరించడు. లేని వాటిని కోరడు. సంపదలను, సుఖములను కోరడు. ఉన్నచో నిరాకరించడు కష్టములును, అవమానములును కలిగిన చింతించడు. జ్ఞాని నని గర్వించడు. అజ్ఞానులను చులకనగా చూడడు. సోమరియై తిరుగడు. కార్యముల యందును, విచారణల యందును, ఆత్మ పరిశోధనల యందును శ్రద్ధ గలిగి యుండును. తన యందును, ఇతరులయందును, దుష్టుల యందును, ఉత్తము లందును సమాన గౌరవముంచును. తన వారు మరణించినను, ఇతరులెవరు మరణించినను దుఃఖించడు. ఇతరులు తన కెన్ని అపరాధములు చేసినను ప్రతీకారము చేయడు. సంపద యున్నపుడు సంతోషించడు. లేనపుడు వ్యధనొందడు. మరణమనిన భయము లేదు. బ్రతుకుపై బ్రాంతి యుండదు. తన జీవితమందు యెన్ని వడి దుడుకులు

[illegible] గలిగి యుండును. పరిశుద్దుడును, మృధు స్వ[illegible]వము గలిగి శాంతుడై చలనము లేక స్థిరమైన వాడును, ఈశ్వరుడే గతియని నమ్మినవాడును, మౌన స్వభావుడు, ధైర్యమును, లోతైన మనస్సు గలిగి అరిషడ్వర్గముల జయించినవాడును, మానాభిమానములు లేనివాడును, దీన జనులయందు కరుణ, దయగలవాడును, సర్వజ్ఞుడునునై యుండును. సదా బ్రహ్మానంద భరితుడై మనో వాక్కాయ కర్మలను త్రికరశుద్ధిగా పరమ పవిత్రమై యుండువాడును, ఇంద్రియాది సుఖములను కోరనివాడును, సర్వదా తత్వచింతనయైన బ్రహ్మ విచారమందుంటయు, శాశ్వతానంద బ్రహ్మమై ధ్యాన ధారణచే ద్యేయాకారమై యుండును. వీరికి రాజయోగి యనియు, సన్యాసియనియు, జ్ఞాని యనియు, ముక్తుడనియు పేర్లు గలవు. రోగము గలవాడు ఔషద గ్రంథమందు తగిన ఔషదము తెలిసి కొనిన మాత్రమున రోగము కుదురునా! అట్లు బ్రహ్మ జ్ఞానమును, యోగమును లేనిదే ఆత్మవేత్త కానేరడు. ఎందుకనగా విషయ సుఖములకన్నా మహత్తైన బ్రహ్మానంద మందుండుటచే విషయలోలుడుకానేరడు. బ్రహ్మజ్ఞానామృతముచే సంతృప్తుడైన యోగికి కించెత్తైన విషయ వాంఛ కలుగదు. వీరే పవిత్రమైన యవధూత లనంబడెదరు. ఇట్టి వారికి ముందు జన్మలుండవు. భగవంతుని యందు ఐక్యమై పోవుదురు.

జీవకళ యందు కర్మల ఫలితములతో కూడిన శక్తితో "ఆత్మ" లింగస్వరూపము దాల్చుకొనుచుండును. అట్లే "లింగ శరీరము" జన్మల దాల్చుకొను చుండును. బ్రహ్మ స్వరూపులైన అవదూతలు నేనను అహంలేక పరతంత్రులై వ్యవహరించి యుండుట వలన జీవకళయందు కర్మల శక్తి యుండదు. శక్తిలేని జీవ కళ లింగాకారము దాల్చుకొనదు. గనుక జన్మలుండవు. నిర్వికారమైన జీవకళ పరిశుద్ధమైన నాడు పరమాత్మయందు కలసిపోవును. గాని వేరుపడదు. ప్రపంచ కర్మల శక్తి అనే మలిన మున్నంతవరకు జన్మలనెత్తుచునే యుండును. ఇదియే జీవన సాపల్య రహశ్యము. జీవన్ముక్తులు లక్షణ రహితులు. ఎట్లన త్రిగుణములకు మాత్రమే లక్షణములు చెప్పుటకు వీలగును గాని త్రిగుణాతీతులైన మహనీయుల యొక్క అవస్థ చెప్పుటకు యెవరికిని అలవికాదు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల యొక్క లక్షణములు చెప్పవచ్చును గాని, విదేహులైన బ్రహ్మ జ్ఞానుల లక్షణము యిట్టిదని యెట్టివారును చెప్పుటకు మార్గము లేదు. ఎట్లన అగ్నికి ఒక వస్తువు దహింపవలయుననియు, దహింపకూడదని యేమైనా యున్నదా! సూర్య కిరణములు శుద్ధాశుద్ధముల యందంతటను ప్రసరించితాను దేనిని తాక కుండునట్లును మైలపడనట్లును, వాయువు అన్ని స్థలములందు ప్రవేశించినను తనయం దేమియు ప్రవేసింపకుండునట్లును మాయా విముక్తులై మహనీయులు అన్నిటి యందు ప్రవేసించినను వారు శుద్ధ స్వరూప పరబ్రహ్మమని ధృఢ ప్రజ్ఞులై యున్నందున

వీరిని యేదియు అంటదు. అగ్నిచే దహిం... సమీపించుటకు ఎట్లు సాధ్యము కాదో అట్లే బ్రహ్మ జ్ఞానాగ్నిచె ప్రకాశించు మహాత్మ... యొక్క దోషమంటుటకు సాధ్యము కాదు. ఇలాంటి అనేక సుగుణములు జీవన్ముక్తులకు గలవు. ఇది అన్ని జాతుల యందును, సర్వ మతముల యందును వుండు మహనీయుల యొక్క గొప్ప గుణములు, జీవన్ముక్తుడైన వాడు దిగంబరుడు గాను, శుచి వస్త్రములు ధరించినవాడును, హృదయమందు సదా శివధ్యానమందుండు వాడును, దయ్యము పట్టిన వానివలె, వెర్రి వానివలె, బాలుని వలెను లోకమందు అనేక రీతుల చరింతురు. ఒక చోట మూడుగాను, వేరొక చోట పండితుడుగాను, యోగ్యునివలె, నవమానితుని వలె, ఒక చోట కంటికి కనుపించియు, ఒక చోట కనబడకయు తిరుగుచుందురు. బిక్షమెత్తుటయే వీరి యాహారము. ఏటినీరే వీరి దప్పిక తీర్చును. విచ్చలవిడిగా తిరుగుట, భీతిలేమి, కాటి యందునిదురించుట, దిక్కేయిల్లు పుడమేపాన్పు. వేదాంత వీధులందు దిరుగుటయే వీరి సంచారము. పరబ్రహ్మమందే వీరి విహారము. ఎవ్వరైతే సర్వ కోరికలను విడచి దేని యందును ఆశ లేనివాడై, అహంకార, మమకారములను విడచి సంచరించునో అట్టి వాడు స్థిత ప్రజ్ఞుడై శాశ్వతానందమును పొందును.

లోకా సమస్తా సుఖినో భవంతు

ఓమ్ శాంతిః శాంతిః శాంతి

...ముక్తి యోగము

మోక్షమునకు యోగమొకటియే గాక ఆ జగధీశ్వరునిచే అనేక మార్గములు యేర్పడినవి. అందు ఏ ఒక దానిని ఆశ్రయించినను ముక్తిని పొందవచ్చును. శ్రీ సనకసనందన సనత్కుమారులు యోగము చేతను, శుక శూతాది మహర్షులు ధ్యానము చేతను, శ్రీ నారద ప్రహ్లాదాది మహాత్ములు భక్తి చేతను, వసిష్ట పరాశరాది ముని పుంగవులు కర్మయోగము చేతను, శ్రీ వామదేవాదులు జ్ఞానము చేతను, శ్రీ జనక భగీరదాదులు గృహ స్థాశ్రమము నుండియు, కపిలాది మహర్షులు సామ్య తత్వ విచారము చేతను, విశ్వామిత్రాది మునీశ్వరులు తపస్సు చేతను, భరతాదులు వైరాగ్యము చేతను, సాంఖ్య యోగము చేతను, నిష్కామ కర్మయోగము చేతను, ముక్తులగుచున్నారు. అట్లు ధ్యాన యోగాదుల చేత నాయందు ఐక్యమగుటకు సాధ్యము కానిచో అభ్యాస యోగముచే విషవలయము నుండి మనస్సును మరలించి నన్ను పొందుటకై ప్రయత్నింపుమని శ్రీ కృష్ణ భగవానులు సెలవిచ్చి యున్నారు. అభ్యాస యోగమునకు కూడ సమర్థత లేని యడల ఈశ్వరార్పణ బుద్దితో భక్తి శ్రద్దలతో పుణ్య కర్మాను ష్టానము చేయుము. అట్లు నిష్కామ కర్మము చేయుచుండిన నన్ను పొందగలరని గీతోపదేశము. అది చేయుటకు కూడ నీవు అశక్తుడవైన యడల నీవు చేయు కర్మలన్నియు నాకు సమర్పించి నియంత చిత్తుడవై సర్వ కర్మ ఫలములను త్యాగము చేయుము. అనగా నీవు యే కర్మలు చేయుదువో వాటిని నాకు సమర్పించి కర్మ ఫలమును కోరకుము. నీవు ముక్తుడవౌదువని గీతా శాస్త్రము తెలియజేయుచున్నది. కరుణానిధియైన ఆ కృష్ణ స్వామి జీవులపై అపారమైన కరుణ గలిగి వారి వారికి తగిన రీతిగ సాధ్యమైన మోక్ష మార్గముల నేర్పరచిరి. ఇవి నాలుగు విధములుగా యున్నవి. ఇవి ఉత్తమోత్తమము, ఉత్తమము, మద్యమ, కనిష్ఠాదికారులని నాలుగు విధములుగా విభజించి మృథు, మంద, తీవ్ర, తీవ్రతరములను మోక్ష మార్గముల నేర్పరచిరి. ఉత్తమోత్తమమునకు భేద ధ్యానమందు మనోస్థిరత కలుగును. ఉత్తమునికి అంతః మనః పరి పక్వము లేని కారణముచే అభ్యాస యోగము విధించిరి. మద్యమాధికారికి అభ్యాస యోగమునకు కూడ వైరాగ్యాది గుణములు లేనందున నిష్కామ కర్మానుష్ఠానము చెప్పబడినది. కనిష్ఠాధికారి దానికిని బుద్ది కుశలత లేనివాడు. కనుక సమస్త కర్మలను ఈశ్వరుని యందు సమర్పించవలెననియు నాలుగు విధములు యేర్పరచిరి. ఈ భగవదాంశము ననుసరించి ముముచ్చువులు ముక్తులగుదురని గీతాభిప్రాయము.

మనసుచే పూజించుటకు శక్తి గల మహనీయులు యిప్పుడుచాల అరుదుగా యున్నారు. మనోధ్యాన శక్తిగల మహనీయులు, ఋషీశ్వరులు తమ హృదయమందు

పూజించు శక్తి యున్నప్పటికిని విగ్రహారాధన
ఫుష్కవేదాంతులు మానసపూజ చేయుటకు శక్తి యున్న యెడల మనసు
నన్నముబుజించితిని, స్నానము చేసితిని పలహారము భక్షించితిని అని మానసిక భక్తిచే భుజింపకూడదా! రోగము వచ్చినపుడు మనసుచే ఔషదము సేవింపకూడదా! లేక నిత్య శుద్ధుడనైననాకు శరీరమును లేదు, నేను బట్ట బయలు, అచలుడు, అని స్తిరము చేసుకొన కూడదా! మరి యెందుకు ఆకలి బాధ కోర్చుకోలేకయు, రోగ పీడిత సహింప లేకయు అల్లలాడుచున్నారు. అని మూడులు గాని, జ్ఞానులు చెప్పుమాటలుకాదు. విగ్రహారాధనచే ఉపయోగములేనిచో శ్రీ రాముడు శ్రీ రామేవ్వరము నందు శ్రీ శివలింగ ప్రతిష్ఠయేల చేయవలెను. గోదావరీ తీరముననను, పంపా సరోవరము మొదలగు పుణ్య స్థలములలో శ్రీరామలింగ క్షేత్రములు అనేకములు యేల కన్పట్టుచున్నవి. శ్రీ వ్యాసులవారు శ్రీ కాశియందు సహస్రలింగములు ప్రతిష్ఠించి పూజించినారు. కపిల మహర్షి, నారద, వశిష్ట, భరద్వాజ, అగస్త్య, భృగు, పరశురాములు మొదలైన అనేక మహర్షులు శివ, కేశవుల దేవస్థానములు స్థాపించి పూజించిన సంగతి ప్రత్యక్షముగ లోకమంతయు గన్పట్టుచున్నది. ఇలాంటి దివ్య పురుషులచే దివ్యపుణ్య స్థలములచే మనుజులకు యిహ పరసౌఖ్యములు చెప్పుట కలవిగాదు. ఇట్లు దేవాలయములు లేని యెడల యిప్పుడున్న స్థితికి మనుష్యులు కేవలము మృగ ప్రాయులై యుందురు. ఓ దేవ దేవా! ఉమా మహేశ్వరా! నీ పాదార విందములందు మనస్సు నిల్పి అర్చనల చేతను, నమస్కారముల చేతను, నీదివ్య చరిత్రములు వినుట చేతను, నీ యొక్క దివ్య దర్శనముల చేతను, భక్తి చేతను, సంతోషముగా జీవించి యున్నప్పటికిని వారు ముక్తులేయని శ్రీ శంకర భగవత్ పాదాచార్యులు శివానందల హరిలో తెలిపి యున్నారు. ముముక్షువులు కొంత సేపు మనో నిగ్రహముతో ధ్యానమందున్నపుడు మనసు సుఖముగా యుండును. దాని నుండి మనసు బహిర్ముఖముగా వచ్చునపుడు దానిని ఒక పని యందు నియమింపని యెడల విషయాదుల యందు ప్రవర్తించును. అట్లు పోనీయక కొంతసేపు స్తోత్ర, కీర్తన, భజన, పారాయణములతో నియమింపవలెను. దాని యందు మనసు తప్పినపుడు పూజార్చనాధుల యందు నియమింప వలెను. తరువాత వేదాంత గ్రంథకాల క్షేపములతో సమయము గడుపవలెను. ఇట్లున్న మనస్సు ప్రపంచ విషయముల యందు పోవుటకు వీలుండదు. ఈ విధముగా సర్వకాల సర్వా వస్తలయందు భగవద్విషయముల యందు మనసు చంచరించుట వలన మనసు శీఘ్రముగా పరి పక్వమై శమ, దమాది గుణములు గలిగి మాయా విముక్తి గలుగును. అందులకై మనః పరిపక్వము సరిపూర్ణముగ లేనివారికి పూజార్చనాది కార్యక్రమములు యేర్పడినవి. ఇవి లేని యెడల కొంతసేపు ఆత్మ విచారముగాని, ధ్యానముగాని, జపముగాని ఐన తరువాత మనసు విషయములయందు ప్రవర్ధించును. మనసు అతి

ను పూరుకుండదు. కనుక మనసు నిలుచుటకై
జ్ఞాను చన మంచి తంత్రము యిది.

ఆత్మ జ్ఞానము కలవాడై జప, ద్యాన, తపః, పూజా, వ్రత, పారాయణలందు ఆసక్తులై సంసారమందున్న వారిని గృహస్తులు, బుద్ధిని చలింపజేయువారుగాను, తన పూర్వ జన్మ పూర్వా పరిపాపకముచే జ్ఞానము గలిగినను ప్రస్థుత జన్మ, కర్మ, పలము తనకావశ్యకము లేకున్నను దానును నిష్కాముడై జపధ్యాన పూజార్చనాది పుణ్యకర్మలను శ్రద్ధా భక్తులతో చేయుచు, వారి చేతను కూడ నన్ని కర్మల వారి శ్రేయస్సుకై చేయించవలెను. సంసార మందున్న వారికి జప, ధ్యాన, పూజార్చనాది పుణ్య కర్మలు లేని యెడల మనో నిర్మలము కలుగదు. మనో నిర్మలము ఎప్పుడు కలుగదో అప్పుడు విషయ విరక్తి గలుగదు. విషయ విరక్తి గలుగనప్పుడు వైరాగ్యాది సాధన చతుష్టయ సంపత్తి సిద్ధి కానేరదు. సాధన చతుష్టయ సంపత్తి ఎప్పుడు సంపూర్ణముగ లేదో వారికి మాయా విముక్తియై మోక్షము కలుగదు అని చతుర్ముఖ బ్రహ్మ కుమారులు శ్రీ వసిష్టులవారి కుపదేశించినట్లు శాస్త్రములు తెలుపుచున్నవి. సదాయాత్మ ధ్యానమందున్న వాడై మనోవాక్కాయ సంయమమై, చక్షు, శ్రవణాది సర్వేంద్రియముల స్వాధీనము చేసుకొని, నిర్జన ప్రదేశమందున్న వాడై, యరిషడ్వర్గములను జయించినవాడై, కామ, క్రోధములైన యిష్ట రాగములను హరించిన వాడై, పరమశాంతుడై, వాసనా రహితమైన మనస్సు కలవాడై విరిగ్రహ వివర్జితుడై, బ్రహ్మధ్యాన వైభవముచే నున్నవాడు పరబ్రహ్మమును పొందగలడు. అని పద్మపురాణము చెప్పుచున్నది.

బ్రహ్మ చర్య వ్రతము మనుష్యుల యొక్క ధర్మార్ధ, కామ, మోక్షములనెడు చతుర్విధ పురుషార్థముల కిదియే ముఖ్య కారణము. బ్రహ్మ చర్య వ్రతము చేతనే కదా నారాయణావ తారమైన పరశురాముని భీష్మాచార్యులు యుద్ధమందు సులభముగా జయించెను. శ్రీ ఆంజనేయ స్వామి సముద్రమును దాటి లంకను రావణాది సమూహములను ద్వంసము చేసెను. బ్రహ్మ చర్య బలముచే కుక్క ప్రమాణము గలసింహము పర్వతాకారమైన ఏనుగులను పిండి పిండిగా జేయుచున్నది. ఏలన సింహము ఏక ప్రసవమని చెప్పుదురు. దానికి మూడు సంవత్సరముల కొక పర్యాయము మాత్రమే విషయ సంగమము కలదట. కనుకనే దాని కంతమహత్తైన వక్తిగలదు. ఇహ, పరలోక సుఖము అనగా జీవన్ముక్తి గోరువారు బ్రహ్మచర్య వ్రతము తప్పక పాటించవలెను. గృహస్తుడు ఋతుకాలమందు అనగా ఋతువుకు ఋతువుకు మధ్య నున్న కాలమందు అనగా ఋతువైన ఐదువ రోజునుండి పదునాలుగు దినములలో శుభదినము చూచి ధర్మ పత్నిని చేరుట మంచిది. అనగా ఋతువైన ఐదు దినముల తరువాత పదునాలుగు దినములలోపు, యేకాదశి, సంక్రమణ, అమావాశ్య, ఆదివారము, జన్మ నక్షత్రము

మొదలైన పుణ్య దినములను వదలి మిగిలిన ... ధర్మ పత్నితో కూడిన కలుగు సంతానము ఆయురారోగ్య... వంతులు, బుద్ధి మంతులై, దైవభక్తి ఆత్మ జ్ఞాన, సత్య ధర్మపరాయణులై యుందురు. ఈ ఋతు సమయమునందు జరుగు సంగమము యేక సంగమముగా నుండవలెను. ఆశ్రమ వాసులకు యిది పూర్తిగా నిషిద్దము. బ్రహ్మ చర్య శక్తిచే యోగుల శరీరము వజ్రకాయమై యమానుష ప్రజ్ఞయున్ను, గంభీర స్వభావమును, సర్వేంద్రియ సంయమున శక్తి గలిగి, శీతోష్ణాది సహన వక్తిగల వారగుదురు. బ్రహ్మ చర్యమున్న వారి శక్తికిని, లేని వారి శక్తికిని గల తారతమ్యము ఏనుగుకు, దోమకు గల తారతమ్య ముండును. ఫిరంగి గుండునకును, పిల్లలాడుకొను గాలి తుపాకికిని గల తారతమ్యము, విషయ విరక్తునికి, విషయ లోలునికి గల తారతమ్యము ఒకటే. ఈ కారణముచే శ్రీ శంకరాచార్యులు, శ్రీ రామానుజా చార్యులు, శ్రీ మధ్వాచార్యులు, శ్రీ వివేకానంద స్వాములు, శ్రీ దయానంద సరస్వతి స్వాములు మొదలగువారి యపార పారావార ప్రజ్ఞకు తార్కాణము బ్రహ్మ చర్య మహిమచే బూర్ణాయువు, బ్రహ్మతేజస్సు, బలము, వీర్యము, అపార ప్రజ్ఞ, యశస్సు, గొప్ప పుణ్యము, భగవత్ ప్రీతి, యిది యంతయు సులభముగాను, సుఖముగాను కలుగజేయునని మను స్మృతి తెలియ జేయుచున్నది. యోగియైన వాడు బింధువును సంరక్షించి జనన మరణములను దాటుచున్నాడు. బింధువు యొక్క స్కలనముచే మరణమును, బింధు ధారణచే జీవితమును జీవులకు గలుగుచున్నది. నరులకు శుక్లము చిత్తమున కఠీనమై యున్నది. కనుక బుద్ధి మంతులు శుక్లమును, మనస్సును, ప్రయత్నముచే రక్షించుకోవలయునని హఠయోగ దీపిక విశధీకరించు చున్నది. ఇంద్రియాది విషయములలో వైరాగ్యమునొందియు, వేదాంత శాస్త్రములు వినియు, కొంత కాలము బ్రహ్మ విచారము చేసియు, మరల విషయలోలుడైనచో అట్టివాడు మానవుడు కాడు.

కావున గృహస్తుడు అంకురము నశించిన విత్తనము వలె ప్రపంచ వాంచా సూన్యమై యుండవలెను. బురదలోనున్న కుమ్మరి పురుగుకు బురద అంటకుండు నట్లును, పాలలో తీసిన వెన్న మరల దానిలో కలవకయుండునట్లును, సంసారి యగువాడు సంసారమందున్నను, జ్ఞానికి వృత్తులు లేవని శాస్త్రములో కొన్ని చోట్ల చెప్పబడి యున్నది. బ్రహ్మ విష్ణుల హృదయమున ఎంత వరకు విషయాదిలో భోగేశ్చగలదో అంతవరకు ఆత్మకు సంసారియనియు, జీవుడనియు పేరు. ఆభోగాశక్తి వివేక సూన్యత్వముచే కలిగినదే గాని నిశ్చయముగా ఆత్మకు విషయాశ లేనే లేదు. ఆత్మ నాత్మ వివేక బలముచే ఎప్పుడు విషయాసక్తి సంపూర్ణముగా నాశమునొందునో అప్పుడు అనామయుడగు ఆత్మ జీవత్వమును, మాయను, విడచి బ్రహ్మత్వము పొందును. అనగా ఆత్మ విషయవాసనతో కూడి యున్నపుడు జీవుడనియు, వాసనా రహితమైనపుడు

...యు చేయువానికి మమకార శూన్యత్వముచే ...వల్ల యోగము సిద్ధించును. యోగ నిష్టచే జ్ఞానమున్ను, జ్ఞానమువల్ల జీవన్ముక్తి లభించును.

ఫలస్మృతి

భక్తపాఠక మహాశయులారా! ఎవరు ఈ భువిపై జీవన్ముక్తులు కాగోరు చున్నారో, ఎవరు ధన, ధాన్య, కనక, వస్తు, వాహనములను కోరుదురో, ఎవరు సుగుణ వంతులైన పుత్ర, పుత్రికా సంతానమును పొందగోరుదురో, మరియు విద్య, కీర్తి, కౌరవములు బడయనెంచిన వారైనను శ్రీ అరుణగిరి సుబ్రహ్మణ్యస్వామి అవతార నిజగాథామృతమును చదివినగాని, వినినగాని కోరిన కోర్కెలు బడయగలరు. ఈ గ్రంథమును పూజామందిర మందుంచుకొని పూజించి పఠించువారికి మహాపాతకములు హరించి అష్ట ఐశ్వర్యములు శ్రీ అరునగిరి సుబ్రహ్మణ్యస్వామి మీకు ప్రసాధించుగాక.

సర్వేజనో సుఖినో భవంతు
సమస్త సన్మంగళాని భవంతు

ఓం శాంతి శాంతి



